Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలురు ELURU | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 286 Issue No : 286 | శుక్రవారం Friday | నవంబర్ 7, 2025 7 November 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# తిరుపతి జిల్లాలో ఆకస్మిక మహా కల్లోలం



## కెవిబిపురం మండల రాయల చెరువుకి గండి

- గండి పడిన చెరువు నీరు కళత్తూరు గ్రామంపై విరుచుకుపడింది.
- భారీగా ఆస్థి నష్టం జరిగినట్టు సమాచారం
- 100 సంఖ్యలో పశువులు మృతి
- వరద ఉధృతికి కొట్టుకు పోయిన వాహనాలు
- కాలంగి నది ప్రవాహ ప్రాంతాలలో పొంచి ఉన్న ప్రమాదం
- కలెక్టర్, ఎస్పీ, ఆర్డీఓ, ఎమ్మెల్యేలు విజిట్

2లో..

(విద్యా సాగర్,ప్రజాభూమి బ్యూరో తిరుపతి)

తిరుపతి జిల్లాలో కెవిబి పురం మండలంలో ఒల్లూరు రాయల చేరువుకు పడ్డ గండి, దిగువనున్న సదరు మండలంలో కళత్తూరు గ్రామాన్ని కకా వికలం చేసింది. ఈ ఊహించని పరిణామంతో వందల సంఖ్యలో పశువులు మృత్యు వాత పడగా,అదే రీతిలో వాహనాలు, ఇళ్ళు కొట్టుకు పోయాయి. ధీంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.

# తులసి మొక్కల్లా ఎదగాలి

- యువత చేతుల్లోనే భవిష్యత్
- కల్మషం లేని రాజకీయ వ్యవస్థరావాలి
- అన్ని వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యంఅయ్యాయి
- ఈనెల 12న అసెంబ్లీ నియోజకవర్గాల్లో ర్యాలీలు
- అన్నింటిలో విద్యార్థులు, యువత పాల్గొనాలి
- పతి చోటా వారి పాత్ర అత్యంత కీలకం
- వైసీపీ అధినేత వైయస్ జగన్

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : రాజకీయాల్లో విద్యార్థులు, యువత తులసి మొక్కల్లా ఎదగాలని వైయస్ జగన్ పిలుపునిచ్చారు. ఇది సోషల్ మీడియా యుగం అన్న ఆయన, ఇందులో యువత చాలా చురుకు అని ప్రశంసించారు. ఈ యుగంలో డ్రైవ్ చేసేది కూడా యువతే అని, వారి చేతుల్లోనే భవిష్యత్ ఉందని చెప్పారు. యువత ఏం నిర్ణయిస్తే ఆ ప్రభుత్వం వస్తుందని, అది యువతకు ఉన్న బలం అని స్పష్టం చేశారు. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ విద్యార్థి విభాగం సమావేశం జరిగింది. పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గాల అధ్యక్షులతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ అయ్యారు.

పలు అంశాలపై వారికి దిశా నిర్దేశం చేశారు.పార్టీ విద్యార్థి విభాగం సమావేశంలో వైయస్ జగన్ మాట్లాడుతూ" సమాజంలో విద్యార్థులు, యువకుల ప్రాధాన్యత, రాజకీయాల్లో భవిష్యత్ గురించి ఆలోచిస్తే.. ఎవరైనా ఒక నాయకుడి గొప్పతనానికి యువత, విద్యార్థి దశ నుంచే బీజం పడుతుంది. మీరంతా జనరేషన్- జీ లో ఉన్నారు. మీరు ఒకటి, రెండు టర్మ్‌లలో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేస్తారు.





## ఓట్చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

- సేకరించిన సంతకాల దస్త్రాలను ఢిల్లీకి రవాణా
- జెండా ఊపి ప్రారంభించిన పిసిసి చీఫ్ షర్మిల

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఇప్పటికే సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కులో ఢిల్లీకి పంపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు.

- మిగతా 2లో..

## ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఈ నెల 20, 21 తేదీల్లో రెండు రోజుల పాటు పర్యటన
- 20న తిరుచానూరు అమ్మవారిని, 21న శ్రీవారి దర్శనం
- ఆలయ సంప్రదాయం ప్రకారం ముందుగా వరాహస్వామి దర్శనం
- రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అధికారుల సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించు కోనున్నారు. ఈ నెల 21న ఆమె స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు.

- మిగతా 2లో..

## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

### హెూంమంత్రి అనిత

- డ్రగ్స్ కేసు నిందితుడు కొండారెడ్డితో జగన్ ఉన్న ఫొటోలు విడుదల
- ఫొటోలను మీడియాకు రిలీజ్ చేసిన హెూంమంత్రి వంగలపూడి అనిత
- వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు
- కొండారెడ్డిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని జగన్‌కు ప్రశ్న
- రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టీకరణ
- తప్పు చేస్తే ఏ పార్టీ వారినైనా వదిలిపెట్టేది లేదని అనిత హెచ్చరిక

2 పేజీలో..



ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి: ఏపీలో డ్రగ్స్ వ్యవహారంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఇటీవల డ్రగ్స్ వాడుతూ పోలీసులకు పట్టుబడిన వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డితో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ కలిసి ఉన్న ఫొటోలను హెూంమంత్రి వంగలపూడి అనిత గురువారం మీడియాకు విడుదల చేశారు.

## ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగితే ఎన్‌డిఎ కుప్పకూలుతుంది



- కాంగ్రెస్‌నేత ప్రియాంకగాంధీ

ప్రజాభూమి ప్రతినిధి, పాట్నా : బీహార్ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగితే, ఎన్‌డిఎ ప్రభుత్వం కుప్పకూలుతుందని కాంగ్రెస్‌నేత ప్రియాంకగాంధీ వ్యాఖ్యానించారు. గురువారం ఆమె బీహార్‌లో ఎన్నికల ర్యాలీ చేపట్టారు. దేశ అభివృద్ధికి అపారమైన కృషి చేసిన బీహార్ ప్రజల పట్ల ఎన్‌డిఎ ప్రభుత్వానికి గౌరవం లేదని అన్నారు. అభివృద్ధి పేరుతో కాకుండా మతం పేరుతో ఎన్‌డిఎకు ఓట్లు వేయాలని బిజెపి నేతలు ప్రజలను డిమాండ్ చేస్తున్నారని మండిపడ్డారు.

2 పేజీలో..

## రెండో రోజు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులపై ఏసీబీ దాడులు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారు ల సోదాలు రెండో రోజుకు చేరుకున్నాయి. అవినీతి, అక్రమ లావాదేవీలపై సమాచారం అందిన నేపథ్యంలో అధికారులు ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. విజయవాడ ఇబ్రహీంపట్నం, పల్నాడు నరసరావుపేట, తిరుపతి సహా మొత్తం 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఈ దాడులు సాయంత్రం వరకు కొనసాగనున్నాయి, అనంతరం నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు సమాచారం.



## పత్తి రైతులను ఆదుకోండి..

### కేంద్రానికి మంత్రి అచ్చెన్నాయుడు లేఖ

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ కు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నదని ఆయన తన లేఖలో పేర్కొన్నారు.

రైతులు ప్రస్తుతం కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తిని విక్రయించాల్సి వస్తోందని అచ్చెన్నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరుగుతుందని, దాదాపు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందని తెలిపారు.

2లో

## ఏపీ నకిలీ మద్యం కేసు..

### నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

- ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు చుక్కెదురు
- మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై విచారణ ఈ నెల 11కు వాయిదా
- కౌంటర్ దాఖలు చేయాలని ఎక్సైజ్ పోలీసులకు న్యాయస్థానం ఆదేశం

వివరాలు 2లో..



# సంపాదకీయం

## అమెరికాలో ట్రంప్ వ్యతిరేక పవనాలు !



ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడం లో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుం టున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురు దెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగ˘మించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొన డం అపూర్వమే గాకుండా, అద్వితీయంగా నూ గుర్తించాలి. న్యూయా ర్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టించడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీ య విజయం సాధించారు. వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షు డు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమా న్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనా తీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఆ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానం లో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన ముమ్దానీ చేజిక్కించుకోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసరడం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్దాతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ దేశానికి కుబేరులు అవసరం లేదని ఢంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడించాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామ మాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడించేం దుకు గట్టిగా కృషిచేశారు. వివక్షాపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదా లతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటి చెప్పారు. కూడూ, గూడూ, గుడ్డా కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావా ణితో ఎదుర్కొన్నారు. సంపన్న అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికా లో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధిక కారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమొక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమోక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హష్మీల విజయం ఆపలేకపోయారు. డెమొక్రాటిక్ పార్టీ తరఫున నగర మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండుమం దిని వెనక్కునెట్టి మమ్దానీ ఎన్నికకావడం మిగతా ప్రపంచాన్ని ఆకర్షించింది, ట్రంప్‌ను భయపెట్టింది. అతని విజయం ఖాయమని అర్థం అవుతున్నకొద్దీ ట్రంప్ దాడిహెచ్చింది, దూకుడు పెరిగింది. ఓటర్లకు మమ్దానీ మత, సైద్ధాంతిక మూలాలను ట్రంప్ పదేపదే గుర్తుచేస్తూ, ఈ కమ్యూనిస్టు ఏలుబడిలో నగరం నాశనమైపోతుందని హెచ్చరిం చారు. వెయ్యేళ్ళ విఫలక మ్యూనిస్టు సిద్ధాం తాన్ని ఆచరణలోకితెచ్చి ఆర్థికంగా, సామాజి కంగా నగరాన్ని భ్రష్టు పట్టిస్తాడన్నారు. మమ్దానీని ఎన్నుకుంటే నిధులివ్వకుండా నగరాన్ని నిలువునా మాడ్చేస్తానని కూడా పౌరులను ట్రంప్ బెదిరించారు. మమ్దానీ కనుక గెలిస్తే తమ పెట్టుబడిదారీ సమాజం మీద ఆ ప్రభావం అధికంగా ఉంటుందని ట్రంప్ భయం. పునాదిలోనే దానిని చిదిమేయడానికి తన పార్టీని ఈ ఎన్నికల్లో పోటీచేయనివ్వకుండా, డెమొక్రాటిక్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆండ్రూ కుమోకు మద్దతు ప్రకటించారు. డెమొక్రాటిక్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది దాని నాయకత్వం కాదు, కార్మికవర్గమేనని బెర్నీశాండర్స్ మరోమారు గుర్తుచేస్తున్నారు. తన విజయాన్ని కారు చీకటిలో కాంతిరేఖగా మమ్దానీ అభివర్ణించడం సముచితం. రెండుపార్టీల మధ్యా పెద్ద తేడాలేకుండా ఘనీభవించిపోయిన అమెరికాలో సామాన్యుల సంక్షేమానికీ, శ్రేయస్సుకూ హామీపడుతున్న ఎజెండాతో కొత్త రాజకీ యానికి మమ్దానీ తెరదీశారని చెప్పవచ్చు. వలసదారులను తరిమేస్తున్న రాజ్యంలో ఓ వలసదారుల సంతానం విజయం సాధించి ట్రంప్‌కు సవాల్ విసరడం సామాన్య విషయం కాదు.

# తిరుపతి జిల్లాలో ఆకస్మిక మహా కల్లోలం





ఈ ఘటన తిరుపతి జిల్లా, కేవీబీపురం మండలంలో చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే కేవీబీపురం మండలంలోని ఓల్లూరు రాయల చెరువు (మేజర్ ఆయ కట్టు చెరువు) గత వర్షాలకు నిండు కుండలా మారింది.అయితే ఈ చెరువుకు గురువారం తెల్లవారు జామున ఆకస్మాత్తుగ గండి పడింది. ధీంతో నిండు కుండలా ఉన్న చెరువు నుండి నీరు ఒకసారిగా కళత్తూరు గ్రామంపై పోటెత్తాయి.ఊహించని పరిణామం తెలుసుకుని తేరుకునే లోపే వరద నీరు కళత్తూరు గ్రామాన్ని ముంచేసాయి.
ఈ వరదల్లో ఎలాంటిప్రాణ నష్టం జరగపోయినా తీవ్ర స్థాయిలో ఆస్థి నష్టం వాటిల్లింది.ఏమి చేయలేని పరిస్థి తుల్లో ప్రజలు మిద్దెలు,మేడలపైకి పరుగులు పెట్టి ప్రాణాలను కాపాడుకున్నారు. అయితే వందల సంఖ్యలో పశువులు కొట్టుకుపోయి మృత్యువాత పడ్డాయి. అదే రీతిలో వాహనాలు సైతం కుట్టుపో యాయి.సుమారు 200 ఇళ్ళు నేలమట్టం అయ్యాయి.వందల కుటుంబాలు నిరాశ్రయులు అయ్యారు.ఈ విస్ఫోటకం తెలుసుకున్న ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, పుత్తూరు రూరల్ సీఐ రవింద్ర ఉదయం నుండే కళత్తూరు గ్రామంలో సహాయక చర్యలు చేపట్టారు.సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడులు గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడారు, అన్నీ విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు.

**రూ. 20 లక్షల ఎంపీ నిధులు మంజూరు**

వరద ప్రమాద విషయం తెలుసుకున్న తిరుపతి ఎంపీ డా. మద్దిల గురుమూర్తి సహాయక చర్యలను ఉధృతం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను కోరారు. కెవిబిపురం మండలంలో పాతపాలెం, కళత్తూరు గ్రామాల పరిస్థితిపై ఆరా తీశారు.తక్షణ సాయం కింద రూ. 20 లక్షల ఎంపీ నిధులను మంజూరు చేసారు.రెండు గ్రామాలకు గాను సుమారు 2000 మందికి ఆహారం, త్రాగునీరును అందించారు. గ్రామంలోని ప్రజలను సురక్షితంగా కాపాడాలని అధికారిక ఆదేశాలు జారీచేసారు. రెండు గ్రామాల్లో ఎండి ఆర్ ఎఫ్ బృందాలను సహాయక చర్యల్లో భాగంగా మోహరింప చేసారు.అంతే కాకుండా ఆయా గ్రామాల్లో వైసీపీ శ్రేణులను సహాయక చర్యల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పు డు ఎంపీ స్పందించిన తీరు పట్ల ప్రశంసల వర్షం కురుస్తుంది.రెండు గ్రామాల ప్రజలు ఆయనకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఢిల్లి పర్యటనలొ ఉన్న ఎంపీ త్వరలో రెండు గ్రామాల్లో పర్యటించునున్నట్లు సమాచారం.

**కళాంగి నది ప్రవాహ ప్రాంతాలలో పొంచి ఉన్న ప్రమాదం**

రాయల చెరువు కట్ట ఆకస్మికంగా తెగిపోవడంతో కాలంగి రిజర్వాయర్ నుండి అధికారులు విడుదల చేశారు. దీనితో కాళంగి నదిలో ప్రవాహం పెరిగే అవకాశం మెండుగా ఉంది దీనితో నది ప్రవాహ ప్రాంతాలలో అధికారులు అప్రమత్తమయ్యారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడు నది ప్రవాహ ప్రాంతాలలో ఉన్న అన్ని మండలాల అధికారులకు, ముఖ్యంగా రెవెన్యూ డివిజనల్ అధికారులకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. దీనితో జిల్లాలోని కాళంగి నది ప్రవాహ మండలాలలో అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు మొదలుపెట్టారు.



## మేం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటుంటే.. వైసీపీ 'కావాలి బ్రో' అంటోంది

ఈ సందర్భంగా ఆమె వైసీపీ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు."కూటమి ప్రభుత్వం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ యువతను కాపాడే ప్రయత్నం చేస్తుంటే, వైసీపీ నేతలు మాత్రం 'డ్రగ్స్ కావాలి బ్రో' అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు" అని హోంమంత్రి అనిత మండిపడ్డారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఈ క్రమంలోనే 'ఈగల్' వ్యవస్థను పటిష్ఠం చేశామని తెలిపారు. ఈ బృందాల పనితీరు వల్లే విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డాడని ఆమె వెల్లడించారు.
యూనివర్సిటీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కొండారెడ్డి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడని, యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాడని ఆరోపించారు. ఇంతటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న కొండారెడ్డిని జగన్ ఎందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేయలేదని ఆమె సూటిగా ప్రశ్నించారు. "ఒక బాధ్యతాయు తమైన నాయకుడిగా జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదు? డ్రగ్స్ వాడే వారికి మీ పార్టీలో స్థానం కల్పిస్తారా?" అని ఆమె నిలదీశారు. తప్పు ఎవరు చేసినా, ఏ పార్టీకి చెందినవారైనా ఉపేక్షించేది లేదని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. డ్రగ్స్ వంటి మహమ్మారిని అరికట్టడంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, రాజకీయాలకు అతీతంగా చర్యలు ఉంటాయని అన్నారు.

## ఓట్చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



ఓట్ చోర్... గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను రామ్ లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.రాహుల్ గాంధీ బుధవారం హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు. అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధి బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగం కాపాడటానికి పోరాటం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబితా డిజిటర్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు.

### ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగితే ఎన్‌డిఎ కుప్పకూలుతుంది

ఈ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగితే, ఎన్‌డిఎ ప్రభుత్వం కూలిపోతుందని అన్నారు. పేదలు, మహిళలు, యువత కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు ఓటు వేస్తారని అన్నారు. బీహార్‌లో గత మూడేళ్లలో 27 బ్రిడ్జీలు కూలిపోయాయని, ఎన్‌డిఎ ప్రభుత్వంలో మౌలికసదుపాయాల అభివృద్ధి కుంటుపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పత్తి రైతులను ఆదుకోండి..

మొదటి పేజీ తరువాయి



రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సిఎం యాప్, ఆధార్ ఆధారిత ఈ-పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లను డిజిటల్ రూపంలోనే నిర్వహిస్తోంది.
అయితే, కేంద్రం ప్రవేశపెట్టిన కాపాస్ కిసాన్ యాప్ ను రాష్ట్ర సిఎం యాప్ తో అనుసంధానం చేసిన తరువాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అచ్చెన్నాయుడు కేంద్ర మంత్రికి రాసిన లేఖలో వివరించారు. రైతుల వివరాలు కాపాస్ కిసాన్ యాప్ నుండి సిఎం యాప్ కు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు. ఇక, రైతులు సమీప జిల్లాల్లోని జిన్నింగ్ మిల్లుల్లోనే తాము పండించిన పత్తిని విక్రయం చేసుకునేలా మ్యాపింగ్ చేయాలని, దూరప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా చూడాలని కోరారు. %ూ1, ూ2, ూ%3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
అలాగే, కాపాస్ కిసాన్ యాప్ నిర్వహణ కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బంది నియామకం అవసరమని సూచించారు. వాతావరణ ప్రభావంతో తేమ శాతం 12%-%18 శాతం ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయాలని, అలాగే వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తికి తగిన ధర చెల్లించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ చర్యలు రైతుల అసంతృప్తిని తగ్గించి, వారికి ఆర్థిక భరోసా కల్పిస్తాయని అచ్చెన్నాయుడు నమ్మకం వ్యక్తం చేశారు. చివరగా, సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

## ఈనెల 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు.
అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

## ఏపీ నకిలీ మద్యం కేసు..

### నిందితుల బెయిల్ పిటిషన్ పై విచారణ వాయిదా

**ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ :** ములకలచెరువు నకిలీ మద్యం కేసులో నిందితులకు మరోసారి నిరాశే ఎదురైంది. మధ్యంతర బెయిల్ కోసం వారు దాఖలు చేసుకున్న పిటిషన్‌పై విచారణను విజయవాడ ఎక్సైజ్ కోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీన చేపడతామని స్పష్టం చేసింది.ఈ కేసులో నిందితులుగా ఉన్న జనార్ధన రావు, జగన్మోహన రావు, ప్రదీప్, రవి, శ్రీనివాస రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస రావు, సతీశ్ కుమార్‌తో పాటు మరొకరు తమకు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి, ఇరు పక్షాల వాదనలను విన్నారు. అనంతరం, నిందితుల బెయిల్ పిటిషన్లపై వెంటనే కౌంటర్ దాఖలు చేయాలని భవానీపురం ఎక్సైజ్ పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 11వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం నిందితులంతా నెల్లూరు కేంద్ర కారాగారంతో పాటు విజయవాడ జిల్లా జైలులో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. దీంతో వారి బెయిల్‌పై ఉత్కంఠ కొనసాగుతోంది.

# తులసి మొక్కల్లా ఎదగాలి



మీరు రాజకీయాల్లో తులసి మొక్కల్లా ఎదగాలి. అసలు రాజకీయాల్లో ఎలా ఉండాలంటే, ఫలానా వ్యక్తి మా నాయకుడు అని కాలర్ ఎగరేసుకుని చెప్పేలా ఉండాలి. మనలో ఆ క్యారెక్టర్ కనిపించినప్పుడే ఆ గౌరవం దక్కుతుంది.విద్యార్థులు, యువత గట్టిగా అడుగులు వేస్తే.. చివరకు దేశాల్లో ప్రభుత్వాలు కూడా మారిపోతున్నాయి. రాజకీయ పరిస్థితి మన రాష్ట్రంలో ఏం జరుగుతోంది అనేది మనమంతా కూడా చూడాల్సి ఉంది. ఎందుకంటే రాష్ట్రం బాగుండాలని మనమంతా అనుకుంటున్నాం కాబట్టి. ఇక్కడి రాజకీయ పరిణామాలను గమనించాల్సి ఉంది. ఒక యువకుడు రేపు ఎదిగి, భావి ప్రపంచంతో పోటీ పడి, తన ఒక ఉద్యోగాన్ని అవలీలగా సంపాదించుకునే పరిస్థితి ఉందా? ఆలోచించండి. ఏదైనా రాత్రికి రాత్రి జరిగేది కాదు. ఒక నాయకుడు ఒక అడుగు వేస్తే.. అలాగే ఈరోజు వేసే విత్తనం చెట్టు కావడానికి, నాయకుడు చేసే పని విజన్ ట్రాన్స్‌లేట్ కావడానికి 10 నుంచి 15 ఏళ్లు పడుతుంది. అదే ఈరోజు సరైన విత్తనం వేయకపోతే, ఎన్నేళ్లు గడిచినా పరిస్థితి మారదు. 10, 15 ఏళ్ల తర్వాత కూడా మన బతుకులు మారవు. ఇలాగే ఉంటాం. మనం లీడర్లు కాబోతున్నప్పుడు, అలాంటి మంచి విత్తనాలు వేసే ఆలోచన మనకు ఉండాలి. అదే మన మనసులో ఉండాలి. మనం చేసే పని వల్ల భవిష్యత్ తరాలు మారాలి. మారుతాయా లేదా అని కూడా మనం ఆలోచించాలి. గత ప్రభుత్వ హయాంలో గవర్నమెంట్ స్కూళ్లలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా వాటిని అభివృద్ధి చేశాం. ఇంకా చెప్పాలంటే ప్రైవేటు స్కూళ్లు ప్రభుత్వ స్కూళ్లతో పోటీ పడేలా మార్చాం.
తొలిసారిగా గవర్నమెంట్ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియమ్ తీసుకొచ్చాం. 3వ తరగతి నుంచే టోఫెల్ పీరియడ్, ఆ తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్ కాన్సెప్ట్ మొదలుపెట్టాం. ప్రతి పిల్లవాడికి ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ ఇచ్చాం. 8వ తరగతి పిల్లాడికి ట్యాబ్‌లు ఇచ్చాం. ఇంకా ఐబీ సిలబస్ కూడా తీసుకొచ్చాం. మన పిల్లలకు దాన్ని ప్రభుత్వ స్కూళ్లలో పరిచయం చేశాం. జెనీవా నుంచి టీమ్ వచ్చి ఇక్కడ పని చేయడం మొదలుపెట్టారు. అది ఇప్పటికీ అమలులో ఉంటే, 2024%-%25 విద్యా సంవత్సరంలో ఫస్ట్ క్లాస్‌లో మొదలై, 2025-26లో సెకండ్ క్లాస్.. అలా 2035 నాటికి మన పిల్లలు టెన్త్ క్లాస్‌ను ఐబీలో రాసే విధంగా వారు వచ్చి పని చేయడం మొదలు పెట్టారు. కానీ, ఈరోజు ఏం జరుగుతోంది. గత 18 నెలలుగా అంతా తిరోగమనం. నాడు%-%నేడు లేదు. ఇంగ్లిష్ మీడియమ్ లేదు. టోఫెల్ క్లాస్‌లు లేవు. ట్యాబ్‌లు ఆపేశారు. గోరుముద్ద కింద కూడా నాసిరకం ఆహారం పెడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలకు తోడుగా వైయస్సార్‌సీపీ నాయకత్వం తీసుకోకపోతే, పిల్లలు చదువులు మానేస్తారు. దీన్ని ప్రశ్నించేది యువతనే. దీనిపై రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ. మెడికల్ కాలేజీలను కాపాడుకునేందుకు పార్టీ కార్యాచరణ చేపట్టింది. పార్టీ పరంగా అన్ని కమిటీల నిర్మాణం జరుగుతోంది. గ్రామస్థాయిలో కూడా కమిటీల ఏర్పాటు అవుతున్నాయి. గ్రామస్థాయిలో కూడా విద్యార్థి, యువజన అనుబంధ విభాగం కూడా రావాలి. చైతన్యం అక్కణ్నుంచే మొదలు కావాలి. ఇది సోషల్ మీడియా యుగం. ఈ యుగంలో డ్రైవ్ చేసేది మీరు. మీ చేతుల్లో భవిష్యత్ ఉంది. మీరు ఎలా డిసైడ్ చేస్తే, ఆ గవర్నమెంట్ వస్తుంది. ఆ ప్రభుత్వం మీరు సిట్ అంటే సిట్. స్టాండ్ అంటే స్టాండ్. దటీజ్ ది పవర్ ఆఫ్ యంగ్‌స్టర్స్. కచ్చితంగా దీన్ని గుర్తు పెట్టుకోవాలి. ఈనెల 12న నియోజకవర్గాల్లో ర్యాలీలు. కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలి. మీరంతా చురుగ్గా పాల్గొనాలి. ఆ కార్యక్రమం సీఎం చంద్రబాబుకు షాక్ కొట్టాలి. మెడికల్ కాలేజీలపై నిర్ణయాన్ని మార్చుకునేలా చేయాలి. ఇంకా డిసెంబరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఆందోళన. అప్పటి వరకు చంద్రబాబుకు తగిన టైమ్ కూడా ఇచ్చినట్లు ఉంటుందని, ఆ అంశం మీద కూడా గేర్ మార్చి చంద్రబాబు మెడలు వంచే కార్యక్రమం చేద్దామని "వైయస్ జగన్ పిలుపునిచ్చారు.

# కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఎన్ఆర్ఐల కృషి అభినందనీయం

❖ లండన్ లో జరిగిన జనసైనికుల ఆత్మీయ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
❖ గడిచిన ఐదేళ్ల దుష్ట పరిపాలనకు చరమగీతం పాడి ఏపీలో ప్రజాస్వామ్య యుత పాలనకు శ్రీకారం చుట్టామని పేర్కొన్న మంత్రి దుర్గేష్
❖ జనసేనాని పవన్ కళ్యాణ్ వల్లే తాను మంత్రి అయ్యాయని, అందుకు కృతజ్ఞుడనని తెలిపిన మంత్రి దుర్గేష్
❖ అపార రాజకీయ అనుభవం ఉన్న సీఎం చంద్రబాబునాయుడు కేబినెట్ లో మంత్రిగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి దుర్గేష్ వెల్లడి
❖ ఏపీ పర్యాటకాభివృద్ధికి తమ వంతు సహకరిస్తామని తెలిపిన ఎన్ఆర్ఐలు
❖ మంత్రి కందుల దుర్గేష్ వాక్చాతుర్యానికి ఫిదా అయిన ఎన్ఆర్ఐలు

లండన్ :అందరం కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందాన్న నినాదంతో ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ ఏర్పాటులో ఎన్ఆర్ఐల కృషి అభినందనీయమని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గురువారం లండన్ లో జరిగిన జనసైనికుల ఆత్మీయ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఏపీలో పుట్టి పెరిగి ఉద్యోగరీత్యా అమెరికా, లండన్, గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న తెలుగు వారందరూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఇంతటి బిజీ లైఫ్ లో కూడా ఏపీ గురించి ఆలోచించడం, ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన



రావాలని ఎన్ఆర్ఐలు పడ్డ తపనకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం, మాతృభూమి అభివృద్ధికి తోడ్పడటం, వివిధ రంగాలలో తమ ప్రతిభను చాటడం, మరియు సాంస్కృతిక అనుబంధాన్ని బలోపేతం చేయడంలో ఎన్ఆర్ఐల పాత్ర అమోఘమన్నారు. ఈ సందర్భంగా ఏపీ పర్యాటకాభివృద్ధికి తమ వంతు సహకరిస్తామని ఎన్ఆర్ఐలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికుల కృషితో 2019 - 2024 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిపాలించిన దుర్మార్గమైన ప్రభుత్వాన్ని, నియంతృత్వ ధోరణి లో ఉన్న ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపామన్నారు. అందరి సహకారంతో గడిచిన ఐదేళ్ల దుష్ట పరిపాలనకు చరమగీతం పాడి ఏపీలో ప్రజాస్వామ్యయుత పాలనకు శ్రీకారం చుట్టామ న్నారు. ఈ క్రమంలో సుదీర్ఘ పరిపాలన అను భవం ఉన్న సీఎం చంద్రబాబునాయుడు, పేద వారి మొఖాల్లో చిరునవ్వు చూడాలన్న ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చిన జనసేనా ని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఉక్కుమనిషిగా పేరొందిన ప్రధాని నరేంద్ర మోదీలు కలిసి 2024 ఎన్నికల్లో కూటమిగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్ ను ప్రగతి పథంలోకి తీసుకెళ్తున్నారన్నారు. జనసేనాని పవన్ కళ్యాణ్ ఆశీస్సుల వల్లే తాను మంత్రిని అయ్యాయని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు.



అందుకు కృతజ్ఞుడినని పేర్కొన్నారు. కూటమి ధర్మం వల్ల తాను నిడదవోలు నుండి పోటీ చేశానని వెల్లడించారు. అపార అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు కేబినెట్ లో మంత్రిగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాన న్నారు. తద్వారా రాజకీయ పరిణతి అలవడుతుందని అన్నారు.ఈ సందర్భంగా జనసైనికుల ఆత్మీయ సమావేశంలో వెల్లడించారు. అనంతరం కందుల దుర్గేష్ నాయకత్వం వర్ధిల్లాలని, జై జనసేన అంటూ ఎన్ఆర్ఐలు నినదించారు. మంత్రి కందుల దుర్గేష్ వాక్చాతుర్యానికి ఎన్ఆర్ఐలు ఫిదా అయ్యారు. బిజీ షెడ్యూల్ లో కూడా తమకు సమయం కేటాయించినందుకు వారు మంత్రి దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా ఏపీకి చేస్తున్న కృషిని కొనియాడారు. అంతకుముందు జనసైనికుల ఆత్మీయ సమావేశానికి చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్ కు లండన్ లోని ఎన్ఆర్ఐలు అపూర్వ స్వా గతం పలికారు.

## విశాఖ వేదికగా ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఎంఎస్ఎంఈ సదస్సు

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎగుమతుల రంగంలో కొత్త యుగానికి శ్రీకారం




అమరావతి/ విశాఖపట్నం ప్రజాభూమి ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రధాన ఎగుమతి కేంద్రంగా అవతరించేందుకు సిద్ధమవుతోంది. ఈ లక్ష్యంతో నవంబర్ 9–10 తేదీలలో విశాఖపట్నంలోని ఫెయిర్‌ఫీల్డ్ బై మారియట్ హోటల్‌లో గ్లోబల్ ఎంఎస్ఎంఈ ఎగుమతి అభివృద్ధి సదస్సు జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ రివర్స్ బయ్యర్-సెల్లర్ మీట్ ను ఇండియా ఎస్ఎంఈ ఫోరమ్ సహకారంతో నిర్వహిస్తోంది. విశాఖలో గ్లోబల్ కొనుగోలుదారుల సమాగమం రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో రష్యా, శ్రీలంక, హంగేరీ, యునైటెడ్ కింగ్‌డమ్, ఆస్ట్రియా, జపాన్, న్యూజిలాండ్, ఈజిప్ట్, బహ్రెయిన్, నేపాల్, జింబాబ్వే, ఘనా, టాంజానియా, ఉగాండా, టోగో, కెన్యా వంటి 16 దేశాలకు చెందిన 34 మంది అంతర్జాతీయ కొనుగోలుదారులు పాల్గొననున్నారు.వీరు ఆటోమొ బైల్ భాగాలు, ఫుడ్ అండ్ బేవరేజెస్, ఎలక్ట్రానిక్స్, శానిటరీవేర్, వ్యవసాయ యంత్రాలు, ఐటీ సర్వీసులు, ఔషధాలు, మెడికల్ డివైసెస్, టెక్స్టైల్స్, అప్పారెల్స్ వంటి విభిన్న రంగాల్లో వ్యాపార అవకాశాలు పరిశీలించనున్నారు.ఈ కార్యక్రమంలో బయ్యర్ సెషన్లు, ముందస్తుగా షెడ్యూల్ చేసిన బి2బి సమావేశాలు, నెట్‌వర్కింగ్ కార్యక్రమాలు ఉంటాయి. వీటి ద్వారా రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తమ ఉత్పత్తులను పరిచయం చేసుకుని, ఎగుమతుల విస్తరణకు అవకాశాలు పొంద గలుగుతాయి. ఎగుమతులకు సిద్ధమైన స్థానిక సంస్థలకు అవకాశం.ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కలిగి, ఎగుమతి సిద్ధత కలిగిన ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈలు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. వివిధ రంగాల ప్రతినిధులకు సమాన అవకాశాలు ఇవ్వడం లక్ష్యంగా ఎంపిక పారదర్శకంగా జరగనుంది. ఈ ప్రయత్నం ద్వారా రాష్ట్రాన్ని గ్లోబల్ సోర్సింగ్ గమ్యస్థానంగా నిలపడం, స్థానిక సంస్థలకు విదేశీ మార్కెట్‌లతో నేరుగా పరిచయం కల్పించడం ఉద్దేశం.ఎంఎస్ఎంఈలకు శక్తివంతమైన భవిష్యత్తు ఉందంటున్న చంద్రబాబు ఈ సదస్సు రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధికి మైలురాయి కానుందని ఎంఎస్ఎంఈల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు . రాంప్ పథకంలో భాగంగా రాష్ట్రంలోని చిన్న వ్యాపారులకు అంతర్జాతీయ వాణిజ్యానికి మార్గం సుగమం అవుతుందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు దూరదృష్టి , నాయక త్వంలో "వన్ ఫ్యామిలీ వన్ ఆంట్రప్రెన్యూర్ ", "స్వర్ణాంధ్ర 2047" లక్ష్యాల దిశగా ఈ ప్రయత్నం సాగుతోందని మంత్రి వివరించారు.గ్లోబల్ వాణిజ్య బంధాలను బలపరచడంఈ సదస్సు ద్వారా రాష్ట్ర పరిశ్రమలు గ్లోబల్ సప్లై చైన్లలో భాగమయ్యే దిశగా ముందడుగు వేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకరరావు తెలిపారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ప్రగతిశీల విధానాలు, డిజిటల్ పాలన వల్ల చిన్న వ్యాపారాలు అంతర్జాతీయ స్థాయిలో ఎదగగలుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది.
https://indiasmeforum.org/itd/rbsm-vizag-2025

## కిడ్నీ బాధితుల ఆరోగ్యానికి పూర్తి భరోసా కల్పిస్తున్నాం

- నెఫ్రాలజిస్టు వైద్య సేవలను విస్తృతం చేస్తాం
- రోగులకు మందులు, పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం
- రోగులు వైద్యుల సూచనలను తప్పనిసరిగా పాటించాలి
- వచ్చే జనవరి నుంచి ఎ.కొండూరుకు కృష్ణా జలాలు పంపిణీ చేస్తాం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జిల్లాలోని ఎ.కొండూరు, పరిసర ప్రాంతాల్లోని కిడ్నీ వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని, నిరంతర పర్యవేక్షణతో వైద్య సేవలు అందిస్తున్నామని, రానున్న జనవరి నుంచి కృష్ణా జలాలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వెల్లడించారు. ఎ.కొండూరు, పరిసర ప్రాంతాల్లో కిడ్నీ బాధితులకు అందిస్తున్న సేవలను పరిశీలించేందుకు గురువారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఎ.కొండూరు మండలంలో పర్యటించారు. తొలుత వైద్యాధికారులతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం కృష్ణారావు పాలెం గ్రామంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ పైకెక్కి నీటి నాణ్యతను పరిశీలించారు. పీహెచ్‌సీలో డయాలసిస్ సేవలు పొందుతున్న కిడ్నీ బాధితులతో మాట్లాడి అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ దయాలసిస్ సేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. రోగులకు అవసరమైన మందులతో పాటు పౌష్టికాహారంపై దృష్టిసారిస్తున్నా మన్నారు. రోగులు తప్పనిసరిగా వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్యకర జీవితం దిశగా పయనించాలని సూచించారు. నెఫ్రాలజిస్టు వైద్య సేవలను విస్తృతం చేసేలా విజిట్స్ పెంచనున్నట్లు తెలిపారు. వచ్చే జనవరి నుంచి ఎ.కొండూరుకు కృష్ణా జలాలు పంపిణీ జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, గ్రామీణ నీటి సరఫరా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.విద్యాసాగర్ తదితరులు ఉన్నారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధిలో పశు వైద్యుల పాత్ర ఎంతో ఘనమైనది




– జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:
పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం అభివృద్ధిలో పశు వైద్యుల పాత్ర ఎంతో ఘనమైనదని, ప్రజల జీవనోపాదులను మెరుగుపరచడంలో మరింత కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశపు మందిరంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ పశువుల మిషన్ – శాస్త్రీయ నిర్వహణ గొర్రెలు, మేకల పెంపకం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి చిన నరసింహులు, ఆ శాఖ చేపడుతున్న వివిధ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశ స్థూల దేశీయోత్పత్తి(జిడిపి) పెరుగుదలలో పాడి, కోళ్ల పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఇది ప్రజల జీవనోపాదులను పెంపొందించడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని, ఎన్నో కుటుంబాలను పేదరికం నుంచి విముక్తి కలిగించేందుకు పశుసంవర్ధక శాఖ అధికారుల కృషి అభినందనీయమన్నారు. జిల్లాలో పాల ఉత్పత్తులను గణనీయంగా పెంచి రైతులకు అధిక ఆదాయాన్ని పెంచే విధంగా మరింత కృషి చేయాలన్నారు. ఆ దిశగా పశుపోషకులను ప్రోత్సహించాలని, వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పశువుల్లో ఆరోగ్య సమస్యలు సంభవించకుండా ప్రివెంటివ్ హెల్త్ కేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జబ్బు పడిన పశువులకు వైద్యం చేసి రక్షించడం ద్వారా రైతులకు పరోక్షంగా జీవనోపాధిని అందించిన వారవుతారని పేర్కొంటూ వైద్యులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు.

పాడి పరిశ్రమను విస్తరించుకునే ఆసక్తిగల వారిని గుర్తించి డిఆర్డిఎ పిడి దృష్టికి తీసుకురావాలని, తద్వారా అట్టివారికి ఉన్నతి, స్త్రీనిధి, పీఎంఈజీపి వంటి పథకాల ద్వారా రాయితీలతో కూడిన రుణాలను అందించి పాడి పరిశ్రమ అభివృద్ధికి చేయూతనందిస్తామన్నారు. తుపాను సమయంలో సమర్థంగా పని చేశారు.. మొంథా తుపాను సమయంలో పశువులకు స్వల్ప నష్టం మినహాయించి పెద్ద మొత్తంలో నష్టం వాటిల్లకుండా క్షేత్రస్థాయిలో ఉండి సమర్థంగా పని చేశారని కలెక్టర్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ముఖ్యంగా సరైన సమయంలో స్పందించి నాగాయలంక మండలం పాత ఉపకాలిలంకలో గొర్రెల కాపరులు, జీవాలను రక్షించడంలో పశు వైద్యురాలు మౌనిక, శాఖ అధికారుల కృషి అభినందనీయమన్నారు. సమావేశంలో పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు నాగభూషణం, శ్రీనివాసరావు, డిఆర్డిఏ పీడీ హరిహరనాథ్, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, మత్స్య శాఖాధికారి అయ్యా నాగరాజా, పశు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు లైసెన్సులు తప్పక కలిగి ఉండాలి

ప్రజాభూమి,పులివెందుల



వాహనదారులు తప్పకుండా లైసెన్సులు కలిగి ఉండాలని ట్రైనీ ఎస్సై సుభహాన్ అన్నారు. గురు వారం పట్టణంలోని పలుచోట్ల ఆయన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వాహన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు లేనివారికి రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కల్పించి జరిమా నాలు విధించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ వాహనదారులు లైసెన్సులు లేకుండా వాహనా లు నడపరాదన్నారు. ద్విచక్ర వాహనాలు నలిపేట ప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇతర వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాల న్నారు ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు అలాగే మైనర్ బాలురు వాహనా లు నడిపితే జరిమానాలతో పాటు తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రారంభం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



కోదండరామాలయం సమీపంలో గురువారం ప్రకృ తి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రం (స్టాల్)ను ఏర్పాటు చేశారు. రాచపల్లి గ్రామానికి చెందిన రైతులు వారి పొలాలలో ప్రకృతి వనరులను ఉపయో గించి పండించిన పంటలను ప్రజలకు నేరుగా అందుబాటులోకి తేవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు, రైతులు తెలిపారు. రసాయన రహితంగా పండించిన ఈ ఉత్పత్తులు వినియోగించడం ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పర్యావరణానికి మేలు చేస్తాయని రైతు నాయకులు పేర్కొన్నారు. స్థానిక రైతులు తమ స్వంతంగా పండించిన కూరగాయలు, ధాన్యాలు, పండ్లను ఈ కేంద్రం ద్వారా విక్రయానికి ఉంచారు ఈ సందర్భంగా ఏపీ సీఎన్ఎఫ్ (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్) కార్యకర్తలు మాట్లాడుతూ, "రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా అవలంబిస్తే ఆరోగ్యవంతమైన సమాజం, రసాయన రహిత ఆహార విధానం సాధ్యమవుతుంది" అని అన్నారు కార్యక్రమంలో స్థానిక రైతులు, సిఎన్ఎఫ్ సమన్వయకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

### ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ప్రజాభూమి ప్రతినిధి, జగ్గయ్యపేట
జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన 29 మంది బాధితులకు మొత్తం రూ. 14,67,529 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. జగ్గయ్యపేట పట్టణానికి చెందిన 4 మందికి, వత్సవాయి మండలానికి చెందిన 12 మందికి, పెనుగంచిప్రోలు మండలానికి చెందిన 9 మందికి, జగ్గయ్యపేట మండలానికి చెందిన 4 మందికి చెక్కులు అందించారు.ఈ కార్యక్రమంలో కొఠారు సత్యనారాయణ ప్రసాద్, ఇర్రి నరసింహారావు, నకిరకంటి వెంకట్, మల్లెల కొండయ్య, కర్ల జోజి, గుంజ ఏడుకొండలు, బెల్లం కోటేశ్వరరావు, కంభంపాటి పుల్లారావు, వంగూరి కోటేశ్వరరావు, గడ్డిపర్తి రాంబాబు, కారుపాటి ఏసుబాబు, కొత్తపల్లి సతీష్, పల్లెబోయిన నాగరాజు, ముత్యాల వెంకటేశ్వర్లు, ములకాలపల్లి నవీన్, ముక్కు ప్రశాంత్, షేక్ ఉమ్మర్, మల్లెల సాయి, కొత్తపల్లి రాజు, షేక్ షాజహాన్, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండవ జానకి రామయ్యకు నివాళులర్పించిన నెట్టెం రఘురాం



ప్రజాభూమి ప్రతినిధి, జగ్గయ్యపేట
విజయా డెయిరీ మాజీ చైర్మన్ మండవ జానకి రామయ్య భౌతిక కాయాన్ని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం సందర్శించి నివాళులర్పించారు. గన్నవరం మండల దావాజిగూడెం గ్రామం నందు మండవ జానకిరామయ్య పార్థివ దేహాని నెట్టెం రఘురాం సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఅవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెట్టెం శ్రీ రఘురాం మాట్లాడుతూ సుమారు 27 సంవత్సరాల పాటు విజయ డెయిరీ ఛైర్మన్‌గా మండవ జానకిరామయ్య సుదీర్ఘకాలం సేవలందించారని ఆయన పాలనా కాలం విజయా డెయిరీకి "సువర్ణ యుగం"గా నిలిచింది అని పాడి రైతుల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన సంస్కరణలు, రూపొందించిన వ్యూహాలు విజయా డెయిరీని రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ స్థానానికి చేర్చాయి అని అన్నారు. రైతుల నుంచి పాలు సేకరించడం నుంచి వారికి గిట్టుబాటు ధర కల్పించడం వరకు అనేక సంస్కరణలు చేపట్టి, వారి ఆదరాభిమానాలను చూరగొన్నారు అని, మండవ జానకిరామయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ప్రసాదించాలని ఈ సందర్భంగా తన సంతాపాన్ని నెట్టెం రఘురాం తెలియజేశారు.

## ఆయా సమస్యలపై చర్యలు చేపట్టాలి

### - ఆప్ నాయకులు, ఈఓ కు వినతిపత్రం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక గ్రామ పంచాయతీలో నెలకొన్న ఆయా సమస్యలపై దృష్టి సారించి, వీటి పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా, సహాయ కన్వీనర్ దాదాపీర్ లు కోరారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీలో ఈఓ నాగభూషణం రెడ్డికీ వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో అపరిశుభ్రత కారణంగా దోమలు, పందులు, కుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. మురికి కాల్వల్లో చెత్త చెదారం పెరుకుపోయి అపరిశుభ్రంగా తయారైందన్నారు. దీంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం వర్షాభావంతో ఎక్కడ చూసినా అంటు వ్యాధులు ప్రభలుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే స్థానిక ఉర్దూ పాఠశాలల ప్రాంతాల్లో చెత్త ఎత్తే వాహనల నిలుపుదల వల్ల విద్యార్థులు తీవ్ర అసహనానికి లౌనోతు, అనారోగ్యం బారిన పడుతున్నారని విమర్శించారు. వీటన్నింటిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం అధికారులపై ఉందని, ఈఓ ని కలిసి పరిష్కార చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆప్ సభ్యులు పీరుబాషా, షఫీ, గౌస్, ఖదీర్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి అతి కారి కృష్ణ విరాళం

ప్రజాభూమి ఒంటిమిట్ట:
రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతి కారి కృష్ణ సేవా కార్యక్రమాలు ప్రజల ప్రశంసలను అందుకుంటున్నాయి సిద్ధవటం మండలంలోని మాధవరం గ్రామం, ఎస్.కే.ఆర్.నగర్ ఎస్సీ కాలనీలో గురువారం ఆయన ఆధ్వర్యంలో సీతారాముల ఆలయ అభివృద్ధి కోసం ₹50 వేల రూపాయల విరాళం అందజేశారు ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, "అతి కారి కృష్ణ నిరుపేదలకు అండగా నిలుస్తూ, మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకుడు. ఆలయ అభివృద్ధి కోసం చేసిన సహాయం మాకు ఎంతో ప్రోత్సాహకరం" అని పేర్కొన్నారు.

"ఆయన సేవలు రాజంపేట నియోజకవర్గంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. బడుగు, బలహీన వర్గాలకు ఆయన ఎల్లప్పుడూ భరోసా కల్పిస్తున్నారు" అని మన ఊరు స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ రవికుమార్ తెలిపారు పార్లమెంట్ వాణిజ్య అధికార ప్రతినిధి ఎన్నారై చంద్ర మాట్లాడుతూ, "అతి కారి కృష్ణ ఆధ్వర్యంలో నిరుపేదల సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి" అని అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి యువ నేత శ్రీకాంత్, ఎన్నారై చంద్ర, రవికుమార్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మురళి, కాలనీ నివాసులు పాల్గొన్నారు.



# వైసిపి నాయకుల నిర్లక్ష్యం - పేదవాడి కుటుంబానికి భారీ శాపం

- అన్ని తానై నేడు న్యాయపోరాటంలో సైతం బాధితులకు అండగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్
- ఎట్టకేలకు మృతుడి కుటుంబానికి దక్కిన రూ.5లక్షల ఆర్థిక సహాయం
- కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

2022 వ సంవత్సరంలో పెదవేగి మండలం జానంపేట గ్రామానికి చెందిన కర్రీ బాబ్జి ప్రమాదవశాత్తు పాముకాటుకు గురై మరణించారు. అయితే నిత్యం కూలి పనులు చేసుకుని జీవించే బాబ్జి ప్రమాదవశాత్తు మరణించడంతో ఆయన కుటుంబం ఎన్నో అవస్థలు ఎదుర్కొంది. అయితే మృతుడికి వైయస్సార్ భీమా నమోదయి ఉండటంతో బీమా సొమ్మును అందించేలా చర్యలు తీసుకోవాలంటూ మృతుడి కుటుంబ సభ్యులు అప్పటి దెందులూరు వైసీపీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి సహా పలువురు వైసిపి నాయకులను వేడుకున్నారు. అయితే మృతుడు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడనే నెపంతో ఆనాటి వైసీపీ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి సహా కొందరు వైసీపీ నాయకులు కాలయాపన చేసి నిర్లక్ష్యంగా ప్రవర్తించి పేద కుటుంబానికి చెందిన కర్రి బాబ్జికి బీమా సొమ్ము రాకుండా అడ్డుకున్నారు. అయితే ప్రమాదవశాత్తు ఒక పేద ఇంటి పెద్దదిక్కు మరణిస్తే ఆ కుటుంబాన్ని అవస్థలు పెట్టడానికి కూడా రాజకీయాన్ని ఉపయోగించుకున్న వైసీపీ నాయకుల తీరును అప్పట్లోనే ఎంతోమంది తీవ్రంగా విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోర్టులో న్యాయ పోరాటం జరిగేలా చర్యలు చేపట్టారు. ఎన్నో రకాలుగా కారణాలు చూపించి బీమా సొమ్ము చెల్లించకుండా తప్పించుకోవాలని చూసిన కార్పొరేట్ కంపెనీలతో సైతం తమ తరపు న్యాయవాదుల ద్వారా కోర్టులో సమర్థవంతమైన వాదనలు వినిపించేలా చేసి ఎట్టకేలకు ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ బాధ్యత వహించి మృతుడి మరణానికి బీమా సొమ్మును కుటుంబ సభ్యులకు చెల్లించేలా వినియోగదారుల ఫోరం తీర్పును వెల్లడించింది. ఈ నేపథ్యంలో వినియోగదారుల ఫోరం ఆదేశాలతో ఓరియంటల్ సంస్థ నుంచి అందిన భీమా సొమ్ము అయిదు లక్షల పదివేల రూపాయల చెక్కును దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రభాకర్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు గురువారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా తమ తరపున అన్ని విధాల అండగా నిలిచి న్యాయం చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న నియోజకవర్గంలోని పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందజేశారు.

## మహిళల అభివృద్ధికి కుట్టు మిషన్లు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండలం దర్భగూడెం గ్రామంలో హార్ట్స్ అఫ్ఫైర్స్ మరియు హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని పోలవరం శాసన సభ్యులు శ్రీ చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ "మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఎంతో ప్రోత్సాహకరమైనవి. స్వయం ఉపాధితో మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు గద్దం జాషువా, గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు ఎజ్రా శాస్త్రి, కూటమి నాయకులు జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సొసైటీ అధ్యక్షులు అక్కిశెట్టి, ప్రసాద్, హనుమంతరావు, గంగిరెడ్డి, సాంబ, పద్దం వెంకటకృష్ణ, చిరంజీవి, బొర్ర సురేష్, కలపాల రాము, దోసర సన్యాసి, పులగం సుబ్బారెడ్డి, హాస్పటల్ సిబ్బంది,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసి జిల్లా ఏర్పాటుపై ఆదివాసీల అభిప్రాయాలను గౌరవించండి

-ఎపి.ఆదివాసి జె ఎ సి వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.



జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఆదివాసి జిల్లా ఏర్పాటుపై ఆదివాసీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, గౌరవించాలని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి ఐక్య కార్యాచరణ కమిటీ వైస్ చైర్మన్, జిల్లా ఆదివాసి జేఏసీ చైర్మన్ మొడియం శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పత్రికలకు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మొత్తం షెడ్యూల్ ప్రాంతం అంతా ఒక జిల్లాగా లేదా రెండు మూడు జిల్లాలుగా చేయాలనేది 2014 నుండి ఆదివాసీల డిమాండ్ గా తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం పూర్వపు తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాన్ని మరియు విలీన మండలాలను కలిపి ఒక జిల్లా చేయాలనేది మొదటి నుంచి ఆదివాసీల ప్రతిపాదనగా పేర్కొన్నారు. ప్రతి ఐటీడీఏ ప్రాంతాన్ని ఒక జిల్లా చేయాలనేది కూడా గత ప్రభుత్వంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ సమయంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఆ విధంగా వీలు కాకపోతే పోలవరం, రంపచోడవరం రెండు నియోజక వర్గాలను కలిపి రంపచోడవరం కేంద్రంగా కారం తమ్మన్న దొర పేరుతో ఆదివాసి జిల్లా చేయా లనేది ప్రస్తుత డిమాండ్ గా స్పష్టం చేశారు. జిల్లా ఏర్పాటు విషయంలో మరో ప్రతిపాదనగా పోలవరం నియోజకవర్గంను ఒక జిల్లా చేసేటట్లయితే బుట్టాయగూడెంను జిల్లా కేంద్రంగా చేయాలని, గోపాలపురం, కొయ్యలగూడెం, టి.నర్సాపురం మండలాల్లో ఉన్న 28 ఆదివాసి గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంలో చేర్చాలని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కచ్చితంగా కాపాడాలి

-భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికుల సంఘం టౌన్ అధ్యక్షులు కాకర్ల శ్రీను



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

దేశానికి దశ దిశ నిర్ణయించేది కార్మికులని కష్టాన్ని తప్ప ఎలాంటి స్వలాభం లేకుండా చెమటోడ్చి కష్టపడి పనిచేసే కార్మికులు బాగుంటే అన్ని రంగాలు బాగుంటాయని భవన నిర్మాణ కార్మికుల మరియు ఇతర నిర్మాణ సంఘాల ఏలూరు టౌన్ అధ్యక్షులు కాకర్ల శ్రీను అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కష్టాలను సమస్యలను తీర్చేందుకు స్పందించి కఠినమైన నిబంధనలను తీసివేసి వారి కష్టాన్ని తగిన గుర్తింపు వేతనం అందించాలని పనికి తగ్గ వేతనం కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులను ఇబ్బందులు పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వాలు తీసుకొచ్చే చట్టాలను వెంటనే రద్దు చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం టౌన్ అధ్యక్షులు కాకర్ల శ్రీను డిమాండ్ చేశారు.

## తక్షణమే ఇల్లు నిర్మించుకోవాలి

గత ప్రభుత్వంలో ఇంటి స్థలాలు పొందినవారు తక్షణమే ఇల్లు నిర్మించుకోవాలి

తహసిల్దార్ స్లీవ జోజి



ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెం మండలం లో గత ప్రభుత్వంలో ఇంటి స్థలాలు పొందిన వారు ఖాళీ స్థలాల్లో ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని జంగారెడ్డిగూడెం తహసిల్దార్ స్లీవ జోజి అన్నారు గురువారం లక్కవరం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో తహసిల్దార్ పాల్గొని గతంలో ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులకు అవగాహన కల్పించారు ఒకవేళ ఇంటి నిర్మాణాలు చేసుకోకపోతే ఇంటి స్థలాలు రద్దు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ అధికారులతో పాటు గ్రామ టిడిపి అధ్యక్షులు గద్దె వెంకట సుబ్బారావు బాబి హౌసింగ్ ఏఈ తదితరులు కూటమి నాయకులు పాల్గొన్నారు

# ప్రత్యేక ఆదివాసి జిల్లాగా పోలవరం నియోజకవర్గం

**ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్**



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక ఆదివాసి జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది. బుట్టాయిగూడెంలో గురువారం జరిగిన ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా కమిటీ సమావేశంలో పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసులకు అడుగడుగున అన్యాయమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడుతున్న ఆదివాసీలను అణచివేశారని, తాజాగా ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సమయంలో కూడా ఆదివాసీలకు అన్యాయం చేశారని, నేడు ప్రత్యేక జిల్లా విభజన సమయంలో కూడా ఆదివాసీల అభిప్రాయ సేకరణ చేయకుండా ప్రభుత్వాలు ఒంటెద్దు పోకడ పోతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం విభజించిన జిల్లాల పునర్విజనలో భాగంగా ఆదివాసీలకు అల్లూరి సీతారామరాజు జిల్లాని పోరాటం చేసే సాధించుకున్న ఆనందం, కూటమి ప్రభుత్వం రాగానే తుంచి వేసిందని అన్నారు. పోలవరం, రంపచోడవరం నియోజకవర్గం కలిపి ప్రత్యేక జిల్లా ఇస్తామని ఆనాడు చంద్రబాబు నాయుడు చెప్పిన మాటను విస్మరించి, ఆదివాసి జిల్లాగా ఉన్న ఒక్క అల్లూరి జిల్లాను కూడా ముక్కలు చేసేసారని ఆయన మండిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లాని యధావిధిగా కొనసాగిస్తూ, పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేయాలని, పోలవరం నియోజకవర్గం జిల్లానికి పూరెం సింగరాజు దొర పేరు నామకరణం చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం నియోజకవర్గంలో ఉన్న ఆదివాసిలు ప్రత్యేక ఆదివాసి జిల్లా పోలవరం నియోజకవర్గంను ప్రత్యేక ఆదివాసి జిల్లాగా ప్రకటించే వరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ దశలవారీగా ఉద్యమాన్ని కొనసాగిస్తుందని చెప్పారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. త్వరలోనే పోలవరం నియోజకవర్గాన్ని ప్రత్యేక ఆదివాసి జిల్లాగా ప్రకటించాలని బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు కొమరం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంజం కృష్ణంరాజు రాజు, తెల్లం లక్ష్మణ్ రావు, రవ్వ బసవరాజు, సోదం వెంకటేశ్వర్లు, కొవ్వాడయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు 73 వేల రూపాయలు అందజేత



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

కామవరపు కోట మండలం అంకాలంపాడు పంచాయతీలో మండలం టీడీపీ అధ్యక్షులు ఏలూరి హరి రామకృష్ణ పంచాయతీ టీడీపీ అధ్యక్షులు కనమత రెడ్డి నరేంద్ర రెడ్డి, కలసి, అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల హాస్పిటల్‌లో చికిత్స పొందిన గంగు వీర వెంకట సుబ్బారెడ్డికి సీఎంఆర్ఎఫ్ చెక్కు 73,000/- అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్లు

-ఏపీ స్పోర్ట్స్ డైరెక్టర్ పేరం రవీంద్ర




ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు క్లస్టర్ స్కూల్ కాంప్లెక్స్ కేంద్రంగా విద్యార్థులకు ఉపయోగపడేలా క్రీడా సామగ్రిని సరఫరా చేయాలని సమగ్ర శిక్ష ఉన్నతాధికారుల నిర్ణయించడం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ డైరెక్టర్ రవీంద్ర పేరం అన్నారు. గురువారం గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో ఆయన మాట్లాడుతూ విలువిద్య, అతిలోటిక్స్, బ్యాడ్మింటన్ ,బేస్బాల్, బాస్కెట్బాల్, బాక్సింగ్, క్యారమ్స్ ,చెస్, క్రికెట్, ఫుట్బాల్ ,హాకీ , కబడ్డీ,టక్రా సాఫ్ట్బాల్ ,టెన్నికాయిడ్ ,వాలీబాల్, నెట్ బాల్, ఫెన్సింగ్ పేపర్ క్రీడలు ఆటల్లో అవసరమైన 67 రకాల సామాగ్రితో కూడిన షట్లను అందజేయనున్నామన్నారు. క్లస్టర్ హెచ్ఎం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా చైర్మన్ కార్యదర్శి పర్యవేక్షణలో ఈ క్రీడా సామాగ్రి పాఠశాలలకు అందజేయడం జరుగుతుందని విద్యార్థులు క్రీడా సామగ్రిని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ పాటవాలను చాటుకుంటూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రీడల్లోనూ రాణించాలని పేరం రవీంద్ర కోరారు.

# రహదారి బంగ్లా నుండి చెక్ పోస్ట్ వరకు డ్రైనేజీ నిర్మించండి బాబు!

**కామవరపుకోటలో డ్రైనేజీ సమస్యపై ప్రజల ఆగ్రహం..! పంచాయతీ నిర్లక్ష్యంపై మండిపాటు..!**



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

కామవరపుకోట మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ నుండి బస్టాండ్ వరకు ఉన్న ప్రధాన రహదారిపై డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ దగ్గర ఎస్సీ కాలనీ దగ్గర నుండి చెక్పోస్ట్ వెనకాల ఉన్నటువంటి బట్రాజుల కాలనీ వరకు డ్రైనేజీలో అధ్వానంగా ఉన్నాయి పలుమార్లు పంచాయతీ అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ, ఎటువంటి శాశ్వత చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు చెబుతున్నదేమిటంటే "మేము కంప్లైంట్ ఇస్తే ఒక్కసారి క్లీనింగ్ చేసి వెళ్లిపోతారు, కానీ రెండు రోజుల్లో మళ్లీ డ్రైనేజీలు నిండిపోతున్నాయి. దీని వల్ల దుర్వాసనతో పాటు దోమల సమస్య కూడా పెరుగుతోంది" అని తెలిపారు. ఏలూరు జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారిలోని రహదారి బంగ్లా నుండి చెక్పోస్ట్ వరకు ప్రధాన డ్రైనేజీ వ్యవస్థ చిన్నాభిన్నం అయిపోయింది. ఎక్కడికక్కడ ఆక్రమించుకున్నారు. భగవంతుని నిర్మాణం కూడా చేపట్టారు. వ్యాపార సముదాయాలు నిర్మించారు. నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఇంట్లో వాడకం అంతా రోడ్డుపైనే ప్రవేశిస్తుంది. హోటల్‌లో ఉన్నటువంటి మురికి నీరంతా రోడ్డుపైనే ప్రవహిస్తుంది. వచ్చే జనాలకి వెళ్లే జనాలకు, వాహనాలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుంది. రోడ్డు వ్యవస్థ పూర్తిగా పాడైపోతుంది. ఇంత జరిగిన అధికారులు కన్నీతి చూడరు, ఎవరికి వారు యమునా తీరిగా ఉంటుంది. రోజు రోజుకు జనాభా పెరుగుతుంది. వ్యాపారాలు విపరీతంగా పెరిగిపోయాయి. తీవ్ర జాప్యం జరిగిన, ప్రమాదాలు జరిగిన అప్పటికప్పుడు పంచాయతీ అధికారులు, పోలీసు యంత్రాం గం హడావుడి చేసి చేతులు దులుపుకుంటారు. స్థానికులు పంచాయతీ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా తప్పుబడుతూ, వెంటనే శాశ్వత పరిష్కారం తీసుకురావాలని అధికారులు తక్షణం స్పందించాలంటూ హెచ్చరించారు.

## ప్రపంచ ఆర్సీఎం సంస్థలు అధినేత పోపు లియోను స్వయంగా కలవడంతో నా జన్మ పుణ్యతమైంది

ఏలూరు పీఠం వికార జనరల్ ఫాదర్ పి.బాల

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు



ప్రపంచంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన 50 సంవత్సరాలకు ఒక్కసారి జరిగే యేసుక్రీస్తు జయంతి ఉత్సవాలకు స్వయంగా తాను పాల్గొనడంతో పాటు ఆర్సిఎం సంస్థల ప్రపంచ అధినేత, వాటికన్ ఇటలీ దేశ అధ్యక్షుడు ప్రముఖ దైవజనులు ఫాదర్ పోప్ లియో ను స్వయంగా కలిసి మాట్లాడడంతో నా జన్మ ధన్యమైందని దెందులూరు మండలం సోమవరపు పాడు పరిధిలోని సెయింట్ జాన్స్ డిఈడి విద్యాసంస్థల కరస్పాండెంట్ , ఏలూరు విచారణపీఠం వికార జనరల్ ఫాదర్ పి బాల అన్నారు. వాటికన్ ఇటలీ దేశం జూబిలీ వేడుకలు విజయవంతంగా పూర్తి చేసుకుని ఏలూరు పీఠానికి వచ్చిన వికార జనరల్ ఫాదర్ పీ బాలను పలువురు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా తాను ఇటలీ వెళ్లేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన ఏలూరు ఆర్.సి.యం విచార సంస్థల విచారణ గురువు పొలిమేర జయరావు ఆశీస్సులతో తనకు ఇంత అదృష్టం దక్కిందని పాదర్ పి బాల సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు.

## మెట్ట ప్రాంత సమస్యలపై నూతన డిఎస్పీతో చర్చించిన దాసరి శేషు

జంగారెడ్డిగూడెం డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు బృందం

ప్రజాభూమి ప్రతినిధి-జంగారెడ్డిగూడెం

నిన్న నూతనంగా జంగారెడ్డిగూడెం డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సుష్మిత రామనాధన్ ను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఈసందర్భంగా వారితో శేషు మాట్లాడుతూ మెట్టప్రాంతంలో గత ప్రభుత్వ నిర్వాకం వలన కొన్ని సమస్యలు ఇంకా అక్కడక్కడ ఉన్నాయని వాటిలో ముఖ్యంగా గాంజా దొంగ నోట్లు బహిరంగ మద్యపానం చైన్ స్నాచింగ్ వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు కోరారు. ఖచ్చితంగా శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు అని వారు అన్నారు అని శేషు తెలిపారు డిఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో శ్రీనివాసరావు సొసైటీ అధ్యక్షుడు గంధం గోపాలకృష్ణ మండల తెలుగురైతు అధ్యక్షులు ఎలికే ప్రసాద్ తాళ్లూరి వెంకటేశ్వరరావు పులపాకుల ప్రసాద్ కొప్పుల రాంబాబు స్వామి పంబి సత్యనారాయణ బల్లె సత్యనారాయణ బెల్లపు సత్యనారాయణ గూడపటి రఘు తదితరులు ఉన్నారు

## ప్రభుత్వ విద్యార్థులకు లక్ష రూపాయలు విరాళం.

లక్ష రూపాయల చెక్కును కాపు సంఘం నాయకులకు అందజేస్తున్న వాడపల్లి రమేష్ దంపతులు.

ప్రజా భూమి ప్రతినిధి-కొయ్యలగూడెం

ప్రభుత్వ హైస్కూల్స్‌కి చెందిన పదిమంది విద్యార్థులకు లక్షరూపాయల విరాళాన్ని జనసేన సీనియర్ నాయకులు 11వ వార్డు సభ్యులు నేత వాడపల్లి రమేష్, భావనవిజయ దంపతులు విరాళంగా అందజేసారు. గంగ వరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా,మండల కాపు సంఘం నాయకులకు ఇందుకు సంబంధించిన లక్ష రూపాయలు చెక్కును అందించారు. గత సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని అన్ని ప్రభు త్వ హైస్కూళ్లలో ఒక్కో హైస్కూల్ నుంచి ప్రథ మంగా నిలిచిన పదిమందిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున ప్రోత్సాహ బహుమతిగా అమౌంట్ అందించా ల్సిందిగా కోరారు. తొమ్మిదో తేదీ జంగారెడ్డి గూడెంలో నిర్వహించే మెట్ట ప్రాంత కాపు వన సమారాధనలో నగదు పురస్కారాన్ని విద్యార్థుల కు అందజేస్తామని కాపు సంఘం మండల అధ్యక్షుడు మంచాల వెంకయ్య నాయుడు తెలిపారు. కాపు పొలిట్ బ్యూరో సభ్యుడు చోడిపిండి సుబ్రహ్మణ్యం,మెట్టప్రాంత కాపు నాయకులు మేకల అన్నవరం, రాజవరం నాయకులు బల్లే కేసుబాబు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

శుక్రవారం, 7 నవంబర్, 2025


## గోతులు పడిన రహదారికి మరమ్మత్తులు

### మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో కాటకోటేశ్వరం నుండి ఉనకరమిల్లి ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేసిన అధికారులు



నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి

మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో నిడదవోలు రూరల్ మండలంలోని కాటకోటేశ్వరం నుండి ఉనకరమిల్లి వెళ్లే ప్రధాన రహదారికి అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. నాడు గుంతలమయమైన రహదారిపై ప్రయాణం చేయాలి అంటేనే భయపడే పరిస్థితి నుండి నేడు సాఫీగా ప్రయాణం చేసేలా మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు అధ్వాన్నంగా మారిన ఆర్ అండ్ బీ రహదారిని స్థానిక పంచాయతీ సహకారంతో సకాలంలో అందుబాటులోకి తీసుకువచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ స్పందనపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను పరిశీలించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



జగ్గంపేట. ప్రజాభూమి ప్రతినిధి.

జగ్గంపేట టౌన్ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పనులను గురువారం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ పరిశీలించారు. ముందుగా శెట్టి బలిజిపేటలో 4 లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న సిమెంటు డ్రైన్లు పనులను పరిశీలించి అనంతరం శెట్టిబలిజిపేట ఆంజనేయస్వామి గుడి అభివృద్ధి చేసేందుకు పరిశీలిం చారు. అనంతరం తోట వారి వీధిలోని బ్రహ్మకుమారిస్ జ్ఞాన మందిరం వద్ద వారిని పలకరించి ప్రభుత్వం ద్వారా జ్ఞాన మందిరానికి నిధులు అందించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కోనేటి వద్ద జరుగుతున్న పార్కు పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, పీలా మహేష్, నలమాటి ఆనంద్, వైబోగుల శ్రీనివాస్ యాదవ్, చందక శంకర్, తోట అనిల్, గొర్రెల వీరబాబు, వాన శెట్టి శ్రీను, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ శివ, తదితరులు పాల్గొన్నారు.

## సోమవరంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అయ్యప్ప స్వామి లక్ష బిల్వర్చన పూజకు హాజరైన తుమ్మలపల్లి రమేష్



జగ్గంపేట. ప్రజాభూమి ప్రతినిధి.

జగ్గంపేట నియోజకవర్గం సోమవరం గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి లక్ష బిల్వార్చన పడిపూజ మహెూత్సవ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అధి ది గా పాల్గొన్నారు. జనసేనకిచెందిన ఎ.శివ స్వామి మరియు గా.రామకృష్ణ స్వామి కన్నిస్వాములుగా మొదటి శబరిమల యాత్ర శుభ సందర్భంగా .ఎం. చంటిబాబు గురుస్వామి ఆధ్వర్యంలో మామిళ్ళపల్లి రామకృష్ణ శాస్త్రి, మామిళ్ళపల్లి అయ్యప్ప గురు స్వాములచే ఈ కార్యక్రమం జరిగింది. ముందుగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కమిటీ సభ్యులు శ్రీ రమేష్కు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమం లోఉప సర్పంచ్ సూతి శ్రీను,మత్సా తిరుపతిరాయుడు,ఏనుగుపల్లి శ్రీను,మాదారపు వీరబాబు, పాలెం బాబీ,వాసిరెడ్డి శ్రీను,ఈపి సతీష్,దోణే ఉదయ్ కిరణ్,సలాది బుజ్జియ,తదితరులు పాల్గొన్నారు.

## 9నుంచి ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ప్రారంభం



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం,

ఈనెల 9వ తేదీ నుండి వి ఆర్ పురం మండలం కొటారి కొమ్ము గ్రామం నుండి ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ప్రారంభం అవుతుందని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ అన్నారు. స్థానిక రేఖపల్లిలో గురువార్ వెటకాని మల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో అనిల్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరకు సభ సాక్షిగా కూటమి ప్రభుత్వం రాగానే జీవో నెంబర్ 3 ని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేసి స్థానిక నిరుద్యోగులతోనే టీచర్ పోస్టులు భర్తీ చేయాలని, మెగా డీఎస్సీలో మైదాన ప్రాంతం నుంచి వచ్చిన గిరిజనేతర టీచర్లను తిరిగి మైదాన ప్రాంతం కి పంపించాలని, పలు డిమాండ్లతో సత్యాగ్రహ యాత్ర ఉంటుందని, ఈ యాత్రలో ప్రతి ఒక్క ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులు ఆదివాసి మేధావులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏజెన్సీలో 1/59,1/70,పిసా, చట్టాలకు రక్షణ లేకుండా పోతుందని, ఈ చట్టాలను పకడ్బందీగా అమలు చేయకపోతే రానున్న కాలంలో మరో కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఆ తరహా ఉద్యమాన్ని చవిచూస్తారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు సేవా సంఘం జిల్లా నాయకులు చిక్కల బాలకృష్ణ పాల్గొని మాట్లాడుతూ పోలవరం, రంపచోడవరం, చింతూరు సబ్ డివిజన్ లను కలిపి స్వచ్ఛమైన ఏజెన్సీ జిల్లాగా ప్రకటించాలని, అది వీలు కాకపోతే అల్లూరి జిల్లాలోనే ఈప్రాంతాన్ని కొనసాగించాలని, మరెమైనా కుట్ర కోణంతో ప్లైన్ ఏరియాలో కలిపే ప్రయత్నం చేస్తే ఆదివాసి సంఘాలుగా చూస్తూ ఊరుకోబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మెడికల్ అండ్ హెల్త్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్టి జోగారావు, జేఏసీ డివిజన్ ఉపాధ్యక్షులు ఉయిక రాంప్రసాద్, ఆదివాసి సంక్షేమ పరిషత్ విఆర్ పురం మండల అధ్యక్షులు పాయం లక్ష్మణరావు, కొండ రెడ్ల సంఘం నాయకులు మూర్ల కనక రెడ్డి, ఆదివాసి సీనియర్ నాయకులు బేతి ముత్తయ్య, సోడే భానుప్రసాద్, మూర్ల మహేష్ రెడ్డి, పొగల అప్పలరెడ్డి, పాల్గొన్నారు.

# ప్రజలకు సుపరిపాలన అందించాలి

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.

గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చు కుని సమర్థంగా వినియోగించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం అమరావతి నుండి వివిధ మంత్రులు హెచ్వోడీలు కార్యదర్శులు జిల్లాల కలెక్టర్ల ఎస్పీలుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు ద్వారా పలు పరిపాలన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. డేటా ఆధారిత పాలనపై సదస్సును ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించు కుని పౌరులకు సుపరిపాలన అందించాలన్నదే కూ టమి ప్రభుత్వ లక్ష్యమని. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించా మన్నారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికా రులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలన్నారు గ్రామ సచి వాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించు కుందామన్నారు అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్ర స్థాయి వరకూ ఎప్పటి కప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన ప్రస్తుతం అ త్యంత కీలకమైన అంశంగా మారిందన్నారు.

క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామన్నారు.సీఎఫ్ఎంఎస్‌వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరుల్ని వినియోగించగలుగుతున్నా మన్నారు.

2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలన్నారునిర్దిష్ట ప్రమాణాలకు అనుగు ణంగానే ప్రభుత్వం పౌర సేవలు అందించాల్సి ఉందన్నారు.ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామన్నా రు.ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగించి దానికి అనుగుణంగానే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందనీ సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించామ న్నారు.అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలన్నారు. డేటాను సమన్వయం చేసుకుని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నా మన్నారు.ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లో తక్షణ నిర్ణయాలు తీసు కునేందుకు ఆస్కారం ఉందన్నారు.ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీ స్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నామన్నారు ప్రస్తుతం ఇ-ఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయన్నారు .ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉంద న్నారు .పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు ప్రతి ఏడాది 15% వృద్ధిరేటును తప్పని సరిగా సాధిస్తూ వికసిత్ భారత్ సాధన దిశగా కలి సికట్టుగా ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాం తి, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రానికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం

### : మంత్రి సుభాష్ తండ్రి సత్యం.

### :ఫిజియోథెరపీ పరికరాలు పంపిణీ.3 లక్షల విలువైన పరికరాలు పంపిణీ.



రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం భవిత కేంద్రానికి రూ. 3 లక్షల విలువైన ఫిజియోథెరపీ పరికరాలను మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం గురువారం అందజేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు ఇసుజు మోటార్స్ ఇండియా ద్వారా భవితా కేంద్రానికి సుమారు 3 లక్షల సిఎస్ఆర్ నిధుల నుంచి సమకూర్చారు. ఈ పరికరాలను ఇసుజు కంపెనీ ప్రతినిధులు,సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా అందించారు.



ఈ పరికరాలు అందించడం ద్వారా మండలంలో ఉన్న తీవ్రస్థాయి, మంచానికే పరిమితమైన దివ్యాంగ పిల్లలకు మరుగైన ఫిజియోథెరపీ సేవలు మండల భవిత కేంద్రం ద్వారా అందించే అవకాశం కలుగుతుందని వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రైవేటుగా ఫిజియోథెరపీ సేవలు పొందుతూ చాలా వ్యయాన్ని హెచ్చించడం జరిగిన కుటుంబాలకు ఇది ఊరటగా ఉంటుందని అన్నారు. మండలంలో ఉన్న ఫిజియోథెరపీ సేవలను అవసరమైన పిల్లలందరూ ఉపయోగించు కోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇసుజు మోటార్స్ ఇండియా కంపెనీ ప్రతినిధులు శంకర్ శ్రీనివాస్, ఓనో సుంగ్ ( జపాన్) సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం లు పాల్గొని భవిత సెంటర్కు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా ఐఇ కోఆర్డినేటర్ ఎంవివి సత్యనారాయణ ,ఎంఈఓలు వీర రాఘవ రెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, మండల ప్రజా పరిషత్ అధికారిని పద్మజ్యోతి, ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు మాస్టర్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, అంకం శ్రీనివాస్, కవల నానాజీ, గోవిందు, ఏసుదాసు,భవిత కేంద్రం సిబ్బంది,మండల ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలగుమ్మి పొలం బడిలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

అమలాపురం మండలం పాలగుమ్మి గ్రామంలో గురువారం జరిగిన పొలంబడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, పొలమూరి ధర్మపాల్, చంటి రాజు, దొమ్మేటి వెంకటేశ్వరరావు రైతులు తదితరులు పాల్గొన్నారు,

## విప్లవ అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి:

### కర్నాకుల పిలుపు




ప్రజాభూమి, గోకవరం

నవంబర్ మాసమంతా విప్లవ అమరవీరుల సభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ గోకవరం మండలం శివరామ పట్నం గ్రామంలో గురువారం నాడు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ పీడిత జన విముక్తి కోసం అలుపెరగని పోరాటం చేసి ,పోలీసు బూటకపు ఎన్కౌంటర్లో అమరులైన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, రంగవల్లి అక్క, జె సి ఎస్ ,రియాజ్ ,దేవన్న మొదలగు ఎందరో వీరులు నవంబర్లోనే మరణించారని ఆయన తెలిపారు .భూమి, భుక్తి, ఈ దేశ విముక్తి కోసం పోరాటం చేసిన అమరులకు జోహార్లు అర్పించుకుంటున్నాం. రాష్ట్రంలో ఆ అమరుల పోరాట స్ఫూర్తితోనే ఇళ్ల స్థలాలు ,ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములు, దేవాదాయ ధర్మాదాయ భూములు పోరాటం చేసి, పేద ప్రజలకు పంచిపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. గోకవరం మండలం శివరాం పట్నం గ్రామంలో గత 25 సంవత్సరాల నుండి సుమారు 36 ఎకరాల భూమిని ఆ గ్రామ ప్రజలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆయన తెలిపారు. పొజిషన్ లో ఉన్న వారికే పట్టాలు మంజూరు చేయాలని, ఆన్లైన్లోకి పొజిషన్ లో ఉన్న వారి పేర్లు ఎక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ నెల జగ్గంపేట, కాకినాడ, రాజమండ్రి, రంపచోడవరం లలో జరిగే అమరవీరుల సంస్మరణ సభలను కార్మికులు ,కర్షకులు, రైతు కూలీలు, విద్యార్థి మేధావులు పాల్గొని జయప్రదం చేస్తారని ఆయన పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచే అంజిబాబు, పి డి ఎస్ యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం నాయకులు కే, రామలింగేశ్వరరావు ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ దొక్కులూరి సంగీత, గ్రామ నాయకులు జి.బాబు, పెద్ద, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## 8న జిల్లా సమీక్ష కమిటీ సమావేశం

### కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



అమలాపురం, ప్రజాభూమి ప్రతినిధి.

నవంబర్ 8 న శనివారం జిల్లా సమీక్ష కమిటీ సమావేశం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి కింజరాపు అచ్చెన్న నాయుడు అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు.అన్ని శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికా రులుతమ తమ శాఖలకు సంబంధించిన సమాచారంతో సన్నద్ధం కావాల న్నారు.గత డి ఆర్ సి సమా వేశంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు అడిగిన ప్రశ్నలపై తీసుకున్న చర్యల నివేదికను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావం, వివిధ రంగాలలో నష్టం, వాటి అంచనాల రూప కల్పన, అభివృద్ధి,సంక్షేమం అంశాలపై పూర్తి స్థాయి సమాచారంతో సమావేశానికి సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో సూచించారు.

## మిడ్ డే మీల్స్ ను తనిఖీ చేసిన సర్పంచ్ ఎర్రంశెట్టి రామచంద్రరావు



ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి

అమలాపురం నియోజక వర్గం ఉప్పలగుప్తం మండలం మునిపల్లి కోటుగట్టు ప్రైమరీ స్కూల్లో మిడ్ డే మీల్స్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక సర్పంచ్ ఎర్రం శెట్టి రామచంద్రరావు. స్కూలు పరిసరాలను పరిశీలించి స్కూల్లో వసతుల గురించి హెడ్మాస్టర్ నూకల గురు ప్రసాద్ ను వివరాలు అడిగి తెలుసుకొని గురు ప్రసాద్ టీచర్ శిరీష ను అభినందించారు

## శ్రీ లక్ష్మీనరసింహస్వామికి 1,00,116 రూపాయలు విరాళం



సఖినేటిపల్లి, ప్రజాభూమి ప్రతినిధి.

అంతర్వేది గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో నిర్వహించే నిత్యన్నదాన ట్రస్టుకు కడియం మండలం బుర్రిలంక వాస్తవ్యులు కొత్తపల్లి రామకృష్ణ 1,00,116 రూపాయలు విరాళంగా గురువారం అసిస్టెంట్ కమిషనర్కు అందించారు. వీరికి స్వామివారి దర్శనానంతరం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎం కె టి ఎన్ ప్రసాద్ స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదం అందజేశారు.

## చెక్ పోస్ట్ లను పరిశీలించిన వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ పరమటి చిట్టిబాబు




ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

అమలాపురం నియోజక వర్గంలోని భట్నవిల్లి మరియు నడిపూడి చెక్ పోస్టులను పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమట చిట్టిబాబు.వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మోహన్ రావుతో కలిసి గురువారం చెక్ పోస్ట్ లను తనిఖీ చేసిన వైస్ చైర్మన్ రోజువారీ వివిధ రకాల కొబ్బరి వరి, రొయ్య పన్ను వసూలుపై ఆరా చెక్ పోస్టులు వద్ద విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అన్న విషయాలపై ఆరా తీయడంతో పాటు రశీదులు తనిఖీ ప్రభుత్వానికి చెక్ పోస్టులు ద్వారా వచ్చే ఆదాయం పక్కదారి పట్టకుండా చూడాలని చెక్ పోస్ట్ సెక్యూరిటీ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు .

## కోటి సంతకాలు సేకరణ

యు. కొత్తపల్లి ప్రజా భూమి

మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ నిరసిస్తూ గురువారం కొండవరం, ఇసుకపల్లి పలు గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ చేపట్టారు వైసిపి పిఠాపురం ఇన్చార్జ్ వంగా గీత ఆదేశాలతో గ్రామాల కమిటీ అధ్యక్షులు సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు మండల వైసీపీ అధ్యక్షుడు కానాల సుదర్శన్ తెలిపారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే పేద వర్గల విద్యార్థులు ఉన్నత స్థాయి చేరుకునే అవకాశం కోల్పోతారని ప్రైవేటీకరణ రద్దు అయ్యేవరకు గ్రామస్థాయి నుంచి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి వీరభద్రరావు, గాది గంగ బాబు, పెనుమల్లు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎరకం దివాకర్ రెడ్డి, సన్నిపోయిన ఎలీషా, గుర్రాల తాతా రావు, కూత నాగిరెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

శుక్రవారం 07 నవంబర్ 2025


# అనంత జిల్లాలో అన్నీ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి..!

## - వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు (గుత్తి):

అనంతపురం జిల్లాలో అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని వైసిపి ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు వై. రాజశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం వ్యవసాయ శాఖ గుత్తి ఏ డి ఏ వెంకటరాముడుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. ప్రభుత్వం ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించకపోవడం విచారకరం అన్నారు. రాయలసీమ పై వివక్ష చూపితే వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతపురం జిల్లాలో ఇప్పటికే పంటలు పండక రైతులు కుదేలయ్యారన్నారు.సరైన వర్షాలు లేక పంటలు ఇంతవరకు వెయ్యలేదు.. ఆర కొర పదునులో వేసిన పంటలు మొలకెత్తక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి ఇరవైవేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ సంవత్సరం కూడా పంటలు వేయాలన్నా రైతుల చేతిలో చిల్లిగవ్వ లేదు.. కనీసం ఎకరాకు పదివేలు పంట సహాయం చేయాలన్నారు. ఒక్క పంటకు గిట్టుబాటుధర లేదు..పండ్ల, కాయగూరల తోటల రైతుల గిట్టుబాటు ధరలు లేక తీవ్ర నష్టాల పాలవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు.కొన్ని మండలాల్లో అధిక వర్షపాతం కొన్ని మండలాల్లో అత్యల్ప వర్షపాతం నమోదయ్యింది. రైతులను ఆదుకుంటే మనుగడ సాధ్యమవుతుంది. లేకుంటే వ్యవసాయం చేయడం కష్టతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ప్రచార కమిటీ మండల అధ్యక్షుడు దేవేంద్ర, వైసిపి సోషల్ మీడియా మండల అధ్యక్షుడు గాదిలింగ, ఉపాధ్యక్షుడు అనుష్ రెడ్డి, నాయకులు సుభాష్ రెడ్డి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# బస్సుప్రమాదాలునివారించండి - ప్రజల ప్రాణాలు కాపాడండి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి పెద్దయ్య



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలో బస్సు ప్రమాదాలను నియంత్రించి ప్రజల ప్రాణాలను కాపాడాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దయ్య ఆవేదన వ్యక్తం చేశారు, గురువారం ఆయన మీడియాతో



మాట్లాడుతూ బుధవారం స్కూల్ పిల్లల బస్సు ప్రమాదం మరువక ముందే గురువారం కూడా విద్యార్థులతో వెళుతున్న ఆర్టీసీ బస్సు పుట్లూరు మండలం తక్కల్లపల్లి దగ్గర రివర్స్ తీసుకుంటుండగా డ్రైవర్ గమనించకపోవడంతో గుంతలోకి దిగిందని, ఎవరికి ఎలాంటి అపాయము జరగలేదన్నారు.విద్యార్థులు భయాందోళనకు గురయ్యారని, స్థానిక ప్రజలు ట్రాక్టర్ల సహాయంతో బస్సును బయటకు తీశారని ఆయన తెలిపారు. డ్రైవర్లు అప్రమత్తంగా, బస్సులు నడపాలని, నిర్లక్ష్యం విడనాడాలన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ముందు అప్రమత్తంగా బస్సులు నడపాలని, ఉదయం సాయంకాలం విద్యార్థుల కనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. గురువారం ఉదయం కూడా బస్సు ప్రమాదం జరిగిందని, తక్షణమే ప్రమాదాలను నియంత్రించి ప్రజల సౌకర్యార్థం బస్సులను పెంచి నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలసహాయ కార్యదర్శి బాలు, పెద్దన్న, నారాయణ,వెంకటస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ చేయాలని వక్తలు పేర్కొన్నారు. సప్తగిరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరంలో భాగంగా గురువారం కొల్లకుంట ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఇంటింటా ఒక చెట్టు నాటితే ఊరంతా ఒక వనం లాగా మారుతుందని, ప్రతి ఒక్కరూ ఒక చెట్టును నాటి సంరక్షించాలని సూచించారు.సప్తగిరి కళాశాలల ఏవో గంగిరెడ్డి మాట్లాడుతూ, ప్రత్యేక సందర్భాల్లో పుట్టిన రోజు లాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ఒక చెట్టును నాటి సంరక్షించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ఉద్యమ కమిటీ సభ్యుడైన కొట్నూరు భాస్కర్ రెడ్డి చెట్లు నాటడం వల్ల వాతావరణ కాలుష్యం తగ్గి వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ప్రతి ఒక్కరూ చెట్లను సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ పిఓ ఎస్.పార్థసారథి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి అర్హత ఉన్న పౌరుడు ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలి






ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, ఆంధ్ర ప్రదేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ (ఎస్ ఐ ఆర్-2025) కార్యక్రమం నిర్వహించబోతున్నదని, ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని ప్రతి అర్హత ఉన్న పౌరుడు ఓటర్ల జాబితాలో నమోదు కావడం, అనర్హులు తొలగింపు చేయటం, జాబితా పారదర్శకంగా ఉండటం లక్ష్యంగా చేపట్టడం జరుగుతుందని ఆం.ప్ర రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ పలు మార్గదర్శకాలను వర్చువల్ విధానంలో జిల్లా ఎన్నికల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతపురం జిల్లా ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ జిల్లా రెవెన్యూ అధికారి మలోలా, ఎన్నికల సెక్షన్ సిబ్బంది సంబంధిత అధికారులతో కలిసి వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# లేపాక్షిలో రన్ ఫర్ యూనిటీ ర్యాలీ



ప్రజా భూమి,లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ ఐ నరేంద్ర నేతృత్వంలో గురువారం రన్ ఫర్ యూనిటీ ర్యాలీ జరిగింది. ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి నంది విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించేందుకే సమైక్యతా ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. కుల మతాలకు అతీతంగా, అన్ని కులాలు, మతాలు ఒకటే అని చాటి చెప్పేందుకే ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పోలీసులతోపాటు గ్రామ యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకోండి.. ఎక్సైజ్ సీఐ చంద్రమణి



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని బత్తలపల్లి మండలంలోని జి ఎస్ ఐ నెంబర్ ఎస్ ఎస్/ఏ 4 షాపుకు, మండలంలోని జి ఎస్ ఐ నెంబర్ ఎస్ ఎస్/18 ఏ 4 మద్యం షాపులకు దరఖాస్తులు చేసుకోవాలని ధర్మవరం ఎక్సైజ్ చంద్రమణి తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. దరఖాస్తు రుసుము కింద రూ.2 లక్షల డిడి తీసి ఆధార్ కార్డు జత చేసి ధర్మవరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈనెల 10వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లో గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు.. ఈనెల 12వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో లక్కీ డ్రా తీయడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బీసీ వసతి గృహ సమస్యలు పరిష్కరించాలి

### -మెనూ మేరకు భోజనం అందించాలి -రెవెన్యూ కార్యాలయం ముందు పిడిఎస్ యూ ధర్నా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. బీసీ బాలుర వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గురువారం రెవెన్యూ కార్యాలయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ బాలుర కళాశాల హాస్టల్ కు ఇన్చార్జ్ వార్డెన్ ఉండడంతో సమస్యలు ఏమాత్రం పరిష్కారం కావడం లేదన్నారు. వెంటనే రెగ్యులర్ వార్డెన్ ను నియమించాలని కోరారు. ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహంలో దాదాపుగా 50 మంది విద్యార్థులు ఉన్నారని, వీరికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, దాంతోపాటు ఈ హాస్టల్లో గదులు సరిగా లేకపోవడం వల్ల వర్షాలు వస్తే ఎప్పుడూ కూలిపోతుందోనని భయాందోళనలో ఉన్నారన్నారు. గదులకు సరైన తలుపులు, కిటికీలు కూడా లేవని, దీని కారణంగా విద్యార్థులకు రక్షణ లేదన్నారు. గదుల కిటికీలకు దోమ తెరలు లేకపోవడం వల్ల విపరీతమైన దోమలు రావడం, విద్యార్థులకు కుట్టడం వల్ల అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నూతన మరుగుదొడ్ల ఏర్పాటుకు రూ.6 లక్షలకు పైగా నిధులు మంజూరైన కనీసం వాటికి సున్నం కూడా కొట్టకుండా వదిలేశారన్నారు. వార్డెన్ ఇంచార్జ్ వార్డెన్ గా ఉండడం వల్ల ఈ హాస్టల్ లో ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. హాస్టల్ కు రెగ్యులర్ వార్డెన్ ను నియమించాలని, ఖాళీగా ఉన్న హాస్టల్ వార్డెన్ పోస్టులను కూడా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజుల క్రితం ఈ హాస్టల్లో ఉన్న సమస్యలను బీసీ ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా సమస్యలను తెలియజేసినా ఎలాంటి ప్రయోజనం లేకపోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని విద్యార్థి సంఘంగా డిమాండ్ చేశారు.లేనిపక్షంలో విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ మిరప రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు నందీష్, నాగేంద్ర, భగత్, దిలీప్, అభి, నరసింహ, అజయ్, కిరణ్, రఘు, వీర, ప్రవీణ్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో విజేతలకు ఎంపీ అంబికా అభినందనలు



ప్రజాభూమి, అనంతపురము

తైక్వాండో పతకాల విజేతలను అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అభినందించారు. గురువారం అనంతపురంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు అభినందనలు తెలిపారు. ఇటీవల రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన రాష్ట్ర తైక్వాండో పోటీలలో అండర్-14, అండర్-17' అండర్-19 ఏజ్ గ్రూప్ కేటగిరీల్లో జిల్లాకు చెందిన క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభ, పాటవాలను కనపరచి పలు పతకాలు సాధించారు. వీరందరినీ అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీ నారాయణ తన ఛాంబర్లో అభినందించి జాతీయ స్థాయిలో కూడా పతకాలు సాధించి, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని క్రీడకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, శిక్షకులు శాంతరాజ్, రామాంజి, తులసి, రాజేష్, శ్రీకాంత్, యోగానంద, అంజుమ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణుల్లో సామాజిక చైతన్యం తీసుకురావాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను వివిధ అంశాలపై చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత యువతపై ఉందని బాల యేసు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జియావుల్లా ఖాన్ సూచించారు. గురువారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని ఊడుగులపల్లిలో బాల యేసు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్- 1 ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వారం రోజులపాటు నిర్వహించే ఈ శిబిరంలో వివిధ అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, మూఢనమ్మకాలు వంటి అంశాలపై ప్రజలకు వివరించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యాన్ని సాధించడానికి సేవలతో పాటు పల్లె ప్రజలకు విద్య, ఆరోగ్యం గురించి అవగాహన కలిగించే మార్గం ఎన్ ఎస్ ఎస్ ద్వారా సాధ్యమని తెలిపారు. ప్రముఖ సంగీత గాయకులు, నంది అవార్డు గ్రహీత ఆదిమూలం సూర్య నారాయణ పాడిన సామాజిక చైతన్య పాటలు అందరిని అకట్టుకున్నాయి. విద్యార్థులు చదువుతో పాటు సంస్కారాన్ని, క్రమశిక్షణను నేర్చుకుని, తల్లిదండ్రులకు ఆనందాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గిరీష్, అంగన్వాడి టీచర్ సునంద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అశ్వర్థ నారాయణ, అధ్యాపకులు షాషావలి విద్యార్థులు పాల్గొన్నారు.



# సామాజిక బాధ్యత తో మెలగాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

నేటితరం యువత, విద్యార్థులు సామాజిక బాధ్యతతో మెలగాలని వక్తలు పేర్కొన్నారు. పట్టణంలోని యస్.డి.జి.యస్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పూలకుంటలో గురువారం ప్రత్యేక ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభించారు. కళాశాల కమిటీ కార్యదర్శి బైసాని రాంప్రసాద్, కమిటీ సభ్యులు రమేష్ బాబు, ప్రిన్సిపాళ్లు జె.యస్.వి. ప్రసాద్, డాక్టర్ ఏ.నాగేంద్ర కుమార్, జిల్లా పరిషత్ స్కూల్ ఇన్చార్జ్ బి. చంద్రశేఖర్,యస్ యస్ పీవో బి. రాజన్న, యన్.సి.సి లెఫ్ట్ నెంట్ ఫణీంద్ర, ఫిజికల్ డైరెక్టర్ హేమంత్ కుమార్ పాల్గొన్నారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ, చదువుతోపాటు సామాజిక బాధ్యత, సేవా బాధ్యతలను తెలుసుకోవడానికి, ప్రజా జీవన విధానాన్ని తెలుసుకోవడానికి ఇలాంటి శిబిరాలు ఎంత దోహదంచేస్తాయన్నారు. ప్రతి విద్యార్థిఉన్నత స్థానానికిపోవాలంటే విద్యార్థి దశ నుండి సేవా దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువులు, దేశాన్ని ప్రేమిస్తూ మంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని తెలిపారు. ఏదో ఒక రకంగా ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

### వైకాపా సమన్వయకర్త దీపికా వేణురెడ్డి




ప్రజాభూమి, హిందూపురం టౌన్

అధికారంలోకి వచ్చేందుకు ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని నియో జకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి విమర్శించారు. హిందూపురం పట్టణంలోని 27వ వార్డు అంబేద్కర్ నగర్ లో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాలతో కూటమి మెడలు వంచుతామని తెలిపారు. గతంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలకు పునాది రాళ్లు వేయగా అందులో ఐదు మెడికల్ ప్రారంభమ య్యాయన్నారు. పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే చంద్రబాబు ధ్యేయంగా పెట్టుకున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వ మెడలు వంచేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పీపీపీ విధానం రద్దుకు కోటి సంతకాల సేకరణ కార్యాచరణ చేపట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సంక్షేమ పనులు అంతంత మాత్రమేనని, కూటమిని కూకటి వేళ్లతో పీకేందుకు రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా ఉందన్నారు. 2029లో వైఎస్సార్సీపీ కార్యకర్తల పాలన ప్రారంభం కాబోతోందని, జగన్ 2.0 కి రథసారథులు కార్యకర్తలే అన్నారు. అనంతరం వార్డులలో కమిటీలను ఏర్పాటు చేసి, రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా దీపికాను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు మడకశిర మున్సిపల్ చైర్మన్ జయరాజు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా మాజీ సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజశేఖర్, రాజు స్థానిక వార్డు ఇన్చార్జిలు అంబేద్కర్ నగర్ నవీన్, నరసింహులు, వార్డు కమిటి అధ్యక్షులు నారాయణ, వార్డు కమిటీ సభ్యులు వినయ్, కిరణ్ , శ్రీకాంత్ ,రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అమానుల్లా, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మోహన్, 7వ వార్డు ఇన్చార్జ్ అయూబ్ బేగ్, నాయకులు శ్రీరాములు, చందు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటి సంతకాల కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం మార్క్రాపురం గ్రామంలో. దమ్మనపల్లి. కొర్రపాటి పల్లి. గ్రామ పంచాయతీలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు కోటి సంతకాల కార్యక్రమానికి విచ్చేసి జగనన్న పిలుపుమేరకు సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది ఈ ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మరియు స్థానిక జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు చేను రాజశేఖర్ స్థానిక ఎంపీటీసీ వెంకటేశ్వర్లు. సీతారాం రెడ్డి. ముని రెడ్డి. కృష్ణారెడ్డి. ఎల్ ఓబయ్య. డాక్టర్ బాబు. ఆంథోనీ. శివయ్య. పిరయ్య. ప్రసాద్. బాలుడు. వెంకటసుబ్బారెడ్డి. ఇంకా వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీని తీసుకువచ్చి సామాన్య ప్రజలకు సూపర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యం అందే విధంగా చేయడం జరిగిందని ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో మంజూరు చేసి అందులో ఐదు మెడికల్ కళాశాలలో ప్రారంభించడం జరిగిందని మరో రెండు మెడికల్ కళాశాలలో నిర్మాణాలు పూర్తి చేసి ఎలక్షన్ కోడ్ వల్ల ప్రారంభించలేకపోయారని మిగతా మెడికల్ కళాశాలలో వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని చంద్రబాబు వచ్చిన తర్వాత 17 మెడికల్ కళాశాలలో తన అన్యులకు అప్పనంగా అందించేదానికి చేస్తున్నారని కావున ప్రజలందరూ భవిష్యత్తులో మన పిల్లలు డాక్టర్ చదువుకునే దానికి డబ్బులు ఉన్నవాళ్లే చదివే పరిస్థితి వస్తుందని కావున ఈ ప్రజా ఉద్యమాన్ని కోటి సంతకాల విజయవంతం చేయాలని కోటి సంతకాలు అయిన తర్వాత రాష్ట్ర గవర్నర్ కి వైయస్సార్ పార్టీ తరఫున తమ నిరసన గలాన్ని వినిపించడం జరుగుతుందని నాగార్జున రెడ్డి తెలిపారు.

# సాయినాధునికి విశేష పూజలు - ఆలయ ప్రాంగణం దీపాలంకరణ

## ఆలయ అభివృద్ధికి సహకరించండి - ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు మొట్టమొద టగా కొలువైయున్న షిరిడి సాయిబాబా ఆలయం లో కార్తీకమాసం గురువారం షిరిడి సాయినాధుని కి విశేష పూజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణం దీపాలంకరణలతో మొ క్కులు చెల్లించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో ఉభయదారులచే తెల్లవారుజామున నుండి షిరిడి సాయినాధునికి కాకడ హారతి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, తదితర పూజ కైంకర్యాల అనంతరం షిరిడి సాయినాధుడు ప్రత్యేక అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ,ఈ కార్తీకమాసంలో ప్రతిరోజ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని



ఉదయము సాయంకాలము దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు అందుకుంటున్నారని, అన్నదాన కార్యక్రమాలకు భక్తులు ఎవరైనా వస్తు రూపమైన ధన రూపేనా సహాయం చేయదలచిన వారు ఆలయంలో సంప్రదించవలెనని తెలిపారు.

**ఆలయ అభివృద్ధికి సహకరించండి :** ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగం గా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందు కు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసా దాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి ప్రజల గుండె చప్పుడే కోటి సంతకాలు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపి తీరుతాం

## వాడ వాడలా కోటి సంతకాలు యజ్ఞంలా జరుగుతున్నాయి : వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని రోటరీ పురంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బలిజ సంఘఅధ్యక్షుడు గురు ప్రసాద్, కొమెర హరినాథ్, నరేష్, వైకాపా నాయకుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పులివెందుల పట్టణ వైకాపా అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, మాజీ చైర్మన్ చిన్నప్ప,లు హాజరై వార్డు ప్రజలతో సంతకాలు చేయించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజా ఉద్యమం కోసం కోటి సంతకాల సేకరణకు కార్యకరణ చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్ర మంలో ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేయడం జరుగుతుందని వారన్నారు.కూటమి ప్రభుత్వం అరాచక పాలన, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేస్తున్నారన్నారు.నవంబర్ 11 వతేదీ నిర్వహించబోయే ప్రజా ఉద్యమం ర్యాలీలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింప చేయాలి



ప్రజాభూమి,పులివెందుల

ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరింప చేయాలి అని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ యస్ వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రకృతి వ్యవసాయ విభాగం లో కొత్త గా సెలెక్ట్ అయిన టి ఐసీఆర్పీ లకు పులివెందుల పట్టణంలోని ఐ వి ఆర్ సి ఎల్ లోని వ్యవసాయ కళాశాలలో 5 రోజుల శిక్షణ నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ శిక్షణ కు డిపియం ప్రవీణ్ కుమార్ హాజరయ్యాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం గురించి విధుల గురించి తెలియజేసి, ఈ శిక్షణ లో భాగంగా ఘన, ద్రవ జీవామృతం , ద్రావణాలు, మోడల్స్ ట్రై ని ఐసీఆర్ పి లకు ఎలా చేయాలన్న ది డెమో చూపించారు.అన్ని విషయాలు తెలుసు కొని గ్రామాలలో చెప్పాలి అని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయంలో మంచి ఆరోగ్యం, ఆదా యం, దిగుబడి, ఉంటుంది. కొత్తగా సెలెక్ట్ అయిన కార్యకర్తలు బాగా నేర్చుకొని, సొంతంగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, ఇతర రైతులతో మోడల్స్ చేయించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీం సభ్యులు సురేష్ , ఉష , మనోజ్ , ట్రైనింగ్ ట్రైనర్స్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్దిమడుగు జలాశయ భూముల పరిశీలన

ప్రజాభూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం,మండల పరిధిలోని ఉద్దిమడుగు జలాశయ పరిధిలో ముంపు ప్రాంతాల భూములను అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు మాట్లాడుతూ, మందపల్లి గ్రామంలోని పాత కట్టడాలు, జలాశయం ముంపుకు గురయ్యే పరిహారం పొందని పట్టా భూములను మొదటి విడతగా పరిశీలించినట్లు తెలిపారు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నామని ఆయన పేర్కొన్నారు. పరిహారం పొందని పట్టా భూముల పరిశీలన అనంతరం అసైన్ భూములను కూడా పరిశీలించే కార్యక్రమం చేపడతామని వివరించారు ముంపుకు గురయ్యే భూముల మొత్తం ఎకరాలు, భూస్వాముల వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో విఆర్ఓ హరికృష్ణ, గ్రామ సర్వేయర్‌తో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలి

## మాజీ ముఖ్యమంత్రి కి వివాహ పత్రికను అందజేసిన వైకాపా నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో గురువారం 23 వ వార్డ్ ఇన్చార్జి కొంగనపల్లి మురళీమోహ న్ (బండల మురళి) మాజీ కౌన్సిలర్ కొంగనపల్లి కొండలరావు, పులివెందుల పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి,వైకాపా నాయకులు కడియాల లక్ష్మీనారాయ ణ, హరి,లు కలిసి కొంగనపల్లె మురళీమోహన్ కుమారుడు డాక్టర్ సాయి కిరణ్, డాక్టరువినీతల వివాహ వేడుకలు ఈనెల 26వ తేదీన జరగనున్న నేపథ్యంలో వివాహ వేడుకలకు తప్పకుండా హాజరుకావాలని శుభలేఖ అందజేసి ఆహ్వానించారు. ఇందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వివాహ వేడుకలకు తప్పకుండా హాజరవుతానని వారికి తెలిపారు.

# మండల అభివృద్ధికి నిధులు కేటాయించండి

## - మంత్రి లోకేష్ కు విన్నపం- మండల కన్వీనర్ రాముముని రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, మంత్రి లోకేష్ నీ కోరారు. విజయవాడలో మంత్రి లోకేష్ ని కలిసి మండలానికి సంబంధిత అంశాలను దృష్టికి తీసుకెళ్లారు. వేంపల్లెలో రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. అలాగే రోడ్డు విస్తరణ పనులు కూడా నత్తనడకన సాగుతున్న నైపధ్యంలో వ్యాపారులకు ఇబ్బందిగా మారిందన్నారు. ఆ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జిఎన్ఎస్ఎస్ ద్వారా పాపాగ్ని నదికి నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని, దీంతో రైతులు, ప్రజలకు ప్రయోజకరం ఉంటుందన్నారు. నిరుద్యోగ సమస్య తీర్చేందుకు తమ ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గ ఇంఛార్జి బిటెక్ రవి సారధ్యంలో టిడిపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యకర్తల సంక్షేమంపై పార్టీ తరుపున దృష్టి సారించాలని కోరారు. వీటన్నింటినీ త్వరలోనే చర్యలు చేపడుతామని, ఎల్లవేళలా పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారన్నారు.

# నిరుద్యోగ భృతి ఎక్కడ ?

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు అన్వర్ సూటి ప్రశ్న?..

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న వారు ఇచ్చిన హామీలను విస్మరించి సామాజిక పెన్షన్లు మాత్రమే ప్రతినెలా చూపిస్తూ సొంత డబ్బా కొట్టుకుంటూ నిరుద్యోగులను గాలికి వదిలేసిన వైనం శోచనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి సభ్యులు పోరుమామిళ్ల మండల అధ్యక్షులు అన్వర్ ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చేందుకు చెల్లుబాటు కానీ అనేక హామీలను ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ భృతి, మహిళలకు ప్రతినెల 1500 రూపాయలు ఆర్థిక భరోసా, 50 సంవత్సరాలకె ఓబీసీలకు పెన్షన్ లాంటి అనేక సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి సామాజిక పెన్షన్లను మాత్రమే ప్రతినెలా చూపిస్తూ సొంత డబ్బా కొట్టుకుంటూ ఆనందపడుతున్న కూటమి ప్రభుత్వానికి ఇవన్నీ కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు? గత పాలకుల వైఫల్యాలను చూపిస్తూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అదే వైఫల్యాలను చేస్తూ ఏ విధంగా రేపు స్థానిక సంస్థల ఎన్నికలకు ముందుకు వెళతారని ఆయన ప్రశ్నించారు. రేపు స్థానిక సంస్థల్లో కచ్చితంగా ప్రజలు మీకు గుణపాఠం చెబుతారని ఇప్పుడైనా మీరు చెప్పిన ప్రతి హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయన డిమాండ్ చేశారు.

# పోరుమామిళ్ల శ్రీ వైష్ణవి మీడియం పాఠశాల విద్యార్థి జిల్లాస్థాయి క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ

## అభినందించిన యాజమాన్యం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు పాఠశాలకు చెందిన పి.వెంకట రమణ రెడ్డి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో భాగంగా నిర్వహించిన అండర్ - 14 విభాగంలో 200మీ,600మీ లలో ద్వితీయ స్థానంలో నిలిచారు రాష్ట్ర స్థాయి క్రీడలకు తమ విద్యార్థి ఎంపిక అవ్వడం గర్వకారణం అని పాఠశాల కరెస్పాండెంట్ డా.ఆర్ .వి.రామకృష్ణ తెలిపారు. అదే విధంగా విద్యార్థులు తరగతి గదిలో మాత్రమే కాకుండా క్రీడా రంగంలో కూడా తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు యాజమాన్యం ఎల్లప్పుడూ ఆకాంక్షిస్తూ ఉంటుందని ఆయన తెలిపారు.పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి కళ్యాణి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి క్రీడలలో కూడా మరింత ఉత్సాహంతో తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రేరేపించారు.

# కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

## - కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవ చ్చని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి వెల్లడించా రు. గురువారం ఆ పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థిని బొమ్మిరెడ్డి అర్చనా రెడ్డిని సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధ్యార్థిని తమ పాఠశాలలో 2015 విద్యా సంవత్సరం పదోతరగతి పూర్తి చేసిందని, తన విద్యా ప్రస్థానంలో నిరంతర కృషి, క్రమశిక్షణతో చార్టర్డ్ అకౌంట్(సీఏ) సాధించడం పట్ల పాఠశాలకు గర్వకారణమన్నారు. విధ్యార్థిని అర్చనా రెడ్డి కృషి, క్రమశిక్షణ.. ప్రతి విద్యార్థికి ఆదర్శమన్నారు. అలాగే విధ్యార్థిని తల్లిదండ్రులు బి.రాఘవరెడ్డి, బి.అరుణ లు మాట్లాడుతూ తమ కుమార్తె సాధించిన విజయం ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ విజయానికి పాఠశాల బోధన, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే కారణమన్నారు. విధ్యార్థిని సాధించిన విజయం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి, అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# స్వదేశీ విధానంతో వికసిత భారత్ సాధ్యం

## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె

స్వదేశీ విధానంతో వికసిత భారత్ సాధ్యమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. గురువారం ఆత్మ నిర్భర భారత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం ద్వారా స్థానిక మెయిన్ బజార్ లోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ నినాదం కాదు, మన జీవన విధానం కావాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత సైన్యం సరిహద్దులు దాటి స్వదేశీ పరిజ్ఞానంతో దేశాన్ని కాపాడడం, శత్రువులను కోలుకోలేని విధంగా దెబ్బతీసిందన్నారు. స్వదేశీ మంత్రంతో భారత ఆర్థిక వ్యవస్థను పటిష్ట పరిచి బలమైన ఆర్థిక శక్తిగా నిర్మాణం చేయాలన్నారు. స్వదేశీ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సాహించాలని, దీంతో నూతన పరిశ్రమలు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించుకోవచ్చన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, శ్రీ లక్ష్మి వృషబాచలేశ్వర స్వామి ఆలయ పాలకమండలి సభ్యుడు దేవస్థానం సునీల్, చంటి, సురేష్, కృష్ణ, రామాంజీ తదితరులు పాల్గొన్నారు.



# ఆకుతోటదిబ్బ నివాస గృహాల్లోకి మురుగు నీరు

- కాలువలో నీరు ప్రవహించక ఇళ్లలోకి ప్రవహిస్తోన్న చెత్తచెదారాలు, విషపురుగులు
- కోటలోని ఆకుతోటదిబ్బ ప్రాంతంలో కాలువల్లో ప్రవహించని మురుగు నీరు
- వర్షమొచ్చిన ప్రతిసారి ఇళ్లల్లోకి ఒకటిన్నర అడుగు మేర మురుగు నీరు
- మురుగు నీటిని బక్కెట్లు, గిన్నెలతో తోడి బయటకు పారేయాల్సిన పరిస్థితి
- కోట పంచాయతీ అధికారులు, పాలకులు స్పందించి సమస్యను పరిష్కరించాలని వేడుకోలు

ప్రజాభూమి ప్రతినిధి – కోట

చిన్నపాటి వర్షానికే నివాస గృహాల్లోకి డ్రైనేజీ కాలువలోని మురుగు నీరు చేరిపోతుండడంతో కోట పంచాయతీ పరిధిలోని ఆకుతోట దిబ్బ మొదటి వీధి నివాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సిమెంట్ రోడ్డుకు అనుసంధానంగా కాలువలు ఉన్నా మురుగు నీరు సక్రమంగా ప్రవహించక బయటకు వెళ్లే దారి లేక ఇళ్లల్లోకి జొరబడుతున్నాయి. ఆకుతోట దిబ్బ ప్రాంతానికి చెందిన షేక్ ఖాదర్ మొహిద్దీన్, ప్యారీజాన్‌ల ఇళ్ళు చాలా లోతట్టు ప్రాంతంలో ఉండడంతో వర్ష మొచ్చిన ప్రతి సారి ఇళ్లల్లోకి ఒకటిన్నర అడుగు మేర కాలువ నీరు, వర్షపు నీరు ఒక్కటై నేరుగా చేరిపోతోంది. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త చెదారాలు, బురద నీరు, విషపురుగులు కూడా లోనికి ప్రవహిస్తాయి. వర్షాకాలమొస్తే రోజూ నరకమే. రోజుల తరబడి ఇంటిలోనే నీరు నిల్వ ఉంటుంది. మురుగు నీటితోనే సావాసం చేయాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. ఇంటిలోకి చేరిన మురుగు నీటిని ఇంటిలోనుండి బక్కెట్లు, గిన్నెలతో తోడి బయటకు పారేయాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఇల్లంతా బురద పేరుకుపోతుంది. రోజూ రాత్రయితే దోమల బెడద, దుర్గంధం వెదజల్లుతుంటుంది. తరచూ రోగాల బారిన పడుతున్నారు. ఏం చేయాలో దిక్కు తోచక గత్యంతరం లేని పరిస్థితుల్లో ఆ మురుగు నీటిలోనే తిరుగుతూ కాలం వెల్లబుచ్చుతున్నారు. డ్రైనేజీ కాలువలో నీరు ప్రవహించడంలో



ఏర్పడుతున్న అడ్డంకుల వల్ల ఈ దుర్భర పరిస్థితి నెలకొందని స్థానికులు పేర్కొంటున్నారు. కోట పంచాయతీ అధికారులు, పాలకులు ప్రజాప్రతినిధులు, స్పందించి సమస్యను సత్వరమే పరిష్కరించాలని వారు ప్రాధేయపడుతున్నారు...

## ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలి అన్నదే ప్రభుత్వ లక్ష్యం



ప్రజాభూమిప్రతినిది–యర్రావారిపాలెం

యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లిపంచాయతీలో ఏ ఎన్ ఎమ్ లావణ్య, ఆశవర్కర్ లు సచివాలయపరిధి లో ఉన్న వైద్యసేవలు నిత్యం ప్రజలకు అందిస్తున్నారు. వర్షాకాలం కావడం తో సీజనల్ వ్యాధులు, విషజ్వరాల ఎక్కువ గా ప్రభలే అవకాశం ఉంటుంది. ప్రజలు కాచిన నీటినే త్రాగాలని, జ్వరాలు వస్తే తమ సచివాలయ పరిధిలో సదుపాయం ఉన్నంతవరకు వైద్యం అందిస్తామని తెలిపారు.అలాగే ప్రతి నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ అనారోగ్యం తో ఉన్నవారికి ఉచిత మందుల పంపిణి చేస్తున్నారు. ప్రజలందరూ ఆరోగ్యం గా ఉండాలి అన్నదే ప్రభుత్వ లక్ష్యం అని లావణ్య తెలిపారు. స్థానికనాయకులు, ప్రజలు సైతం నిత్యం ప్రజల్లో ఉండటం సంతోషంగా ఉందని తెలిపారు.అందరు కూడా ఏ ఎన్ ఎమ్ లావణ్య లాగా ప్రభుత్వం అందించే వైద్యసేవలు బాధ్యత గా ప్రజలు కు చేరితే ప్రజలు ఆరోగ్యం గా ఉంటారు,చిన్న చిన్న జబ్బుల కు లక్షలకు లక్షలు పెట్టి ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్ళాల్సిన పని ఉండదు.

## సత్యమేవ జయతే యూట్యూబ్ ఛానల్ బ్రోచర్ ఆవిష్కరించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి టౌన్

తిరుపతిలో నూతనంగా ప్రారంభమవుతున్న సత్యమేవ జయతే యూట్యూబ్ ఛానల్ బ్రోచర్‌ను తుడా చైర్మన్, తితిదే ఎక్స్‌అఫిషియో మెంబర్ డాలర్స్‌దివాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..యువత తమ సృజనాత్మకతను ప్రపంచానికి చూపించడానికి యూట్యూబ్ ఒక శక్తివంతమైన వేదికగా నిలుస్తోంది. సామాజిక సమస్యల పై అవగాహన పెంపుతో పాటు, ఎన్నికలు, రాజకీయాలు మరియు దేశాభివృద్ధి వంటి అంశాల పై చైతన్యం సృష్టించడంలో ఇలాంటి వేదికలు కీలకంగా మారుతున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యమేవ జయతే యూట్యూబ్ ఛానల్ స్థాపకులు శ్యామ్, ధనంజయ, పవన్ పాల్గొన్నారు...

## బి.ఎన్.కండ్రిగ వ్యవసాయ మార్కెట్ కమిటీలో నూతన చైర్మన్ బాధ్యతలు స్వీకారం

### - కమిటీ సభ్యులతో పరిచయ కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి

– బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్.కండ్రిగ మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన చైర్మన్‌గా ఎం.జ్యోతి సుధాకర్ నాయుడు, బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ మాట్లాడుతూ..రైతుల సంక్షేమం కోసం మార్కెట్ వ్యవస్థను మరింత పారదర్శకంగా..సాంకేతికంగా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. రైతులకు న్యాయమైన ధరలు, సమయానికి సౌకర్యాలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కే.భాస్కర్ నాయుడు, కమిటీ సభ్యులు, ఎం.శ్యా మలమ్మ, జి.మాధవి, జి.ఆదెమ్మ, ఆర్ వెంకటరత్నం, పి.శ్రీనివాసులు, ఆర్ రమేష్ బాబు, సి.రమణమ్మ, ఎన్ రమేష్ బాబు, యు.థామస్, బి మునికృష్ణ, ఎం.నీరజ, ఈ నాగరాజు, సి.సురేష్, ఎన్.బాబు, వ్యవసాయ అధికారులు ప్రజలు పాల్గొన్నారు...

## కుప్పిరెడ్డి నాదముని రెడ్డి మృతికి మోహిత్ రెడ్డి నివాళులు..!

### -కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఓదార్పు



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి

చంద్రగిరి నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి తండ్రి కుప్పిరెడ్డి నాదముని రెడ్డి గారు గత నాలుగు రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందారు. దీంతో ఆ కుటుంబంలో విషాదం నిండుకుంది. చంద్రగిరి పట్టణంలోని కుప్పి రెడ్డి నివాసంకు గురువారం చేరుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాదముని రెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. అనంతరం కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు నివాళులు అర్పించిన స్థానిక మండల పార్టీ నేతలు, కార్యకర్తలు వున్నారు.



## శ్రీ శక్తి పీఠంలో వైభవంగా శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రాపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం గురువారం శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం సిద్ధేశ్వరీ పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ కాలభైరవ స్వామి కి పంచామృత



అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హోమాలలో భాగముగా రెండవ రోజు 11,116 మాషచక్ర ములతో విద్యను, జ్ఞానమును, సిద్ధిని ప్రసాదించే శ్రీ సిద్ధ భైరవ హోమము హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. భక్తులందరికీ అందరికీ అన్న ప్రసాద వితరణ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వైసీపీ నేతలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శ



ప్రజా భూమి ప్రతినిధి, పాకాల

పాకాల మండలంకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని చంద్రగిరి నియోజక వర్గం పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పరామర్శించారు. బందార్లపల్లికి చెందిన ఎ.కుమార స్వామి రెడ్డి, పాకాల పట్టణంకు చెందిన ఎం.యోగా నంద చౌదరిలు ప్రమా



దంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటు ఉండగా వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించి త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు.ఆ ఇద్దరిని పరామర్శించిన వారిలో స్థానిక పార్టీ నేతలు కూడా వున్నారు.

## చంద్రగిరిని సమస్యల రహిత నియోజవర్గంగా తీర్చడమే ప్రథమ బాధ్యత

### - ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతిరూరల్

తిరుపతి రూరల్ మండలంలోని రఘునాథ రిసార్ట్స్‌లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం



ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, సమస్యను విన్న ఎమ్మెల్యే ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు, హౌసింగ్, పెన్షన్ వంటి సమస్యలు వస్తున్నాయి. ఆ వినతి పత్రాలను ఆయా



మండలాలకు సంబంధించిన అధికారులకు అందజేసి సమస్యలను త్వరితగతులు పరిష్కరించాలని ఆదేశిస్తానని తెలిపిన ఎమ్మెల్యే, చంద్రగిరి నియోజకవర్గంలో చాలా రెవెన్యూ సమస్యలు ఉన్నాయి. గత వైసిపి పాలనలో వైసిపి నాయకులు భూ సమస్యలను చాలానే సృష్టించారు. ఇప్పటికే వాటిలో కొన్ని సమస్యలను తీర్చగలిగాము మరికొన్ని ఆస్తి తగాదాలు, కోర్టు పరిధిలో ఉన్న సమస్యలు కోర్టు ద్వారా పరిష్కారం అవుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు ,కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసిటీని సందర్శించిన ఏపీ ఎన్నికల కమిషనర్



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ, తన భర్త, కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ మాజీ కార్యదర్శి అజయ్ ప్రకాశ్ సాహ్నీతో కలిసి గురువారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆమెకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమానికి సహకారం, ఉపాధి సృష్టి మరియు ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిలో శ్రీసిటీ కీలక పాత్రను వివరించారు. గతంలో అజయ్ సాహ్నీ విలువైన సూచనలతో సాంకేతిక, తయారీ రంగాల్లో శ్రీసిటీకి నూతనోత్సాహం తెచ్చిందని డాక్టర్




సన్నారెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమె చొరవతో ట్రిపుల్–శ్రీసిటీలో జ్ఞాన్ సర్కిల్ వెంచర్స్ స్థాపన, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ అభివృద్ధి శ్రీసిటీ ప్రగతిలో మైలురాళ్లుగా పేర్కొన్నారు. శ్రీసిటీ పెట్టుబడుల అనుకూల వాతావరణం, ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలను నీలం సాహ్నీ ప్రశంసించారు. అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా శ్రీసిటీ అభివృద్ధి చెందడం ఆనందంగా వుందన్న ఆమె, ఇందులో భాగస్వామ్యులైన వారందరికీ అభినందనలు తెలిపారు. శ్రీసిటితో తన సుదీర్ఘ అనుబంధాన్ని గుర్తుచేసుకున్న ప్రకాశ్ సాహ్నీ, ఈ సందర్శన ఎంతో మధురానుభూతిని మిగిల్చిందన్నారు. శ్రీసిటీ ప్రగతి ప్రయాణం ఇతర పారిశ్రామికవేత్తలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు.ఈ పర్యటనలో భాగంగా అతిథులు శ్రీసిటీ పరిసరాలతో పాటు ఆల్బమ్, హంటర్ డగ్లస్ పరిశ్రమలను సందర్శించారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి - ఎస్ఐ బ్రహ్మా నాయుడు

### -సూళ్లూరుపేట ఎస్బీఐ బ్యాంకులో అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట టౌన్ :

సూళ్లూరుపేట ఎస్బీఐ ప్రధాన బ్రాం చ్‌లో గురువారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ బ్రహ్మా నాయుడు, రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజ లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. బ్యాంకింగ్ సేవలను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా వ్యవహరించకపోతే, వ్యక్తిగత వివరాలు దొంగిలించే ప్రమాదం ఉందని వివరించారు. ఎస్బీఐ వినియోగదారులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఆయన, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని, తెలియని ఈమెయిల్లలోని అటాచ్మెంట్లు ఓపెన్ చేయవద్దని హెచ్చరించారు. బ్యాంకులు ఎప్పుడూ ఫోన్, మెసేజ్ లేదా ఈమెయిల్ ద్వారా ఖాతా నంబరు, ఓటీపీ, పిన్ వంటి వివరాలు అడగవు. ఎవరైనా అడిగితే అది మోసంఅని వెంటనే గుర్తించాలిఅన్నారు. నకిలీ ఈమెయిల్స్, మెసేజీలు పంపి బ్యాంక్ వివరాలు దొంగిలించడం మాల్వేర్, వైరస్, స్పైవేర్‌లను కంప్యూటర్లలోకి పంపి డేటా హ్యాక్ చేయడం సిమ్ స్వాప్ చేసి మొబైల్ నంబర్‌ను క్లోన్ చేసి ఓటీపీలు దోచుకోవడం అలాగే,ఒకవేళ మోసంజరిగినా వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలి లేదా సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలి అని సూచించారు. అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను అడ్డుకోవచ్చని వివరించారు...



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

శుక్రవారం 07 నవంబర్ 2025

# ఉచిత విద్య, వైద్యంను ప్రభుత్వం పేదలకు దూరం చేస్తోంది

## ఒక్క సంతకంతో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కాపాడుకుందాం ● నడవలూరు కోటిసంతకాల సేకరణలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యంను ప్రభుత్వం పేదలకు దూరం చేస్తోందని, ప్రభుత్వ కుట్రలను అడ్డుకునేందుకు చేపట్టిన ప్రజా ఉద్యమంలో అందరూ భాగస్వాములై ఒక్కసంతకం పెట్టాలని చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రామచంద్రాపురం మండలం నడవలూరు గ్రామంలో గురువారం జరిగిన కోటి సంతకాల సేకరణలో ఆయన పాలుపంచుకున్నారు. ముందుగా గ్రామస్తులతో సమావేశమైన ఆయన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి జగనన్న కట్టిస్తే ఆ కాలేజీలను నిర్వహించడం కూటమి ప్రభుత్వానికి చేతకాక ప్రయివేటుపరం చేస్తోందన్నారు. కొన్ని కాలేజీలు దశల వారీగా నిర్మాణాలు ఆగిపోతే వాటిని పూర్తి చేయలేక కమీషన్ల కోసం కక్కుర్తిపడి ప్రయివేటు వ్యక్తుల చేతిలో పెడుతోందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో మొదటి రెండేళ్లు కరోనాతో కాలం గడిచిపోగా మిగిలిన మూడేళ్ల కాలంలో 17 మెడికల్ కాలేజీలను కట్టించిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏ ముఖ్యమంత్రి చేయలేని సాహసం జగనన్న చేశారని, పేద ప్రజలకు మెరుగైన వైద్యవిద్య, కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించాలని తపన పడ్డారన్నారన్నారు. జగనన్న ప్రభుత్వం పేదలకు మంచి జరగాలని చిత్తశుద్ధితో ఆలోచన చేసి మెడికల్ కాలేజీలను కట్టిస్తే ఈ కూటమి ప్రభుత్వం కమీషన్లు కోసం కక్కుర్తిపడి వాటిని ప్రయివేటు పరం చేస్తోందన్నారు. పేదలకు అందాల్సిన ఉచిత వైద్యం, విద్యార్థులకు వచ్చే మెడికల్ సీట్లును రాకుండా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వమే అడ్డుకోవడం దుర్మార్గమైన చర్యగా బావిస్తున్నామన్నారు. భారత దేశంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి రాలేదని, అది కూడా పిపిపి పద్ధతిలో ప్రయివేటు వ్యక్తులకు 66 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చేలా జీఓలు ఇవ్వడం చూస్తుంటే ఆశ్చర్యమేస్తోందన్నారు. 66 ఏళ్ల తరువాత ఆ భవనాలు పదిలంగా ఉంటాయా..? అక్కడ ప్రజలకు అనుకున్నంత స్థాయిలో వైద్యం దొరికే పరిస్థి ఉంటుందా ? అన్న విషయాలు అందరూ ఆలోచన చేయాలన్నారు. ఈ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తోందా.. పెద్దలు కోసం పని చేస్తోందా అర్థం కావడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేసే కుట్రలను ఆపడానికి రాజ్యాంగ పరిరక్షకులైన రాష్ట్ర గవర్నర్‌కు ప్రజల సంతకాలతో కూడిన ప్రతులను అందజేసే బృహత్తరమైన కార్యక్రమానికి జగనన్న పిలుపునిచ్చారన్నారు. ఆయన పిలుపు మేరకు ప్రతి ఒక్కరు ప్రజా ఉద్యమంలో పాల్గొని సంతకాలు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజల నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్‌రెడ్డి, నడవలూరు సర్పంచ్ గణపతిరెడ్డి, ఎంపీటీసీ గిరిధర్‌రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు బోడిరెడ్డి నిరంజన్‌రెడ్డి, మండల పార్టీ మహిళాధ్యక్షురాలు జ్యోతి, సి.రామాపురం సర్పంచ్ పవన్‌కుమార్‌రెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు వెంకటేష్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు యశ్వంత్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గంగరామిరెడ్డి, ముచ్చేలి భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, నడవలూరు మాజీ సర్పంచ్ బాబురెడ్డిలతో పాటు పలువురు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విజయవంతంగా పూర్తైన శ్రీవారి సారె పరీక్షా ప్రయాణం







ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన నవంబరు 25న పంచమీ తీర్థం సందర్భంగా తిరుమల నుండి వచ్చే శ్రీవారి సారె ఊరేగింపు ట్రయల్ రన్ గురువారం విజయవంతంగా నిర్వహించారు. తిరుపతిలోని చెన్నారెడ్డి కాలనీలో గల శ్రీ వినాయక స్వామి వారి ఆలయం నుండి శ్రీవారి సారె ఊరేగింపు ట్రయల్ రన్ మొదలైంది. అక్కడి నుండి ఏనుగు పై సారెను ఊరేగింపుగా తీసుకొచ్చారు. ముందుగా శ్రీ కోదండరామాలయం, చిన్న బజారు వీధి, పాత హుజూర్ ఆఫీస్, శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం, శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయం, బండ్ల వీధి, ఆర్‌టిసి బస్టాండు, పద్మావతి పురం, మార్కెట్ యార్డు, శిల్పారామం మీదుగా తిరుచానూరులోని పసుపు మండపం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుండి శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని మాడ వీధుల గుండా పుష్కరిణి వద్దగల మండపానికి సారెను వేంచేపు చేశారు. టిటిడి డెప్యూటీ ఈవోలు, హరీంద్రనాథ్, విఆర్.శాంతి, ఎస్ఇ.మనోహర్, విజివో.గిరిధర్, ఆలయ అర్చకులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు...

# పెద్ద రాయల చెరువు గండితో అపార నష్టం

- మూగ జీవాలు వరదలో చిక్కుకొని మరణించాయి
- వరద బాధితులకు తక్షణ సాయం అందించాలి
- జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లును కోరిన ఎమ్మెల్యే ఆదిమూలం
- కలెక్టర్‌తో కలిసి ఎమ్మెల్యే ఆదిమూలం ముంపు గ్రామాల్లో పర్యటన







ప్రజాభూమి ప్రతినిధి – కేవిబి పురం:

కేవిబి పురం మండలం లోని పాత పాలెంలోని పెద్ద రాయల చెరువుకు గండి పడటంతో అపార ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వివరించారు. గురువారం ఉదయం పెద్ద రాయల చెరువుకు గండి పడటంతో కలత్తూరు గ్రామం, హరిజనవాడ, ఎస్ ఎల్ పురంతో పాటు పరిసర ప్రాంతాల గ్రామాల్లో వరద నీరు పోటెత్తి జనజీవనం అస్తవ్యస్తమయ్యింది. తక్షణం స్పందించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం జిల్లా కలెక్టర్, ఎస్పీల తో పాటు ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేయడంతో పాటు కళతూరు ముంపు ప్రాంతానికి చేరుకొని బాధితులకు అండగా ఉంటూ సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలకు బరోసా కల్పిస్తూ అధికారులతో కలిసి బాధిత కుటుంబాలకు తక్షణ సాయం గా బియ్యం, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. వెనువెంటనే ముంపు గ్రామాలకు చేరుకున్న జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఆర్డీఓ భాను ప్రకాష్ లతో కలిసి పర్యటించి ముంపు వల్ల జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాన్ని వారికి వివరించి బాధితులను ఆదుకోవాలని కోరారు. సాయంత్రం కళతూరు గ్రామానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు కు ప్రకృతి విపత్తు (చెరువుకు గండి) ఏర్పడ్డ తీరు, వరద నీటిలో మూగ జీవాలు చిక్కుకొని మరణించిన సంఘటనను, హఠాత్తుగా గ్రామాల్లో భారీ వరద రావడం వల్ల కలిగిన ఆస్తి నష్టాన్ని ఎమ్మెల్యే క్షుణ్ణంగా వివరించారు. ప్రకృతి విపత్తు వల్ల కలిగిన ఈ భారీ ఆస్తి, ప్రాణ నష్టానికి ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే ఆదిమూలం కలెక్టరుకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంకటేశ్వర్లు సైతం జరిగిన విపత్తును ప్రత్యక్షంగా చూడటంతో ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. తక్షణ నివారణ చర్యలపై వెంటనే దృష్టి సారించాలని స్థానిక అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

పవన్ కళ్యాణ్ ఆశయంలో శ్రీకాళహస్తిలో ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు పేట బ్రదర్స్ ఆధ్వర్యంలో 67వ వారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమమును పవన్ కళ్యాణ్ ఆశయాల కృషి కోసం పని చేసే జనసేన నాయకులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు పేట.చంద్రశేఖర్, పేట.చిరంజీవి, మనీ, నవీన్, ముని, చంద్ర, రాజా, చందు, యాసిన్, భాష, పలనిస్వామి, సాయి, గోపి వీర మహిళలు బత్తెమ్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు...

# నీటి ప్రవాహం పెరగడంతో దిగువ గ్రామాలకు అప్రమత్తం...

-తనియాలి బ్రిడ్జ్ వద్ద పరిశీలించిన డిఎస్పి చెంచుబాబు, ఎస్సై అజయ్ కుమార్



ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం

కళాంగి రిజర్వాయర్ వద్ద చెరువు కట్ట తెగిపోవడంతో అకస్మాత్తుగా నీటి ప్రవాహం పెరిగి కాళంగి నదిలో చేరింది. ఈ ప్రవాహం కారణంగా దిగువ ప్రాంతాలైన తనియాలి, వేటగిరి పాలెం, బుడదమడుగు, తూర్పు కండ్రిగ గ్రామాలకు ప్రమాదం నెలకొనే అవకాశముందని అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు గురువారం ఉదయం తనియాలి బ్రిడ్జ్ వద్ద నీటి మట్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిస్థితిని అంచనా వేసి స్థానికులకు, పోలీసు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రవాహం మరింత పెరగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నది పరివాహక గ్రామాల వారు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్, ఆయన సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి సీనియర్ నాయకులు పాతూరి నాగభూషణంకి స్వాగతం పలికిన కోలాఆనంద్



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తి వాయులింగేశ్వరుని పుణ్యక్షేత్రానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన బిజెపి స్టేట్ ప్రోగ్రామ్స్, ప్రోటోకాల్ ఇంచార్జ్ పాతూరి నాగభూషణంకి ఆలయ అతిథి గృహం వద్ద భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా.ఆనంద్ ఆత్మీయ స్వాగతం తెలియజేయటం జరిగింది. ఆలయం నందు వారు ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకోవడం జరిగింది. అనంతరం వేద ఆశీర్వచనం ధర్మకర్తల మండలి అధ్యక్షులు, ఆలయ అధికారులు వారికి స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు...



# కాళంగి రిజర్వాయర్ గేట్లు ఎత్తడంతో బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో వరద ప్రవాహం





ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

కే.వి.బి పురం మండలంలోని కాళంగి రిజర్వాయర్ నుంచి గేట్లు ఎత్తుడం వలన బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని కాటూరు వేణుగోపాల్ పురం ఆలత్తూరు కాలంగి ఏరు సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో వెంకటరత్నమ్మ, ఉదయం నుండి ఆ గ్రామాలను పర్యవేక్షిస్తూ ఎక్కడైనా అవాంఛనేయ సంఘటనలు జరగకుండా వరద ఉధృతత లేకుండా రెవిన్యూ సిబ్బంది, ఎంపీడీవో సిబ్బందితో పహారా కాయడం జరుగుతుంది. ఎక్కడైతే వరద ప్రవాహంతో గ్రామాల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారో అక్కడ నుండి గ్రామస్తులను పునరావత కేంద్రాలకు తరలించాలని గ్రామ సర్పంచులకు తెలియజేశారు. రాత్రి సమయంలో ఒక్కసారిగా వరద ఉధృత పెరిగితే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు...

# భారత రాష్ట్రపతి తిరుమల పర్యటన ఏర్పాట్లపై టీటీడీ అదనపు ఈవో సమీక్ష



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

భారత దేశ గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నవంబరు 21వ తేదీన తిరుమలలోని శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ముందుగా నవంబరు 20న తిరుచానూరులో శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు. ఆలయ సంప్రదాయం ప్రకారం నవంబరు 21న రాష్ట్రపతి ముందుగా శ్రీ వరాహస్వామి ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి పర్యటన నిమిత్తం కావాల్సిన అన్ని ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని శ్రీ పద్మావతివిశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టిటిడి అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి రెండు రోజుల పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి లోపం లేకుండా, పూర్తిస్థాయిలో, సమగ్ర ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు ఈవో సూచించారు. ఈ సమావేశంలో ఎస్వీబీసీ సీఈఓ ఫణికుమార్ నాయుడు, సిఈ సత్యనారాయణ, అదనపు ఎస్పీ రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
శుక్రవారం 07 నవంబర్ 2025

# బండ్లమూడి మాదిగలపై దాడి చేసిన అగ్రకుల పెత్తందారులను-తక్షణమే అరెస్టు చేయాలి

## - కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షులు దేశాండి అరుణాచలం



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

చీమకుర్తి మండలం బండ్లమోటుకు చెందిన మాదిగలను కులం పేరుతో దూషిస్తూ అగ్రకులానికి చెందినవ్యక్తులు దాడికి పాల్పడటం అమానుషం అని, దాడులకు పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని కెవిపిఎస్ జిల్లా ఉపధ్యక్షులు దేశాండి అరుణాచలం డిమాండ్ చేసారు. గత ఆదివారం నాడు జరిగిన దాడిలో తీవ్ర గాయాలై జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న కంట్లం ఏసుదాసు, రామయ్య, ఎలిశమ్మ, మరో ముగ్గురు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వం ని కోరారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ దళితుల పొలాల్లో గొర్రెలను మేపడంపై ప్రశ్నిస్తే దురుసుగా వ్యవరించడంపై పోలీసుకేసు పెట్టినందుకు కులం పేరుతో దూషిస్తూ అత్యంత పాశవికంగా దాడికి పాల్పడిన ఒనిపెంట శ్రీనివాసులురెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసి మూడు రోజులవుతున్నా, ఒంగోలు డిఎస్పి ప్రాధమిక విచారణ చేపట్టకుండానే అగ్రకుల దాడిని ఇరువురు వ్యక్తుల మధ్య వివాదంగా ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని ఆరోపించారు. పైగా ఘటన పై సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం కేసును నీరు గార్చే చర్యగా దుయ్యబట్టారు. అగ్రకులానికి చెందిన వారి గొర్రెలు మాదిగల పొలంలో మేపడం నిజం కాదా? న్యాయం చేయమని మాదిగలు కేసు పెట్టడం నిజం కాదా? కులం పేరుతో దూషిస్తూ పోలీస్ సమక్షంలో మూక దాడులకు తెగబడటం నిజం కాదా అని ప్రశ్నించారు. మాదిగలపై అక్కసుతో దాడులకు తెగబడ్డ శ్రీనివాసులు రెడ్డి, ఓబుల్ రెడ్డి తదితరులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి ఘటనలు చోటుచేసుకున్నపుడు చట్టప్రకారం జిల్లా కలెక్టర్, ఎస్పీ జోక్యం చేసుకుని సంఘటనా స్థలాన్ని సందర్శించి చర్యలు తీసుకోవలసి ఉండగా అటువంటి ఆ ప్రయత్నం చేపట్టక పోవడం విచారకరం అన్నారు. తక్షణమే కలెక్టర్, ఎస్పీ గ్రామాన్ని సందర్శించి భాదితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నిర్వహించడంలోనూ, జిల్లా స్థాయి ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీల నిర్వహణ లోపాలు సరిదిద్దాలని డిమాండ్ చేశారు. సాంఘిక సంక్షేమశాఖమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో, ఎస్సీ శాసనసభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటే వారు నోరు మెదపకపోవడం విచారకరమన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగి పోతున్నాయని, రాష్ట్ర హెూమ్ శాఖమంత్రి నియోజకవర్గంలో సెల్ ఫోన్ దొంగిలించిన నేరానికి దళితుని పై దాడి చేయడం, ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గం పిఠాపురం లో మాలలను వెలివేయడం వంటి ఘటనలు జరుగుతున్నా ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు?మాదిగల పక్షం వహించే కృష్ణ మాదిగ ఈ దాడులపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు? ఈ కేసును నీరు గార్చే ప్రయత్నలను సహించబోమని, అన్ని ప్రజాసంఘాలను సమీకరించి జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించరు. ఆరుగురు మాదిగలపై అత్యంత కిరాతకంగా చేసిన దాడిని పోలీసులు నీరు గార్చాలని చూస్తున్నారని ఆరోపించారు. మాదిగలపై జరిగిన దాడిని ఎటువంటి ప్రాధమిక విచారణ చేపట్టకుండా ఇరుపక్షాలపై కేసులు నమోదు చేయడం సరికాదన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటి కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేయాలని, బాధితులకు న్యాయం చేయాలని హెచ్చరించారు.

# అన్నదానంతో సేవా స్ఫూర్తి

## - లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం



ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట టౌన్ :

సూళ్లూరుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయ ప్రధాన అర్చకులు ముళ్ళపూడి హరిహరకుమార్ శర్మ కుమారుడు శ్రీకృష్ణ సంజయ్ శర్మ జన్మదినం సందర్భంగా ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. జిల్లా రీజియన్ సెక్రటరీ డా. ఆదిశేషారెడ్డి, క్లబ్ అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి అరుణకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పేదలకు భోజనం అందజేశారు. అన్నదానంలో క్లబ్ సభ్యులు రఘురామిరెడ్డి, ఫస్ట్ ప్రెసిడెంట్ మధుసూదనరెడ్డి, డా. అప్పారావు, హరీష్, మురళీధర్, శ్రీనివాసరావు, భారతి, వసుంధర, శ్రీనివాసులు జెట్టి, అంకులరావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

# బండి నరసింహారెడ్డి మృతి బాధాకరం

## -- ఎమ్మెల్యే పులివర్తి నాని ..!

**- నరసింహారెడ్డి పార్థివదేహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించిన పులివర్తి నాని..**



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి మండలపరిధిలోని గంగుడుపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు వాసు తండ్రి బండి నరసింహారెడ్డి(76) మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలిసి నరసింహారెడ్డి పార్థవదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్డబ్ల్యూపీసీ కేంద్రాల స్థితిగతుల పై జనసేన నాయకులు కిషోర్ గునుకుల ఆరా



ప్రజాభూమి ప్రతినిధి – నెల్లూరు రూరల్

నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ ఎంపీడీవొ ని వారి కార్యాలయంలో కలిసి చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాల వివరాలను జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కోరారు. అట్టడుగు గ్రామాల నుంచి అభివృద్ధి సాధించి మహాత్ముల సంకల్పం గ్రామ స్వరాజ్యం సాధించడమే పవన్ కళ్యాణ్ లక్ష్యం. పవన్ కళ్యాణ్ చారిత్రాత్మక నిర్ణయాలతో పంచాయతీ వ్యవస్థలో మార్పులు, అభివృద్ధి దిశగా రాష్ట్రం అడుగులు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో 9.6 కిలోమీటర్లు మేర 217 విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేసి 17 కుటుంబాలు ఉన్న గిరిశిఖరాన ప్రతి ఇంటికి ఐదు బల్బులు, ఒక ఫ్యాను ఏర్పాటు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ లో చెత్త నుంచి సంపద సృష్టించకరల్సిన కేంద్రాలు ఎన్ని అవసరం ఉంటే ఎన్ని పూర్తయి ఉన్నాయి. మరెన్ని నిర్మాణం కావాల్సి ఉంది. క్లాప్ మిత్ర సభ్యులు చెత్త సేకరించేంనందుకు, కంపోస్ట్ చేసేందుకు ఎంత మంది అందుబాటులో ఉన్నారు. మరి ఇంకా ఎంత మంది ఆవశ్యకత ఉంది అనే వివరాలను తెలియపరచవలసిందిగా అభ్యర్థన సమర్పించారు. చెత్త నుంచి సంపదని సృష్టించే మహత్తర కార్యక్రమానికి కూటమి నాయకులు శ్రీకారం చుట్టారని అందులో భాగంగా మున్సిపల్ శాఖా మాత్యులు పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ ఫ్యాక్టరీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్, శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు అని తెలిపారు. మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఏ ఆశయంతో అయితే జనసేన పార్టీ ఆవిర్భవించిందో ఆ లక్ష్యాలను వ్యూహాత్మకంగా పవన్ కళ్యాణ్ చేదిస్తున్నారు అని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ అభివృద్ధికి అవసరమైన ప్రదేశాల్లో జన సైనికులు అందరూ కూడా స్వచ్ఛందంగా వాలంటీర్లువలే పని చేస్తామని తెలిపారు...

# రాయల చెరువుకు గండి

## - దిగువ గ్రామాల్లో ఆందోళన

ప్రజాభూమి ప్రతినిధి – కేవీబీపురం

కేవీబీపురం మండల పరిధిలోని రాయల చెరువుకు బుధవారం అర్ధరాత్రి గండి పడటంతో పరిసర ప్రాంతాల్లో ఆందోళన నెలకొంది. చెరువు నీరు దిగువనున్న రెండు గ్రామాల్లోకి దూసుకెళ్లి ఇళ్ల వద్దకు చేరడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అర్ధరాత్రి సమయంలో చెరువు గండి పడటంతో నీరు కాత్రపల్లి కాలువ ద్వారా కాలనీ ప్రాంతాల దాకా చేరింది. నీటి ప్రవాహం కారణంగా చెరువు దిగువ భాగంలో ఉన్న పంట పొలాలు మట్టి, ఇసుకతో కప్పబడి నష్టపోయాయి. రైతులు తమ పంటలు నాశనమవుతాయనే భయంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తులు స్థానిక అధికారులను వెంటనే అప్రమత్తం చేయగా నీటి ప్రవాహం నియంత్రించేందుకు చర్యలు ప్రారంభించినట్లు సమాచారం. చెరువును పునరుద్ధరించేందుకు గండి భాగాన్ని బలపరచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు...



# కట్ట తెగిన రాయల చెరువు

**● జలమయమైన గ్రామాలు పంట పొలాలు ● తీవ్ర నష్టాల్లో రైతులు ,కష్టాల్లో ప్రజలు ● తీవ్ర ముంపుకు గురై బురద మయమైన కలతూరు దళితవాడ ● ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలి సిపిఎం ● నష్టపోయిన రైతులను ,ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలి- సిపిఎం ● బాధిత కుటుంబాలను పరామర్శించిన సిపిఎం పార్టీ బృందం ● దెబ్బతిన్న పంట పొలాలకు ఎకరాకు 50వేల రూపాయలు పరిహారం ఇవ్వాలి -సిపిఎం**






ప్రజాభూమి ప్రతినిధి – కేవిబి పురం:

ఓళ్ళూ రు గ్రామ సమీపంలోని రాయలచెరువు రిజర్వాయర్ కు గండీబడి ఈరోజు ఉదయం కట్ట తెగిపోవడంతో చెరువులోని నీరు మొత్తం పంట పొలాలు పాతపాలెం పాతపాలెం హరిజనవాడ పాతపాలెం అరుంధతివాడ కలత్తూరు గ్రామం మరియు హరిజనవాడ మొత్తం జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు మండల నాయకులు బాలయ్య లక్ష్మయ్య తో కలసి కలతూరు దళితవాడను రాయలచెరువు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట పొలాలు ఇసుక మేట వేసి సాగు చేయడానికి కూడా వీలులేని పరిస్థితిలో దెబ్బతిందని, పాత పాలెం వెళ్లే రహదారి పూర్తిగా ధ్వంసం అయిందని జనార్ధన్ తెలిపారు. తక్షణమే ప్రభుత్వం పాతపాలెం వెళ్లే రహదారిని పునరుద్ధరణ చేసి పంట పొలాలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారం చెల్లించాలని, ఇళ్లల్లో నీళ్లు వచ్చి జల మయమైన కుటుంబాలకు ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలు వంతన పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పూర్తిగా నిరాశ్రయులైన వారికి ఆహార పొట్లాలు , నిత్యవసర సరుకులు ఒక నెలకు సరిపడా ఉచితంగా సరఫరా చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. బర్రెలు 18, మేకల 13, కోళ్లు 121, నీళ్లలో కొట్టుకుపోయినటివి, ఇంకా సమాచారమే అందనివి చాలావున్నాయి, వాటిని అధికారులు గుర్తించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ విపత్తులో మరణించిన బర్రెలకు ఒకటి 80000 ఆవులకు 50,000 మేకలు గొర్రెలకు ఒక్కొక్కటికీ పదివేల రూపాయలు చొప్పున పరిహారం చెల్లించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# విజయవాడ ఓటు చోరి కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి బాలాగురవం బాబు

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

విజయవాడ ఆంధ్ర రత్న భవన్ నందు పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన మరియు సత్యవేడు నియోజకవర్గం ఇండియన్ కాంగ్రెస్ ఇంచార్జి బాలాగురవం బాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని జిల్లా అధ్యక్షులు మరియు జిల్లా ఇన్చార్జి లు అందరితో సమావేశమై ఓట్ చోరీ పైన జరిగినటువంటి సంతకాల సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధ్యక్షులు చేయవలసినటువంటి ప్రజల సమస్యల పైన పోరాటాలను గురించి దిశా నిర్దేశం చేశారు. ఇకమీదట జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా ఇన్చార్జిలు, పిసిసి నాయకులు అందరూ ప్రజల్లోకి వెళ్లాలని ప్రజల పడుతున్నటువంటి సమస్యల పైన పోరాటం చేయాలని ప్రభుత్వానికి ప్రతిపక్షంగా నిలబడాలని ప్రజాక్షేత్రంలనే తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. కొన్ని సమస్యలను పిసిసి దృష్టికి తీసుకెళ్లారు. అందులో భాగంగా తిరుపతి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వసతులు లేక రోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని మరియు సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు సరైన వస్తు లేక విలువలు లాడిపోతున్నారని తెలియజేశారు. మరియు నిరుద్యోగ సమస్యతో యువతి యువకులు చాలా కష్టపడుతున్నారని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, సబ్ ప్లాన్ లను ప్రభుత్వాల తుంగలో తొక్కి నాటకాలు ఆడుతున్నారని తెలియజేశారుతెలియజేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే రోడ్ల డ్యామేజీలు అయితేనేమి బ్రిడ్జిలైతే నేమి, ప్రభుత్వ కార్యాలయాల్లో డ్యామేజీలు అయితేనేమి వ్యవసాయదారికి గిట్టుబాటు ధరల వైపల్యం అయితే నేమి ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని మీటింగ్లో తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తరపున



జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, మండల అధ్యక్షులు, అందరూ కలిసికట్టుగా పని చేసే పార్టీని బలోపేతం చేస్తూ మరో పక్క ప్రజలకు అండగా నిలబడాలని తెలియజేశారు. కొంత మంది సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి వైయస్ షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పుకొని పార్టీలో చేరారు. కొంత మంది వైఎస్ఆర్సిపి నాయకులు కావడం మరియు కొంత మంది తెలుగుదేశం నాయకులు పార్టీలో చేరారు..

# ఎస్.ఎ.ఎల్ సి.ఈ.ఎఫ్. పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన - డిప్యూటీ డీఈఓ

**● విద్యార్థుల హాజరు, బోధన నాణ్యత పై ప్రత్యేక దృష్టి ● విద్యా నాణ్యతను పెంచేందుకు చర్యలు చేపడతాం - డిప్యూటీ డీఈఓ ● పాఠశాలలో డిప్యూటీ డీఈఓ పర్యటన - విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు**

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు





తిరుపతి జిల్లా వాకాడు సెల్సిఎఫ్ పాఠశాలను సందర్శించిన డిప్యూటీ డీఈఓ సనత్, విద్యార్థుల హాజరు, బోధన ప్రమాణాలను సమీక్షిస్తూ వాకాడు మండలంలోని సెల్సిఎఫ్ పాఠశాలను డిప్యూటీ డీఈఓ గురువారం సందర్శించారు. పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యత, రికార్డు నిర్వహణ వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమావేశమై బోధన పద్ధతులు, విద్యార్థుల విద్యా ప్రమాణాల పై చర్చించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలని ప్రతి రోజు పాఠశాలకు హాజరై పాఠాలు పట్ల ఆసక్తి చూపాలని సూచించారు. తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల ప్రగతి సాధ్యమవుతుందని విద్యా నాణ్యతను మరింతగా పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ డీఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు నసీం ఆలీ, ఆనంద్, ప్రధానోపాధ్యాయులు పిడుగు ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# వాహనాలను సరైన కండిషన్లో స్కూల్ వ్యాన్లు ఉండేటట్టుగా చూసుకోవాలి- యజమానులకు అవగాహన





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ కార్యాలయంలో శ్రీకాళహస్తి పరిధిలోని పాఠశాలల కళాశాలల కరస్పాండెంట్లు ప్రిన్సిపాల్ లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి మోటార్ వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు మాట్లాడుతూ..ప్రస్తుతము అన్ని స్కూల్ బస్సులు భద్రతాపరమైన తనిఖీలు చేయవలసిన అవసరం ఉందని అలాగే కొత్త బస్సులన్నిటికీ ఫైర్ అలారం సిస్టం మరియు ఫైర్ ప్రొటెక్షన్ సిస్టం ఏర్పాటు చేసి ఉండాలని తెలిపారు. 2019 కంటే పాత వాహనాలకి ఈ సిస్టము అవసరం లేదు కానీ అన్ని బస్సులకి రెండు అగ్నిమాపక యంత్రాలు మరియు అత్యవసర ద్వారం ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో అద్దాన్ని పగలగొట్టి బయటకు రావడానికి డైమండ్ ఎడ్జ్ హేమర్ ప్రతి వాహనంలో అమర్చాలని తెలిపారు. ప్రతి డ్రైవరు అనుకోని ప్రమాదం జరిగినప్పుడు అగ్నిమాపక యంత్రాన్ని ఎలా వాడాలో తెలుసుకొని ఉండాలని ప్రమాద సమయంలో విద్యార్థులను త్వరితగతిన బస్సు నుండి బయటకు పంపాలని తెలిపారు. పాఠశాల యాజమాన్యాలు వారికి ఉన్న ప్రతి బస్సును భద్రతాపరమైన అన్ని అంశాలు చట్ట ప్రకారం ఉండేటట్లు చూసుకోవాలని ఆదేశించారు. ఏ విధమైన లోటుపాట్లు ఉన్న ఎడల సరి చేసుకోవాలని తనిఖీలలో పట్టుబడిన యెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పరిధిలోని కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు...

# గౌతమ్ రెడ్డి పై దాడి, ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్టుంది

## - జిల్లా వైస్సార్సీపీ ట్రేడ్ యూనియన్ కర్మిక విభాగం అధ్యక్షుడు జయశంకర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పూనూరు గౌతమ్ రెడ్డి కారుకు నిప్పు పెట్టిన ఘటన పై రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బోలింగాలపాడు జయకుమార్ రెడ్డి గురువారం విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ప్రజల కోసం నిస్వార్థంగా పని చేస్తున్న నాయకుల పై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గౌతమ్ రెడ్డి వంటి ధైర్యవంతుడైన నాయకుడి పై దాడి చేయడం వెనుక రాజకీయ ఉద్దేశ్యం ఉన్నట్టే కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల కోసం పోరాడే నాయకులను భయపెట్టే ప్రయత్నంగా ఈ దాడిని చూడాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులపై దాడులు పెరిగాయని పోలీసులు ఇంకా నిందితుడిని పట్టుకోలేకపోవడం ఆందోళన కలిగిస్తోందని జయకుమార్ రెడ్డి విమర్శించారు. గౌతమ్ రెడ్డి కారుకు నిప్పు పెట్టిన ఘటనలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. నాయకుల పై జరిగే దాడులు రాజకీయాలను మసకబార్చే ప్రమాదం ఉందని ప్రజాస్వామ్యం కాపాడాలంటే ఇటువంటి చర్యలను అందరూ ఖండించాలన్నారు. గౌతమ్ రెడ్డికి తక్షణం రక్షణ కల్పించాలని ఈ ఘటన పై దర్యాప్తు వేగవంతం చేసి నిందితుడికి కఠిన శిక్ష విధించాలని ఆయన డిమాండ్ చేశారు. గౌతమ్ రెడ్డి ధైర్యాన్ని మెచ్చుకున్న జయకుమార్ రెడ్డి, నిజం కోసం పోరాడే వారిని ఎవరూ ఆపలేరని అన్నారు. ప్రజలతో పాటు పార్టీ కార్యకర్తలు గౌతమ్ రెడ్డికి అండగా నిలుస్తారని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించే బాధ్యత అందరి మీద ఉందని జయకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు...

# పవిత్ర దేవాలయాన్ని అపవిత్రం చేసిన వైసీపీ నాయకులు





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అర్ధనారీశ్వర స్వామి దేవాలయం నుంచి వీడియో ద్వారా అవాస్తవాలను మాట్లాడుతూ..దేవాలయ పవిత్రత దెబ్బతినేలా భక్తులను మానసికంగా క్రుంగదీసి దేవాలయానికి వెళ్లకుండా చేయాలనే కుట్ర చేయడం దారుణమాని తెలిపిన శ్రీకాళహస్తి కూటమి నాయకులు. అర్ధనారీశ్వరుని ఆలయాన్ని శుద్ధిపరిచిన తెలుగుదేశం నాయకులు దేవాలయ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నటువంటి ఈవో బాపిరెడ్డిని విమర్శించడం తగదని అనవసరంగా విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించిన దేశం నాయకులు. హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా మరోసారి మాట్లాడవద్దు అంటూ బియ్యపుకు హితువు పలికిన తెలుగుదేశం పార్టీ నాయకులు. శ్రీకాళహస్తి దేవస్థానం అనుసంధానమైన అర్ధనారీశ్వరీ స్వామి ఆలయం నందు నిన్న మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆలయం దర్శనానికి వెళ్లిన సందర్భంలో ఆలయం వద్ద నీరు ఉండడం కరెంటు లేకపోవడంతో ఆవేదన వ్యక్తం చేశారు. కార్తీక మాసంలో భక్తులు ఇక్కడ కార్తిక దీపాలను వెలిగించుకోవడానికి వస్తారని ఇక్కడ విద్యుత్తు లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేసినట్టు డ్రామాలు చేసారని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆలయం వద్ద గోమూత్రం పసుపు నీళ్లతో శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ..మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి హిందూ మనోభావాలు దెబ్బ తినే విధంగా నిన్న రాత్రి అర్ధనారీశ్వరుని ఆలయం వద్ద మాట్లాడడం హేయమైనచర్యఅన్నారు. అతని రాకతో ఈ ఆలయం అశుద్ధి అయ్యిందని కాబట్టి తెలుగుదేశం నాయకులు గోమూత్రం మరియు పసుపునిలతో శుద్ధి చేపట్టామన్నారు. అర్ధనారీశ్వరుని ఆలయాన్ని తానే నిర్మించానని బియ్యపు మధుసూదన్ రెడ్డి అని చెప్పడం కడు విడ్డూరంగా ఉందన్నారు. ఎన్నో తరాల నుంచి ఈ ఆలయం ఎక్కడ నిర్మింపబడి ఉందని మాజీ శాసనసభ్యులు బియ్యపు మసూదన్ రెడ్డికి గుర్తు చేశారు. ఈ ఆలయం పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇసుక గత ప్రభుత్వంలో మాజీ శాసనసభ్యులు దోచుకున్న విషయాన్ని మరిచిపోయారా అంటూ బియ్యపు మధు కి గుర్తు చేశారు. మరో మారు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలాంటి మాట్లాడితే చేపడితే తెలుగుదేశం పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోమని తగ్గిన విధంగా బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు...

# మైనర్ బాలిక పై అఘాయిత్యాల పైన కఠిన శిక్షలు- ఎస్పి సుబ్బరాయుడు

## కఠినమైన పోక్సో కేసులు పెడతాము -స్త్రీ-శిశు రక్షణకు కట్టుబడి పోలీసు వ్యవస్థ ఉంది



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నేర విభాగం

మైనర్ బాలికల పై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, హెచ్చరిక. చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలిక పై అఘాయిత్యం జరిగిన ఘటనపై తిరుపతి జిల్లా ఎస్పీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..మైనర్ బాలికల పై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం.మొదటి సారి ఇలాంటి నేరానికి పాల్పడిన వారిపైనా సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేస్తాం మన్నారు. రెండవసారి కూడా ఇలాంటి ఘోర నేరాలకు పాల్పడితే ప్రీవెంటివ్ డిటెన్షన్ పిడి ఆక్ట్ కింద కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటాం మన్నారు. ఇలాంటి క్రూర నేరస్తులకు సమాజంలో స్థానం లేదు. పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని నేరస్థులు చట్టం పట్ల భయపడేలా చర్యలు తీసుకుంటాం అని ఎస్పీ స్పష్టంచేశారు. మైనర్ బాలికల పై అఘాయిత్యాలకు పాల్పడే వ్యక్తులపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం వారిని మీడియా ముందు ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఇలాంటి సంఘటనలు సమాజం మొత్తం కలత చెందే అంశాలు. సమాజంలోని మేధావులు, పెద్దలు, తల్లిదండ్రులు ఈ విషయం పై ఆలోచించి ఇటువంటి నేర ప్రవృత్తి కలిగిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే ప్రక్రియలో పోలీస్ శాఖకు సహకరించాలి. ఇలాంటి వారి పై తదుపరి చర్యలు పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుంది అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల మరింత శ్రద్ధ వహించి వారు ఎవరితో మెలుగుతున్నారు. ఎక్కడికి వెళుతున్నారు అనే విషయాల పై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లా పోలీసులు ఈ ఘటన పై వెంటనే నిందితుడి పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎస్పీ...

# తిరుపతిలో ఓవర్ లోడ్



## ఆటోలను నియంత్రించండి!ప్రమాదాలను నివారించండి!

## ఆర్టీవో అధికారులు మోటార్ వెహికల్ యాక్ట్‌ను కఠినంగా అమలు చేయాలి

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం

వర్షాల కారణంగా తిరుపతి నగరంతో పాటు పరిసర ప్రాంతాలలోని రహదారుల పై ఏర్పడిన గుంతలకు నగరపాలక సంస్థ, ఆర్ అండ్ బి అధికారులు వెంటనే ప్యాచ్ వర్క్ లు చేయాలి. తిరుపతి జిల్లా ఎస్పీ, ఆర్టీవో, నగరపాలక సంస్థ, ఆర్ అండ్ బి అధికారులకు బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి. తిరుపతి ఆధ్యాత్మిక నగరం దినదినాభివృద్ధి చెందుతున్న కారణంగా పరిసర ప్రాంతాలలోని గ్రామాల నుంచి ప్రతి నిత్యం నగరానికి వేలాది మంది వివిధ వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ రద్దీ అనూహ్యంగా పెరిగిందన్నారు. తిరుపతి నగరానికి పరిసర ప్రాంతాలలోని గ్రామ ప్రజలు ప్రతి నిత్యం విద్య, వైద్యం, వ్యాపారం, సొంత పనులతో పాటు ఇతరత్రా పనుల మీద తిరుపతికి రావాలంటే సకాలంలో బస్సు సౌకర్యాలు అందుబాటులో లేక పోవడంతో ఎక్కువ శాతం ప్రజలు ద్విచక్ర వాహనాలు ఆటోలతో పాటు షేర్ ఆటో లపై గ్రామస్థులు ఆధారపడాల్సి వస్తుందన్నారు. తిరుపతిలో గతంలో ఉన్న టౌన్ సర్వీస్ బస్ లు ఇప్పుడు పూర్తిగా కనుమరుగయ్యాయని ఆటోలే ప్రజలకు యాత్రికులకు ప్రతినిత్యం అందుబాటులో ఉన్నాయన్నారు. నగరంలో కొన్ని సందర్భాలలో ఓవర్ లోడ్ తో షేర్ ఆటోలు దర్శనమిస్తున్నాయి. ఆటో డ్రైవర్ కి ఇరు వైపులా ఇద్దరు వ్యక్తులను కూర్చోబెట్టుకొని వేగంగా నడపడం రోడ్డుకి ఇరు వైపులా ఏ వాహనం క్రాస్ చేసి వెళ్తుందో కూడా కనిపించే అవకాశం లేకుండా వెళ్తున్నారన్నారు. ఇలాంటివి అత్యంత ప్రమాదకరం అని నవీన్ ఆందోళన వ్యక్తం చేశారు. తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో నగర ప్రజలకు, యాత్రికులకు, స్కూల్ పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా అందుబాటులో ఉన్న ఆటోలను, షేర్ ఆటోలను యదా విధిగా కొనసాగిస్తూ ఓవర్ లోడ్ ఆటోల పై ప్రమాదాలు జరగక ముందే అధికార యంత్రాంగం ప్రత్యేకంగా ఓ లుక్ వేయాలని నవీన్ విజ్ఞప్తి చేశారు. నగరంలోని ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు కాలేజీలకు విద్యార్థులను తీసుకువెళ్లే ఆటోలు, పరిసర ప్రాంతాలలో ఉన్న కాలేజీ బస్ ల ఫిట్ నెస్ సర్టిఫికెట్, ఓవర్ స్పీడ్ లను రోడ్ రవాణా సంస్థ, ట్రాఫిక్ పోలీసులు సీరియస్ గా పరిగణించి ఆకస్మిక తనిఖీలు చేసి ప్రమాదాలు జరగకుండా కట్టడి చేయాలన్నారు. తిరుపతి పరిసరాలలోని ప్రైవేటు పరిశ్రమల, కాలేజీ, స్కూల్ బస్ డ్రైవర్ లు నిర్దేశిత సమయానికి గమ్య స్థానం చేరుకోవాలన్న తొందరలో నగరంలో రద్దీగా ఉన్న ప్రధాన ఇరుకు రహదారులలో సైతం అతి వేగంగా తరచూ వాహనాలను నడపడం పాదచారులకు ప్రమాదకరంగా మారిందన్నారు. నగరపాలక సంస్థ అధికారులు వర్షాల కారణంగా గుంతల మయమై దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయాలని చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బస్సులను, ఆటోలను నడిపే డ్రైవర్లు కొన్ని సందర్భాలలో మద్యం సేవించినట్లు అధికారులు గుర్తిస్తే అలాంటి వారి వాహనాలను వెంటనే సీజ్ చేసి భారీ జరిమానా విధించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మరొక డ్రైవర్ తప్పు చేయాలంటే గుండెల్లో గుబులు పుట్టేలా చర్యలు ఉండాలన్నారు.దేశ వ్యాప్తంగా ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు ప్రాణ నష్టం జరిగితే హడావిడిగా ఆర్టీవో అధికారులు సమావేశాలు పెట్టి తూతూ మంత్రంగా తనిఖీలు చేయడంతో ప్రజలలో అభద్రతాభావం ఏర్పడుతున్నదని దానిని తొలగించేలా ఉన్నతాధికారుల ఆదేశాలతో కింది స్థాయి అధికారుల సమన్వయంతో ప్రమాదాల నివారణకు 24 గంటలు నిఘా ఉంచాలన్నారు. ప్రభుత్వ అధికారులు తీసుకునే నిర్ణయాలను ప్రజలు, వాహన డ్రైవర్లు బాధ్యత గల పౌరులుగా పాటించాలని నవీన్ విజ్ఞప్తి చేశారు...

# ప్రమాదవశాత్తు తెగిన రాయల చెరువు కట్టా

## కలతూరు గ్రామాన్ని సందర్శించిన కాంగ్రెస్ నేతలు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా కేవిబి పురం మండలం పాతపాలెం వద్ద గల రాయల చెరువు ప్రమాదవశాత్తు కట్ట తెగిపోవడంతో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో కలతూరు గ్రామం కలతూరు హరిజనవాడను సందర్శించి వారిని పరామర్శించి సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టి నష్టపోయిన కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని వారు కోరారు. చనిపోయిన పశుసంపదను చూసి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, జిల్లా కోశాధికారి వేలు రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శబరి రాజన్ రెడ్డి, కేవిబి పురం మండల అధ్యక్షులు శివప్రసాద్, పిచ్చాటూరు మండల అధ్యక్షులు తిరుమల, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, నాగలాపురం మండల అధ్యక్షులు షణ్ముగం, రమేష్, గోపి, సురేంద్ర, సామ్రాట్, అజిత్, సౌందర్ రాజన్, సుమన్, తదితరులు పాల్గొన్నారు...

# షణ్ముఖ సుబ్రహ్మణ్యం స్వామి కృత్తిక విశేష పూజ



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి తేరి వీధిలో వెలిసినటువంటి షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నెలవారి కృత్తిక విశేషమైన రోజుగా భావించి ప్రత్యేక పూజలు విశేషాలు అన్నదానాలు హారతులు నిర్వహించారు. ఆలయ వేద అర్చకులు ప్రసాద్ స్వామి మాట్లాడుతూ..ఈ యొక్క కార్తీక మాసం వచ్చేటటువంటి కీర్తిక ఎంతో విశేషమైన రోజుగా కృత్తిక మాసం అంటే శ్రీ శివయ్యకు కుమారుడు అయినటువంటి సుబ్రమణ్యస్వామి స్వామి కనుక దేవాలయం ఎదుట కార్తీక దీపాలు వెలిగించారు. స్వామి వారికి వెండి కవచంతో దివ్య పత్రములతో అలంకరించి పూల మాలలతో అలంకరించారు. స్వామివారికి తీర్థప్రసాదాలు భక్తులుకు పంచిపెట్టారు. నైవేద్య రూపంలో సమర్పించారు యొక్క కార్యక్రమంలో తేరు వీధి భక్తులు మహిళలు ఆలయం అర్చకులు తదితరులు పాల్గొన్నారు...

# కొండాపురంలో కోటి సంతకాలతో ప్రజా ఉద్యమం

–అన్ని వర్గాల ప్రజల మద్దతుతో కూటమి కుట్రలను తిప్పికొడదాం
–గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పిలుపు
–మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ అడ్డుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి ఒక్కరి బాధ్యత
–ఎస్ఈసి మెంబర్ కొడవలూరు దామోదర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో వాకాడు మండలం వైసీపీ అధ్యక్షుడు ఏనుగు.సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేసినందుకు నిరసనగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మేరిగా మురళీధర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో వైసిపి గూడూరు నియోజకవర్గ ఎస్ఈసి మెంబర్ కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతా..కోటి సంతకాలతో కూటమి కుట్రలను తిప్పికొడదామని వైద్య కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుందామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా భాగంగా కోటి సంతకాల సేకరణ చేపట్టి మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ అడ్డుకోవాల్సిన ఆవశ్యకతను వివరించి ప్రజా ఉద్యమానికి మద్దతు తోపాటు మండల పరిధిలోని వైసిపి నాయకులు, ఎంపీటీసీ, సర్పంచులు, ఉప సర్పంచ్లు పాల్గొన్నారు...

# కోటి సంతకాల సేకరణలో ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి

ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటరూరల్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వ పిలుపుమేరకు సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదేశాలతో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నాయుడుపేట మండలం పూడేరు పంచాయితీలోని రామారెడ్డి కండ్రిగ గ్రామంలో నాయుడుపేట ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను కోటి సంతకాలు పూర్తి చేయడం ద్వారా అడ్డుకుంటామని ఈ సందర్భంగా ఆమె అన్నారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులతో కలిసి రామారెడ్డి కండ్రిగలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపయ్య, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రమణారెడ్డి,చెంగారెడ్డి,పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

తూర్పుగోదావరి

శుక్రవారం , 7 నవంబర్, 2025




## గ్రామీణ మంచినీటి సరఫరా పై కూటమి ప్రభుత్వం శ్రద్ధ రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్



సఖినేటిపల్లి, ప్రజాభూమి ప్రతినిధి

సఖినేటిపల్లి, రామేశ్వరం, మోరి గ్రామాలలో వాటర్ ట్యాంకులకు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బర్లంక వాటర్ గ్రిడ్ నుండి రాజోలు నియోజకవర్గానికి పైపులైను ద్వారా మంచినీటి సరఫరా జరగనుంది అనిరూ. 1650 కోట్ల సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్ భాగంగా అనేక వాటర్ ట్యాంకులు నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నాం అని అన్నారు. సఖినేటిపల్లి గ్రామం చింతావారిపేట నందు 60 KL వాటర్ ట్యాంకునకు, సఖినేటిపల్లి గ్రామము దొడ్డావారి పేట నందు 40 KL వాటర్ ట్యాంకునకు, రామేశ్వరం గ్రామము ఎస్.సి కాలనీ నందు 40 KLవాటర్ ట్యాంకునకు, మోరి గ్రామము నక్కలపర్రు నందు 40 KL వాటర్ ట్యాంకునకు శంకుస్థాపన చేయడం జరిగింధి. రాజోలు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సురక్షిత మంచి నీరు అందివ్వడమే నా లక్ష్యం అని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తానని అన్నారు. రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, పారిశుధ్యం మీద పూర్తి స్థాయి దృష్టి సారిస్తున్నాని ఒక్కొక్కటిగా ప్రతి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. తదనంతరం రామేశ్వరం గ్రామం నందు దొమ్మేటి వెంకటరెడ్డి గారి రైస్ మిల్ వద్ద నూతనముగా రూ 19.20 లక్షలు ఉపాధిహామీ నిధులతో నిర్మించిన సి.సి.రోడ్ ను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాలలో ఎన్డీఏ కూటమి నాయకులు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు దాడి చిన్న బుజ్జి ఆధ్వర్యంలో జనసేనలో చేరిన 500 మంది కార్యకర్తలు

### కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన తుమ్మలపల్లి రమేష్.




జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి.

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో వైసీపీ నుండి జనసేనలోకి భారీ చేరికలు జరిగాయి. వైసీపీ నాయకులు దాడి చిన్న బుజ్జి ఆధ్వర్యంలో తుమ్మలపల్లి రమేష్ సమక్షంలో 500 మంది జనసేన పార్టీలో చేరడం జరిగింది. ముందుగా దాడి చిన్న బుజ్జి కి తుమ్మలపల్లి రమేష్ జనసేన కండువా వేసి సాధరం గా జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిలో ముందుకు సాగుతూ పార్టీని బలోపేతం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగుతామని ప్రసంగించారు. కిర్లంపూడిలో బలమైన దాడిచిన బుజ్జి పార్టీలోకి రావడం ఆనందంగా ఉందని, చిన్న బుజ్జి వారి మిగతా జనసైనికులను కలుపుకుని కిర్లంపూడి మండలంలో జనసేన పార్టీని తిరుగులేని శక్తిగా నిలుపుతారని అన్నారు. ఈ సందర్భంగా చిన్న బుజ్జి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వారి సిద్ధాంతాలు ఆశయాలు నచ్చి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ నాయకత్వంలో పనిచేయడానికి మేము జనసేన పార్టీలోకి వచ్చామని, జనసేన పార్టీని 2029 ఎలక్షన్లో తిరుగులేని శక్తిగా మరలు తిరుగులేని శక్తిగా మలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ కు డ్యామేజ్ అయిన ఇండ్లకు నష్టపరి హారం ప్రకటించండి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

ఇటీవల సంబవించిన మొంథాతుఫాన్ నేపాథ్యంలో డ్యామేజ్ అయిన ఇండ్లకు నష్టపరిహారం ప్రకటించాలని వరదముప్పికి ఉపాధి కొల్పొయిన బాధితు ల కు కరుభత్యంప్రకటించాలని అలాగేపట్టాలు కలిగి ఇండ్లస్థలాలు పొందలేని బాదితులను సేకరించిన స్థలావద్దకు తీకువెళ్ళేందుకు నవంబర్ 5 తేదిన సిపిఐ పార్టీ తలపెట్టిన వంటావార్పు కార్యక్రమం వాయిదాపడినట్లుగా గురువారం స్థనిక తాశీల్దార్ కార్యాలయాల్లో అధికారులకు బాదితులు సిపిఐ నాయకులు వినతిపత్రం ద్వారా తెలియజేసారు, ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ,,తుఫాన్ వలన కురుస్తున్న వర్షాలకారణంగా అదేరోజు కార్తీకపౌర్ణమి కావడం తో ఇండ్లస్థలాలు బాదితులు గురించి తలపెట్టిన వంటావార్పు కార్యక్రమం వాయిదా వేసునట్టుగా వాతావరణం శాఖా ప్రకటించిన 4,5తేదిలలో వర్షచూచిన రీత్యా అదేరోజు కార్తీకపౌర్ణమి కావడంతో బాదితులు పూజా కార్యక్రమంలో ఉటాలనీ స్థలావద్దకు వచ్చే అవకాశం ఉండదనే ఆలోచనతోనవంబర్ 5తేదిన జరిగేకార్యక్రమాన్ని వాయిదావేస్తున్నామని తదుపరి కార్యక్రమం తొందరలోనే ప్రకటిస్తామన్నారు ప్రస్తుతం ప్రభుత్వాంకొనేపనిలేకపోయిన గతప్రభుత్వం వందలాది ఎకరాలు కొని సిద్దంచేసిన స్థలాలను కూటమి ప్రభుత్వాం ఈవ్వడానికి తలములకలు అవుతున్నారని కాళీగాఉన్న స్థలాలను బాధితులకు అప్పగించని ప్రభుత్వ తీరుకుఈ స్థలాలు అప్పగించే బాద్యత సిపిఐ పార్టీ తీసుకుని వంటావార్పు కార్యక్రమం చేబట్టినట్టుగావివరించారు అదేవిధంగా మొంథా తూఫాన్ కారణంగా డామేజ్ అయిన యానాదులు కాలని ఇండ్లకు నష్టపరిహారం ప్రకటించిలని వరద ముప్పికి గురై ఉపాధి కోల్పొయిన బాదిలకూ కరుభత్యంప్రకటించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం చెరుకూరి గణపతి,మేకల సుబ్బారావు, మర్రి రాజు గొలుసు పద్మా మేకల ఈ ఏసురత్న తదితరులు పాల్గొన్నారు



## పారిశ్రామిక ప్రగతిలో మహిళలు భాగస్వాములు కావాలి

### యువత పరిశ్రమల స్థాపనలో ముందడుగు వేయాలి.

### రావులపాలెం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.






ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి

రావులపాలెం – యువత, మహిళలు పరిశ్రమల స్థాపనలో ముందడుగు వేసి, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించు కోవాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపు నిచ్చారు. రావులపాలెం శ్రీకృష్ణదేవరాయ కాపు కళ్యాణమండపంలో ఎంఎస్ఎమ్ అవగాహన సదస్సు జరిగింది. డీఆర్డీఏ పీడీ సాయినాథ్ జయచంద్ర, ఇండస్ట్రియల్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ, ఫిషరీస్ ఏడి వర్ధన్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాజు, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంకు మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో చాగంటి సుబ్రహ్మణ్యం, ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ, పారిశ్రామికాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, స్థానిక వనరులను వినియోగించి కొబ్బరి, అరటి, చేపల ఉత్పత్తుల ఆధారిత అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. యువత తమ కాళ్లపై తాము నిలబడాలి ప్రభుత్వం అందించే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. గ్రామీణ యువత, మహిళలు పరిశ్రమలు స్థాపించి తమ కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రుణ సదుపాయాలు, శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుంది, అని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఐపీఓ ఏర్పాటు చేసి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై మరింత అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తాం అని ఆయన చెప్పారు. ఎంఎస్ఎమ్ఈ, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎమ్ఈ వంటి పథకాల ద్వారా ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామచంద్రపురం పట్టణంలో బంద్ విజయవంతం

### – కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని – అఖిల పక్షం పోరాటం

### – కోనసీమ వద్దు కాకినాడే ముద్దు




రామచంద్రపురం , ప్రజాభూమి ప్రతినిధి.

రామచంద్రపురం నియోజక వర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని అఖిల పక్ష (జెఏసీ) కి మద్దతుగా రామచంద్ర పురం చాంబర్స్ ఆఫ్ కామర్స్ పిలుపు మేరకు వర్తక, వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు, రవాణా సంస్థలు, బార్ అసోసియేషన్ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నాయి. ఉదయం ఆరు గంటల నుండి బంద్ ప్రారంభమైంది. రాజగోపాల్ సెంటర్ వద్దు నుండి ఎల్.ఐ.సీ ఆఫీస్ వరకు వాకర్స్, ప్రజా సంఘాలు, అఖిల పక్ష నాయకులుతో కలిసి వర్తక, వాణిజ్య , విద్యా సంస్థలు వారు షాపులు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. దీంతో



జేఏసీ తలపెట్టిన గురువారం బంద్ పట్టణంలో విజయవంతం చేశారు. కోనసీమ వద్దు, కాకినాడ ముద్దు అనే నినాదాలతో పట్టణం మారు మ్రోగింది. ఈ బంద్ ను ఉద్దేశించి రామచంద్రపురం నియోజక వర్గ అఖిల పక్ష (జెఏసీ) కన్వీనర్ మాగాపు అమ్మి రాజు, కో– కన్వీనర్ బత్తుల సిద్ధూ, రామచంద్ర పురం చాంబర్స్ ఆఫ్ కామర్స్ నాయకులు పసుపు లేటి సత్తిబాబు, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవల్లి గోపాల్ రావు, వైఎస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాధంశెట్టి శ్రీధర్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అంకం శ్రీను, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు నారపరెడ్డి బలరాం, ఎస్.కె.పీ.జి.ఎన్ ట్రస్ట్ ఛైర్మన్ నాయుడు మాష్టర్, కౌన్సిలర్ మధు, రామచంద్ర పురం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట శ్రీనివాస్, సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు పి.రాము తదితరులు మాట్లాడుతూ రామచంద్రపురం నియోజక వర్గాన్ని కాకినాడ జిల్లాలో తప్పనిసరిగా విలీనం చేయాలని కోరుతూ ప్రజా ఆకాంక్ష మేరకు గత మూడు నెలలు నుండి అనేక ప్రజా ఉద్యమాలు అఖిల పక్ష (జెఏసీ) ఆధ్వర్యంలో నిర్వహించారని. జెఏసీ నాయకులు జిల్లాల నియోజక వర్గం పునర్వి విభజన సబ్ కమిటీని కలిసి వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఉప సంఘం త్వరలో నివేదిక సీఎం కి ఇచ్చి కొత్త జిల్లాలు, నియోజక వర్గాలు ప్రకటించిందని. ఈ బంద్ ద్వారా రామచంద్రపురం నియోజక వర్గ ప్రజలు ప్రభుత్వానికి తమ హెచ్చరిక తెలియజేసారని, కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని నిర్ణయం పై రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందిస్తారని నాయకులు ఈసందర్భంగా ఆశ భావం వ్యక్తం చేశారు. లేని పక్షంలో ఇప్పటికే కాకినాడ జిల్లాకు అనుకూలంగా 52 గ్రామ పంచాయతీలు, రామచంద్రపురం మున్సిపాలిటీ ఏకగ్రీవంగా తీర్మానం చేశారని. ఈ సంపూర్ణ బంద్ కు తమ మద్దతు ప్రకటించిన రామచంద్రపురం ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కొవ్వూరి తాతారెడ్డి, నాయకులు పసుపులేటి సత్తిబాబు, ప్రైవేట్ విద్యాసంస్థల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు జి.వి రావు, బార్ అసోసియేషన్, ఆటో, టాక్సీ ఆటో, రెస్టారెంట్ అండ్ హోటల్ అసోసియేషన్ వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొమ్మలపాటి సత్యనారాయణ, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. భీమ శంకరం, సిపిఐ నాయకులు శారద, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తుల వీరన్న శెట్టి, ఐఎఫ్టియు నాయకులు చింతా రాజారెడ్డి, పీ. డీ.ఎస్. యూ నాయకులు కె.నవీన్, పి.వై.ఎల్ నాయకులు వి.నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు మందపల్లి చిట్టిబాబు, సిపిఐ నాయకులు ప్రేమానందం శీలం గంగరాజు, పిల్లి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యతోనే ఉన్నత భవిష్యత్తు

### రూ.20 లక్షలతో పాలిటెక్నిక్ విద్యార్థులకు మిషన్ లు అందజేత



రామచంద్రపురం , ప్రజాభూమి ప్రతినిధి

విద్యార్థులకు వృత్తి విద్యా శిక్షణలతోనే ఉన్నతమైన భవిష్యత్తు సాధ్యమని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనలతో ఇసుజు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ శంకర్ శ్రీనివాస్, జనరల్ మేనేజర్ ఓనో సుంగ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సమకూర్చిన మూడు అధునాతన బిఎస్ 6 మిషన్లను బట్లపాలెం, ముక్తేశ్వరం, ద్రాక్షారామం పాలిటెక్నిక్ కళాశాలలకు ముఖ్యఅతిథి వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా గురువారం అందజేశారు. రామచంద్రపురం ఉపాధి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఇసుజు ప్రతినిధులు, ఉపాధి కార్యాలయం సీఈఓ రామ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాసంశెట్టి సత్యం మాట్లాడారు. రామచంద్రపురం నియోజవర్గంలో చదువు కుంటున్న విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ తో పాటు, వారి ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇప్పటివరకు 29 జాబ్ మేళాలు నిర్వహించా మన్నారు. మంత్రి సుభాష్ సూచనలతో ఇసుజు కంపెనీ ప్రతినిధులు అందజేసిన ఈ మిషన్ల ద్వారా స్కిల్ డెవలప్మెంట్ ను మెరుగుపరచుకోవాలని సూచించారు. మంత్రి సుభాష్ మాటను గౌరవించి మిషన్లు అందించిన కంపెనీ ప్రతినిధులను వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు. ఇసుజు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ కెప్టెన్ శంకర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా మంత్రి సుభాష్ సూచనల మేరకు ఈ మిషన్లు అందించడం జరిగిందన్నారు. తమ కంపెనీలో ఆంధ్రప్రదేశ్ నుంచి 83శాతం మంది ఉద్యోగులు పనిచేయడం విశేషం అన్నారు. ఉద్యోగం, ఉపాధి,నిరుద్యోగ నిర్మూలన, కోసం నిత్యం శ్రమిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి సుభాష్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే పి పి ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు,పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, కవల నానాజీ, ఏసుదాస్, పాలిటెక్నిక్ కళాశాలల సిబ్బంది, ఉపాధి కార్యాలయం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల కు ఎస్.వి.జి స్కూల్ విద్యార్థులు


ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆత్రేయపురం లో జరిగిన అండర్ 19 విభాగంలో జిల్లా స్థాయి నెట్ బాల్ పోటీల్లో రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన ఎస్విజి స్కూలు విద్యార్థులు కొప్పిశెట్టి శశాంక్, గుడివాడ తేజస్విని ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కిషోర్ తెలిపారు. వీరు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలో విజయవాడలో ఈనెల 8న జరగబోవు రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తరపున పాల్గొననున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంఈఓ బి.ప్రసాదరాజు, డైరెక్టర్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ కిషోర్, పిఈటీ ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా కేశవరపు కృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం చిత్రాడ మండలానికి చెందిన కేశవరం కృష్ణకి ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా నియమితులు అయ్యారు ,గతంలో వాసవి క్లబ్ ఆర్యవైశ్య సంఘంలో అనేక పదవులు చేపట్టారు, పిఠాపురం నియోజకవర్గంలోని ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆర్యవైశ్య సంఘం తరఫున నేనున్నానంటూ ముందుండి ప్రతి వ్యక్తిని ఆదుకుండే వ్యక్తి కృష్ణ ఇలాంటి వ్యక్తికి ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య ఫెడరేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షునిగా పదవి వరించి, చాలా ఆనందంగా ఉందని ప్రముఖులు అభినందనలు తెలిపారు, కృష్ణ మాట్లాడుతూ ఈ పదవ రాడానికి నేను చాలా కష్టపడ్డాను ఈ కష్టానికి తగ్గ ఫలితం లభించింది. ఆ పరమశివుడు ఆశీర్వదించాడు అమ్మ శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారు ఆదరించారు. పదవి వచ్చింది. అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఆర్యవైశ్య సంఘంలో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు కూటమి నాయకులు. మరియు వాసవి క్లబ్ స్థానికులు మిత్రులు అభినందనలు తెలియజేశారు.

## ప్రవచనకర్త యం.శుభగీత చేతుల మీదుగా 200 మందికి మహిళలకు చీరల పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం


కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణానికి చెందిన కృప ప్రార్థన మందిరం ప్రవచనకర్త యం.శుభగీత తన సొంత ఖర్చులతో తన గ్రామమైన పెద్దాపురం మండలం సిరివాడ తన సొంత పొలం నందు సుమారు 200 మంది మహిళలకు ఉచితంగా చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవచనకర్త యం.శుభగీత మాట్లాడుతూ యేసుప్రభు నీ పొరుగు వారిని ప్రేమించమన్నారు అనే సందేశాన్ని ప్రజలోకి తీసుకెళ్లే భాగంగా సిరివాడ గ్రామంలో తన సొంత పొలంలో సుమారు 200 మంది స్త్రీలకు చీరల పంపిణీ చేయడం జరిగిందని, అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశామని తెలియజేశారు. జనవరి 15వ తేదీన యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ గ్రామంలో క్రైస్తవ మహాసభలు నిర్వహిస్తున్నారని ప్రజలు అందరూ దానికి విచ్చేసి క్రీస్తు ప్రేమను పొందగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో దైవ సేవకులు, సంఘ కాపరులు, అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 10 కోట్ల విలువగల వంట నౌకరీ కి ఇచ్చిన భూమిని స్వాధీనం చేసుకున్న వాడపల్లి దేవస్థానం

ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం – డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో గతంలో వంట నౌకరీ కొరకు ఇచ్చిన భూమిని వారు



సరిగా చేయనందున సి.సి.ఎల్.ఏ వారి ఉత్తర్వులు మేరకు 7 ఎకరాల 21 సెంట్ల భూమిని ఆలయ దేవస్థాన అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆలయ దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు వెల్లడించిన వివరాల ప్రకారం వాడపల్లి గ్రామంలో 27/2 సర్వే నెంబరులో 2 ఎకరాల 60 సెంట్ల భూమి, 48/4ఎ సర్వే నెంబరులో 4 ఎకరాల 61 సెంట్లు భూమిని గతంలో వంట నౌకరి నిమిత్తం ఇవ్వడం జరిగిందని, అయితే సదరు వ్యక్తులు వంట నౌకరీ సరిగా చేయనందున సీ.సీ.ఎల్.సి వారి ఉత్తర్వుల మేరకు తిరిగి భూములను దేవస్థానం వారు స్వాధీనం చేసుకున్నారు. గౌరవ హైకోర్టు, సి.సి.ఎల్.ఏ తీర్పు నిమిత్తం ఈ భూములు స్వాధీనం చేసుకున్నట్టు దేవస్థాన అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ సహాయక కమీషనర్ వి. సత్యనారాయణ, మండల రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677

# ఏలూరు కార్పెట్ రంగానికి పూర్వవైభవం తీసుకువస్తాము

- ఒక జిల్లా, ఒక ఉత్పత్తి (వన్ డిస్ట్రిక్ట్, వన్ ప్రోడక్ట్) కేంద్రప్రభుత్వం నుండి ఏలూరు జిల్లా తివాచీ రంగానికి గుర్తింపు
- ఆధునిక టెక్నాలజీని, మంచిడిజైన్లు, రంగురంగులు నాణ్యతతో కార్పెట్లు తయారీకి ప్రాధాన్యతను ఇవ్వాలి
- కార్పెట్ వీవర్సు కోపరేటివ్ సేల్స్ అండ్ పర్చేజీ సెంటరు మరియు ఏలూరు అసోసియేషన్ మాన్యుఫాక్చరింగు సెంటరును సందర్శించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

స్థానిక పెన్షన్ లైను లక్ష్మీవారపుపేటలో గురువారం ఏలూరు పైల్ కార్పెట్ వీవర్సు కోపరేటివ్ సేల్స్ అండ్ పర్చేజీ సెంటరు మరియు ఏలూరు అసోసియేషన్ మాన్యుఫాక్చరింగు సెంటరును సందర్శించి, పైల్ కార్పెట్ సొసైటీలో కొత్తగా ఏర్పాటు చేసిన రెండు లూమ్స్ (ఆధునిక మగ్గాలు) ను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ప్రారంభించారు. తయారీ అవుతున్న కార్పెట్లను, తయారు చేసిన కార్పెట్లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముడి సరుకును ఎక్కడ నుండి తెస్తారు, రోజుకు ఎంత మంది పనిచేస్తున్నారు, మొత్తం శ్రామికులు ఎంతమంది ఉన్నారని, రోజుకు ఎంతమంది వచ్చి కొనుగోలు చేస్తున్నారని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఒక జిల్లా, ఒక ఉత్పత్తి (వన్ డిస్ట్రిక్ట్.. వన్ ప్రోడక్ట్) కేంద్రప్రభుత్వం నుండి ఏలూరు జిల్లా తివాచీ రంగానికి గుర్తింపును ఇచ్చారని తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఏలూరు కార్పెట్ రంగానికి పూర్వవైభవం తెచ్చేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషిచేస్తుందన్నారు. ఆధునిక టెక్నాలజీని, మంచి డిజైన్లు, ఆకర్షణీయమైన రంగులు, నాణ్యతతో కార్పెట్లు తయారీకి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించామని తెలిపారు. ఏలూరు జిల్లాలో కార్పెట్ రంగ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కావలసిన సహాయ, సహకారాలు అందించుటకు సిద్ధంగా ఉన్నామన్నారు. 100 మంది శ్రామికులకు శిక్షణ కార్యక్రమాలు, కొన్ని సౌకర్యాలు కావాలని విన్నవించుకున్నారని పూర్తి స్థాయిలో నివేదికను జిల్లా జాయింటు కలెక్టరు ఇవ్వాలని, జిల్లా పరిశ్రమల శాఖ జియంకు ఆదేశించారు. వారు కోరుకున్న సౌకర్యాలు కల్పించుటకు చర్యలు తీసుకుంటామని, ఏలూరు కార్పెట్ రంగం అభివృద్ధికి మరింతకృషి చేస్తామని అన్నారు. పరిశ్రమలు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, అన్ని విధాలుగా ప్రోత్సహించుటకు జిల్లా యంత్రాంగానికి ఎప్పటికప్పుడు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తుందని తెలిపారు. పరిశ్రమలు అభివృద్ధిచెందితేనే యువతీ, యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. జిల్లాలో సన్న, చిన్న పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు స్థాపనకు యువత ముందుకు రావాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలు, రుణాలు, సబ్సిడీలు అందజేసి ప్రోత్సాహిస్తామని తెలిపారు. ఏలూరు పైల్ కార్పెటు వీవర్స్ కో-ఆపరేటివ్ పర్చేస్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్ ప్రెసిడెంటు ఇంతియాజ్ అహ్మద్, సొసైటీ డైరెక్టరు మహమ్మద్ అక్బరు, సంఘ సభ్యులు కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి కి తమ సమస్యలను వివరించారు. సంఘానికి చెందిన 100 మంది శ్రామికులకు 30 మందికి ఆరునెలలు చొప్పున 18 నెలలు పాటు డిపార్ట్మెంటు తరపున శిక్షణ ఇవ్వాలని కోరారు. వర్కుషాపులలో ఒక వర్కుషాపును అనధికారికంగా ఆక్రమించి, ఇతర వ్యాపారాలు నిర్వహిస్తున్నారని చర్యలు తీసుకుని షాపును తిరిగి తమకు అప్పజెప్పాలని కోరారు. సంఘానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఖమరియా భదోహి నుండి మంచి ఆర్డర్లు వస్తున్నాయని, భవిష్యత్తులో కూడా ఎక్కువ ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందని, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుటకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమలు కేంద్ర జియం పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు, తహశీల్దారు కె.గాయత్రీదేవి, సొసైటీ డైరెక్టరు మహమ్మద్ అక్బరు, అసోసియేషన్ ప్రెసిడెంటు ఇంతియాజ్ అహ్మద్, జిల్లా పరిశ్రమలు కేంద్ర, సొసైటీ, సచివాలయ ఉద్యోగులు, శ్రామికులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరుకుమిల్లి గ్రామం ఉప్పుటేరు ముంపుకు శాశ్వత పరిష్కారం

### -52 లక్షల నిధులు మంజూరు

ప్రజా భూమి ప్రతినిధి - ఆకివీడు



ఉప్పుటేరు ముంపు చెరుకుమిల్లి గ్రామానికి శాశ్వత పరిష్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్ శాసన సభ డిప్యూటీ స్పీకర్ మరియు ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు కనుమూరి రఘురా మకృష్ణంరాజు సిఫారసు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 52 లక్షల 15 వేల రూపాయలు నిధులను మంజూరు చేశారు. దీనికి సంబంధించిన జీవోను క్యాంపు కార్యాల యం నుండి విడుదల చేశారు. ఈ మేరకు ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా ఉండి నియోజకవర్గం ఆకివీడు మండలం చెరుకుమిల్లి గ్రామం ముంపు ప్రాంత వాసులు పడుతున్న దీర్ఘకాలిక సమస్యల నుండి శాశ్వత పరిష్కారం కలుగుతుందని, ఉప్పుటేరు వరద ఎంత తీవ్రత ఉన్నా చెరుకు మిల్లి గ్రామానికి పూర్తి రక్షణ కలుగుతుందని అన్నారు. అనంతరం సంబంధిత అధికారులకు వారం రోజుల్లో పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఆ గ్రామంలో ప్రజలు ఉప్పుటేరు వరద కారణంగా గత 75 సంవత్సరాల నుంచి ముంపు గురి అవుతూ అనేక విధాలుగా ఆస్తులు మరి యు పంటలు నష్ట పోతున్నామని ఎలక్షన్ టైం లో రఘురామకృష్ణ రాజు దృష్టికి తీసుకెళ్లామని అప్పుడు ఆయన మీ గ్రామానికి ఎటువంటి నష్టం కలగకుండా చూస్తామని మాట ఇచ్చారని ఇచ్చిన మాట నెరవేర్చినందుకు మా గ్రామ ప్రజలందరం ఋణపడి వుంటామని అన్నారు.

## పాలకొల్లులో 8 నుంచి జాతీయ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఈనెల 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జ్యోతి స్థాయి సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ పోటీలు చెరుకూరి బుద్ధ అవతారం రాజు మెమోరియల్ టెన్నిస్ టోర్నమెంట్ పేరుతో నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు తెలిపారు. పోటీలు కాస్మో కల్చరల్ కాంప్లెక్స్ ఆవరణలోను, టౌన్ హాల్ ఆవరణ లోను, నరసాపురం లోను నిర్వహిస్తామని తెలిపారు. పోటీలకు జాతీయస్థాయిలో మంచి ర్యాంకులు సాధించిన క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. 14వ తేదీన బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. పోటీలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర జలవనుర్ల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఆర్డిఓ దాసిరాజు హాజరవుతున్నారు అని తెలిపారు. మీడియాతో మాట్లాడిన వారిలో జీవి ఎస్ ఎన్ రాజు, ఆర్ సత్యనారాయణ రాజు, రమేష్ రాజు, సూరిబాబు రాజు వున్నారు.

## కనకదుర్గాదేవి ఆలయంలో వైభవంగా దీపోత్సవం కార్యక్రమం

### ఆలయ కమిటీ సభ్యులు తోట రామకృష్ణ, కొండేటి హనుమంతు దంపతులు ప్రత్యేక పూజలు




ప్రజా భూమి ప్రతినిధి- దెందులూరు

మండలంలోని గోపన్నపాలెం కనకదుర్గాదేవి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా మహిళలు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోపన్నపాలెం గ్రామానికి చెందిన జనసేన యువనాయకులు కనకదుర్గమ్మ దేవి ఆలయ సభ్యులు తోట రామకృష్ణ దంపతులు, మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు సునీత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి కార్తీక మాసం సందర్భంగా దీపారాధన మహోత్సవాన్ని నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలలో స్వచ్ఛంద సేవా సంస్థను విస్తరింప చేస్తాం

- హార్ట్స్ అఫ్ఫైర్స్ మరియు హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ
- గిరిజన ప్రాంతంలో వేలాది బోర్లకు ప్రాధాన్యత ఇస్తున్నాం



ప్రజా భూమి ప్రతినిధి- జీలుగుమిల్లి

మండలంలోని దర్భగూడెం గ్రామంలో హార్ట్స్ అఫ్ఫైర్స్ మరియు హోప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ "మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఎంతో ప్రోత్సాహకరమైనవి. స్వయం ఉపాధితో మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో హోప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు గడ్డం జాషువా మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో వేలాది బోర్లు వేయించడానికి ప్రాధాన్యతిస్తున్నామన్నారు. ఈ సమస్యను 2002 స్థాపించి గత 23 సంవత్సరాల నుండి తమ సంస్థ ద్వారా వేలాది కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. విదేశీ సంస్థల ద్వారా అవకాశం కల్పించారని వాటి ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు ఎజ్రా శాస్త్రి, రామయ్య పాలెం ఎంపీటీసీ నాలి శ్రీను,కూటమి నాయకులు సొసైటీ అధ్యక్షులు అక్కిశెట్టి, ప్రసాద్, హనుమంతరావు, గంగిరెడ్డి, సాంబ, పద్దం వెంకటకృష్ణ, చిరంజీవి, బొర్ర సురేష్, కలపాల రాము, దోసర సన్యాసి, పులగం సుబ్బారెడ్డి, హాస్పటల్ సిబ్బంది,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంచి కామాక్షి ఆలయంలో కార్తీక శోభాయ మానం

ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట



కామవరపుకోట మండలం ఆడమిల్లి శ్రీ కంచి కామాక్షి దేవి ఏకాంబరేశ్వర స్వామి దేవాల యంలో కార్తీకమాస మహోత్సవాల్లో భాగంగా కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని ఆడమిల్లి పంచాయతీ సర్పంచ్ గూడపాటి కేశవరావు కార్తీక పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. కోటి దీపోత్సవ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కేశవరావుని శ్రీ కంచి కామాక్షి దేవి ఏకాంబరేశ్వర ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ పడగాసాయి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య ఆలయ మర్యాదలతో సర్పంచ్ గృహము నుండి దీప అలంకరణ ఒత్తులు తలపై పెట్టు కుని సర్పంచ్ కేశవరావు నడవగా, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముందుగా ఆలయ మర్యాదలతో శ్రీ కంచి కామాక్షి దేవి ఎకాంబరేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ పారేపల్లి రామబ్రహ్మం తోడు రాగా సర్పంచ్ కేశవరావుని భక్తులు ఆహ్వా నించడం జరిగింది. కేశవరావు దంపతులు కంచి కామాక్షి దేవి అమ్మవారికి గ్రామ పంచాయితీ ప్రజల కొరకు, వారి క్షేమం కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించి కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక పూజల్లో భాగంగా గోపూజ, జ్వాలాతోరణం, ఊయల సేవ పల్లకి సేవ కన్నుల పండుగగా అత్యంత వైభవంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ పడగా సాయి కృష్ణమాచార్యులు ఈ కార్తీక మాస పౌర్ణమి యొక్క ఆవశ్యకతను గ్రామస్తులకు వివరించడం జరిగింది. గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. తదనంతరం గ్రామస్తులందరికీ సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.

## రాయంకుల ఆధ్వర్యంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడికి సన్మానం

ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట



మండల వైసీపీ అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇటీవల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా నియమితులైన పడిగి అంజిని గురువారం ఘనంగా సన్మానించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం వైసీపీ నాయకులు అందరూ రాయంకుల ఆధ్వర్యంలో అంజిని ఘనంగా సన్మానించారు. ఎస్సీ, ఎస్టీ, బడులు, బలహీన వర్గాలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే న్యాయం జరిగిందని రాయంకుల తెలిపారు. కార్యక్రమంలో రాయకుల సత్యనారాయణ, జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ, కామవరపుకోట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ నానాది సాగర్ కిరణ్, మెరుగు బాబురావు, శిరిశెట్టి సిద్ధిరా, యానాద్రి పీటర్, మానుకొండ దేవరాజు, తమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం, బొల్లు సత్యనారాయణ, సుధా, రాజకుమార్, అచ్చయ్య, రోహిత్, ప్రశాంత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటిసంతకాల సేకరణ

### దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బాయి చౌదరి



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం 7 - 11- 2025 శుక్రవారం మరియు 8 - 11- 2025 శనివారం తేదీల్లో దెందులూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించాలని దెందులూరు మాజీ శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి పిలుపునిచ్చారు. ఆయా గ్రామాల్లోనీ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు అందరూ తప్పనిసరిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

## చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ విజయ రాజును పరామర్శించిన బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నౌడు వెంకటరమణ

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత, చింతలపూడి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కంబంపాటి విజయరాజు ఇటీవల కోయంబత్తూర్ లో కిడ్నీ సమస్యతో ఆపరేషన్ చేయించుకుని ఏలూరులోని డి మార్ట్ సమీపంలో ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ విజయరాజును పరామర్శించారు. ఉంగుటూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీసీ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు నౌడు వెంకటరమణ విజయరాజును పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. వీరితో పాటు దెందులూరు జడ్పిటిసి నిట్టా లీలా నవకాంతం, లింగపాలెం, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట, ఏలూరు ,దెందులూరు, నియోజకవర్గాలకు చెందిన వైసీపీ నాయకులు ,కార్యకర్తలు పరామర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ సెక్రటరీ చాటకుర్తి సుభాష్ ( అంబికా సుభాష్), వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ జనరల్ సెక్రటరీ మరడాని అనిల్ కుమార్, విజయరాయి గ్రామానికి చెందిన వైసీపీ బీసీ నాయకులు, దెందులూరు నియోజకవర్గం వైసీపీ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు మట్టా రవిశంకర్ గౌడ్, వైసీపీ యువనేత తాళ్లూరు రమేష్ పలువురు వైసిపి నేతలు కంభంపాటి విజయరాజును పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 100 సిమెంట్ బస్తాలు అందజేత




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లులో ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ అసోసియేషన్ నూతనంగా నిర్మిస్తున్న ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణానికి అవసరమైన 100 సిమెంట్ బస్తాలను ధర్మారావు ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో భాగంగా అందజేయడం జరిగింది. మంత్రి, ధర్మారావు ఫౌండేషన్ చైర్మన్ రామానాయుడును సంఘ భవన నిర్మాణానికి సిమెంట్ బస్తాలను ధర్మారావు ఫౌండేషన్ నుంచి ఇప్పించమని కోరగా సమకూర్చారు. సిమెంట్ బస్తాలను ఫౌండేషన్ సభ్యులు ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ తమ సంఘ భవన నిర్మాణానికి సిమెంట్ బస్తాలు ఇప్పించాలని కోరగా వెంటనే ఇచ్చే ఏర్పాటు చేస్తానని చెప్పి పంపించినందుకు మంత్రి రామానాయుడు కు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రావూరి వెంకట అప్పారావు, పీతల శ్రీనివాస్, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, మేడిశెట్టి కేశవ మరియు అసోసియేషన్ ప్రెసిడెంట్ నేలం రవి అధికారి పవన్ కుమార్ బొప్పే దుర్గాప్రసాద్ షణ్ముఖరావు జిఎస్ఎన్ వల్లూరి రామబ్రహ్మం కెల్లా శేషు చెరుకూరి అంజి గుట్టుపల్లి యేసు రాజు బిరుదుకోట సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓస్లో సైన్స్ పార్క్ ను సందర్శించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి - ఏలూరు జిల్లా



నాలెడ్జ్ ఎక్స్చేంజ్" ప్రోగ్రాంలో భాగంగా నార్వేలో పర్యటిస్తున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఇతర భారత ఎంపీల బృందం బుధవారం ఉదయం ఓస్లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నడుస్తున్న నార్వేజియన్ డే కేర్ సెంటర్ ను సందర్శించారు. డే కేర్ అనేది నార్వేలో పిల్లలకు హక్కుగా అమలు చేస్తున్న విషయాన్ని, డే కేర్ వ్యవస్థ నడుస్తున్న తీరును అక్కడి సిబ్బంది ఎంపీలకు వివరించారు. ఆనంతరం ఓస్లో మేయర్ "అన్నే లిండ్‌బో"తో సమావేశమై పట్టణ పరిపాలన, పరిశుభ్రత, పన్నుల విధానంలో అనుసరిస్తున్న పద్ధతులను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం సమయంలో టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, మీడియా సైన్స్, హెల్త్, క్లైమేట్, ఎనర్జీ, నానోటెక్నాలజీ వంటి రంగాలకు చెందిన 300కు పైగా కంపెనీలున్న ఓస్లో సైన్స్ పార్క్ ను ఎంపీల బృందం సందర్శించింది. ఆవిష్కరణలకు తోడ్పడటం, పరిశోధనలను వాణిజ్యీకరించడం, వృద్ధి చెందుతున్న కంపెనీలను మరింత ప్రోత్సహిస్తున్న విధానాలను అధికారులు, సంస్థల ప్రతినిధులు భారత ఎంపీలకు వివరించారు. అనంతరం భారత ఎంపీల బృందం బుధవారం సాయంత్రం నార్వేలోని మరో ప్రధాన నగరమైన ట్రోంసో కి పయనమయ్యారు. గురువారం ట్రోంసో నగరంలో జరిగే ఆర్కిటిక్ కౌన్సిల్ సమావేశం, పోలార్ ఇన్స్టిట్యూట్, సీ ఫుడ్ కౌన్సిల్ సందర్శన సహా పలు కార్యక్రమాల్లో భారత ఎంపీలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

శుక్రవారం 7, నవంబర్ 2025

## టిబిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్



ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయగూడెం

పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఆధ్వర్యంలోని టిబిఆర్ ఫౌండేషన్ ద్వారా స్థానిక డిగ్రీ కళాశాల విద్యార్థులకు క్రీడా పరికరాలను అందించారు. స్థానిక డిగ్రీ కళాశాలలో గురువారం జరిగిన పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ క్రీడలు శరీరానికి, మనసుకీ కూడా బలాన్ని ఇస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తి మరింత పెంపొందించుకోవాలని బాలరాజు అన్నారు. అభ్యాసం జ్ఞానం ఇస్తుందని, క్రీడలు జీవన నైపుణ్యాలు నేర్పిస్తాయని అన్నారు. కిట్స్ ద్వారా గెలుపు కోసం మాత్రమే కాక, ఆత్మవిశ్వాసం కోసం కూడా కృషి చేయాలి అన్నారు. మన యువత క్రీడల్లో ముందుకు రావాలని, దేశాన్ని, రాష్ట్రాన్ని గర్వపడేలా చేయాలని బాలరాజు సూచించారు. క్రీడలు ఓటమి, గెలుపు రెండింటినీ అంగీకరించడం నేర్పిస్తాయని, అదే నిజమైన జీవిత పాఠం అని బాలరాజు అన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టు భావన లాంటి విలువలు పెంపొందుతాయన్నారు. ఈ ప్రాంతం నుండి భవిష్యత్తులో జాతీయ స్థాయిలో ఆడే ఆటగాళ్లు రావాలని ఆశిస్తున్నానని బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థిపై ఉంది ఉప రవాణా కమిషనరు షేక్ కరీమ్ అన్నారు. గురువారం ఏలూరు జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలపై తమ వాహన తనిఖీ అధికారులు అవగాహన కల్పించినట్లు కరీమ్ తెలియచేశారు. రహదారి నియమ నిభందనలు పాటించకపోవడం వాహన చోదకులతో పాటూ ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదమన్నారు. రహదారి నియమాలను ప్రతిఒక్కరు పాటించడం ద్వారా ప్రమాదాల సంఖ్యను తగ్గించగలమని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలను ఇస్తే తల్లిదండులపై కేసులు నమోదు చేస్తామన్నారు, అలాగే హెల్మెట్లు, సీట్ బెల్టును ధరించి మాత్రమే వాహనాలు నడపాలన్నారు. రాష్ మరియు నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన ఎందరో యువకులు తమ శరీర భాగాలను మరియు ప్రాణాలను పోగొట్టుకుని వారి తల్లిదండ్రుల జీవితాల్లో చీకట్లను నింపారని తెలిపారు. ట్రిపుల్ డ్రైవింగ్ చేయరాదని, ద్విచక్ర వాహనం కేవలం ఇరువురు మాత్రమే ప్రయాణించడానికి రూపొందించబడింది, కానీ కొందరు ట్రిపుల్ డ్రైవింగ్ చేస్తూ అదుపు తప్పి ప్రాణాలను కోల్పోతున్నారని డీటీసీ తెలిపారు. పద్దెనిమిదేళ్ళు నిండిన ప్రతి విద్యార్థి డ్రైవింగ్ లైసెన్స్ ను తప్పక పొందాలని, రహదారి నియమాలను పాటిస్తూ రహదారి ప్రమాదరహిత దేశాన్ని నిర్మించడం భావితరంపై ఆధారపడి ఉందని కరీమ్ అన్నారు. విద్యార్థులు కూడా రహదారులపై నిర్లక్ష్యముగా వాహనాలను నడపడం శోచనీయమన్నారు. ప్రతి పౌరుడు తమ హక్కులతో పాటుగా తమ విధులను, రహదారి నియమాలను పాటించిన నాడే ఆరోగ్యకరమైన సమాజాన్ని చూడగలమని డీటీసీ కరీమ్ అన్నారు.

## చిన్నారుల నడుమ సర్పంచ్ అమల మోహన్‌రావు పుట్టినరోజు వేడుకలు

ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు



ఏలూరు రూరల్ మండలం కొక్కిరాయ లంక గ్రామ సర్పంచ్ వైఎస్ఆర్సిపి నేత తోకల అమల మోహన్ రావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు వివిధ రంగాల ప్రముఖులు, ప్రతినిధులు ,ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, సర్పంచులు, వార్డు మెంబర్లు ,ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలు సర్పంచ్ అమలరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.

### జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా

## సామాజిక కార్యక్రమాలతో క్యాన్సర్‌పై పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తున్న 'ఆశ్రం'





ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

ఆంధ్రప్రదేశ్లో ప్రముఖ మల్టీ స్పెషాలిటీ హెల్త్ కేర్ సంస్థగా గుర్తింపు పొందిన ఆశ్రం ఆసుపత్రులు, రోగి సంరక్షణ, వైద్య విద్య మరియు సామాజిక భాగస్వామ్యంలో నిరంతరం కొత్త ప్రమాణాలను సృష్టిస్తున్నాయి. విశిష్ట వైద్య సేవల వారసత్వంతో ముందుకు సాగుతున్న ఆశ్రం క్యాన్సర్ కేర్ యూనిట్, అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఆంకాలజిస్టుల బృందం, సానుభూతితో కూడిన చికిత్స ద్వారా సమగ్ర క్యాన్సర్ సేవలను అందిస్తోంది. పశ్చిమ గోదావరి ప్రజలకు ఆశాకిరణంగా నిలుస్తున్న ఈ విభాగం, ఆధునిక సాంకేతికతను మానవతా స్పర్శతో మిళితం చేస్తూ క్యాన్సర్ నిర్ధారణ మరియు చికిత్స ఫలితాలను మెరుగుపరచడంలో కృషి చేస్తోంది.ప్రతి సంవత్సరం నవంబర్ 7న జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం జరుపుకుంటారు. క్యాన్సర్ పెరుగుతున్న భారాన్ని గుర్తుచేసి, ప్రారంభ దశలో గుర్తింపు ఎంత ముఖ్యమో తెలియజేయడానికి ఈ రోజు ఒక సముచితమైన వేదికగా నిలుస్తుంది. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 14 లక్షలకుపైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్లో కూడా క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరుగుతుండటంతో, అవగాహన మరియు నివారణ అత్యవసర ప్రజారోగ్య అవసరాలుగా మారాయి. ఈ రోజు, ప్రజలు మరియు వైద్య సమాజం కలిసి ముందస్తు చర్యలు, ప్రారంభ దశలో నిర్ధారణను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తుంది. ఈ దిశగా, ఆశ్రం క్యాన్సర్ కేర్ నవంబర్ 5, 2025న క్యాన్సర్ అవగాహన క్విజ్ పోటీని వైద్య, అనుబంధ ఆరోగ్య విద్యార్థుల కోసం నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానం మరియు అకడమిక్ ప్రతిభను ప్రోత్సహించారు. అవగాహనను మరింత విస్తరించేందుకు, నవంబర్ 6న ఉదయం 8 నుండి 9 గంటల మధ్య ఏలూరు కొత్త బస్ స్టాండ్లో ఫ్లాష్మాబ్ కూడా నిర్వహించబడింది. విద్యార్థులు మరియు ఆంకాలజీ బృందం చురుకైన పాత్రతో పాల్గొన్న ఈ కార్యక్రమం ప్రజల దృష్టిని ఆకర్షించింది. “అవగాహనే నివారణకు మొదటి అడుగు. క్యాన్సర్ను ప్రారంభ దశలో గుర్తించడం ప్రాణాలను కాపాడగలదు. లక్షణాలు మరియు స్క్రీనింగ్ పరీక్షల గురించి ప్రజలు తెలుసుకోవడం మన అందరి బాధ్యత,” అని డాక్టర్ శైలజా సూర్యదేవర, సర్జికల్ ఆంకాలజిస్టు, ఆశ్రం క్యాన్సర్ కేర్ పేర్కొన్నారు.ఆశ్రం క్యాన్సర్ కేర్లో అధునాతన నిర్ధారణ పరికరాలు, రేడియోథెరపీ వ్యవస్థలు, రోబోటిక్ సహాయక శస్త్రచికిత్సలు, మాలిక్యులర్ పాథాలజీ డా.ఎం ఉమారాణి, మరియు బహుళ రంగ నిపుణుల సమన్వయ బృందం వంటి ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. ఈ సమగ్ర వైద్య వాతావరణం ద్వారా చికిత్స మాత్రమే కాకుండా రోగులకు ధైర్యం, నమ్మకం, ఆశను కూడా పునరుద్ధరించడంలో ఈ కేంద్రం ముందంజలో ఉంది. ఆసుపత్రి విజన్పై మాట్లాడిన డాక్టర్ కె. హనుమంతరావు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఏఎస్ఆర్ఎమ్ హాస్పిటల్స్, “ఆశ్రం ఎల్లప్పుడూ ఆరోగ్య సేవలు, వైద్య విద్యలో ముందంజలో ఉండేందుకు కృషి చేస్తోంది. త్వరలో ప్రారంభమవనున్న ఆశ్రం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ఆంకాలజీతో పాటు వివిధ సవాళ్ల వైద్య చికిత్సలకు ప్రపంచస్థాయి సేవలను అందించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి నగరాల్లో అందుతున్న నాణ్యతా ప్రమాణాలను ఇప్పుడు ఎలూరులో అందించబోతున్నాం.” అని తెలిపారు. విద్య, అవగాహన, మరియు వైద్య సాంకేతికతలో నూతనత్వాన్ని సమన్వయం చేస్తూ, ఆశ్రం హాస్పిటల్స్ కేవలం వ్యాధులను చికిత్స చేయడం మాత్రమే కాదు జీవితాలను మార్చడమే తమ ధ్యేయంగా కొనసాగుతోంది. ఈ జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా, ఆశ్రం క్యాన్సర్పై ప్రతి దశలో నివారణ నుండి చికిత్స వరకు తన అంకిత భావాన్ని మరోసారి పునరుద్ఘాటిస్తోంది, గోదావరిజిల్లా ప్రజల ఆరోగ్యం మరియు శ్రేయస్సుపై దీర్ఘకాల ప్రభావాన్ని సృష్టిస్తోంది. ఈ కార్యక్రమంలో మెడికల్ అంకాలజిస్ట్ డా సింధు, డా సారధి, సర్జికల్ అంకాలజిస్ట్ డా శైలజ, డా చంద్ర శేఖర్, రేడియోషన్ అంకాలజిస్ట్ డా కణ్మణి, డా మౌనిక, డా ధాత్రి ఆశ్రం మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డా చేబ్రోలు శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ డా ఎస్. వేణుగో పాల్ రాజు, మెడికల్ సూపరింటెండెంట్ డా శాంతయ్య, డిప్యూటీ మెడికల్ సూపరింటెం డెంట్ డా. పి. హరీష్ గౌతమ్ గ్రూప్ సి.ఒ.ఒ రాజరాజన్, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.


## 8న జంగారెడ్డిగూడెంలో జరిగే రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా



ఈనెల 8న జంగారెడ్డిగూడెంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం ఏలూరు అన్నే భవనంలో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ 8వ తేదీ ఉదయం 9:30 గంటలకు జంగారెడ్డిగూడెంలోని రోటరీ క్లబ్ హాలులో మహాసభ ప్రారంభం అవుతుందని చెప్పారు. రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు మరియు జిల్లా రైతు సంఘం నాయకులు, జిల్లా నలుమూలల నుండి రైతు ప్రతినిధులు పాల్గొంటారని వివరించారు. ఈ మహాసభలో జిల్లాలోని రైతాంగ సమస్యలపై తీర్మానాలు ఆమోదించడంతోపాటు నూతన కమిటీ ఎన్నిక ఉంటుందని చెప్పారు. జిల్లాలో రైతాంగ సమస్యలపై రైతు సంఘం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందని, ఫలితంగా అనేక రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు. ఈ మహాసభలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు. రైతు సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, జిల్లా కమిటీ సభ్యులు గుర్రం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ వైర్లు తగిలి లారీ దగ్ధం



ప్రజాభూమి ప్రతినిధి – పెదపాడు

ఏలూరు జిల్లా పెదపాడు మండలం సత్రంపాడు ఇండస్ట్రియల్ ఎస్టేట్లో ధర్మకోల్ షీట్స్ లోడుతో వెళ్తున్న లారీ కరెంటు తీగలకు తగిలింది. దాంతో లారీ మొత్తం ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దగ్ధమైన లారీ ఏపీ 39 డబ్ల్యు ఏ 8992 గా అధికారులు గుర్తించారు ఏలూరు మూడో పట్టణ సీఐ కోటేశ్వరరావు ఘటన స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమాచారం అందుకున్న ఏలూరు ఫైర్ సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకునీ మంటలను ఆర్పివేశారు. వైర్లు కిందకి ఉండటం వల్లలారీ ధర్మకోల్ సీట్లు కావడంతో వెంటనే మంటలు వ్యాపించినట్లు చుట్టుపక్కల వారు చెప్తున్నారు.



## రెజ్లింగ్ రాష్ట్ర అబ్జర్వర్‌గా పిడి రమేష్

ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్ 14 అండర్ 17రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు రాష్ట్ర అబ్జర్వర్ గా గోపన్న పాలెం ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమేష్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. కృష్ణాజిల్లా నున్నలో జరిగే రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో అబ్జర్వర్ గా విధులు నిర్వహిస్తారు. రెజ్లింగ్ పోటీలు మూడు రోజులు పాటు జరుగుతాయి.

## స్వగ్రామాభివృద్ధికి కృషి : రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ భాజపా నాయకుడు వీరా జయ రామాంజనేయులు (వీరాజీ) స్వగృహానికి వచ్చిన ఆయనకు స్థానిక నాయకులు స్వాగతం పలికారు అనంతరం యలమంచిలి మండలంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఆయన చర్చించారు తదుపరి దొడ్డిపట్ల ఏటిగట్టు కళ్యాణమండపం గుంపర్రు గ్రామం ఏ ఏం సి డైరెక్టర్ జడ్డు లక్ష్మీ తులసి అమ్మాజీని కలిసి అభినందనలు తెలియజేసి వారి స్వగ్రామమైన నార్నిమెరక పంచాయతీ గమ్మళ్ళపేటలో శాసనమండలి సభ్యులు బొర్రా గోపి మూర్తి గారితో కలిసి గ్రామస్తులతో మాట్లాడి జన్మభూమి అభివృద్ధికి ఇరువురు కలిసి



కృషి చేస్తామని చెప్పారు అనంతరం గ్రామస్తులు ఇరువురిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు అల్లూరి పద్మా వర్మ మండల ఇన్చార్జి బి మాధవీలత దొంగ నరసింహ కుమార్ నామన శ్రీనివాస్ కారిచర్ల విష్ణుపతంజలి కుక్కల కేశవరావు జడ్డు రామకృష్ణ ఎర్రంశెట్టి కృష్ణ భగవాన్ ఇల్లంగి దశరథ రామయ్య బండి సత్యనారాయణ పిల్లా విజయ గోపాలకృష్ణ వల్లభు దుర్గాప్రసాద్ దివి నరసింహారావు పోతు మహేష్ కుక్కల సీతారాముడు సానబోయిన గణపతి పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణలో నూతన శకం

- జిల్లా కలెక్టర్ చడలవాడ నాగరాణి వినూత్న ఆలోచనతో ఏక కాలంలో ఆకస్మిక తనిఖీలు
- పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పోషకాహారం, పరిశుభ్రత భేష్

ప్రజా భూమి ప్రతినిధి – భీమవరం

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పోషకమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణకు కొత్త ఊపునిచ్చారు జిల్లా కలెక్టర్ చడలవాడ నాగరాణి. విద్యార్థుల ఆరోగ్యంపై పూర్తి శ్రద్ధతో ప్రతి పాఠశాలలో భోజనం నాణ్యతను పరిశీలించాలంటూ ఆమె ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం మండల స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాఠశాలలను సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి, స్వయంగా భోజనం రుచి చూశారు. వారిచ్చిన సమగ్ర నివేదికల ప్రకారం జిల్లావ్యాప్తంగా ఈ పథకం సంతృప్తికరంగా అమలవుతోందని స్పష్టమైంది. విద్యార్థులు తమకు అందిస్తున్న నాణ్యమైన ఆహారం పట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తంచేశారు. భీమవరం పర్యటనలో కలెక్టర్ చిన్నారులతో సహపంక్తి భోజనం భీమవరం పట్టణంలోని గునుపూడి పీఎస్ఎం గర్ల్స్ హైస్కూల్ను కలెక్టర్ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో పాటు కూర్చుని మధ్యాహ్న భోజనం చేశారు. ఆహారం నాణ్యత, పరిశుభ్రతపై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను ఉత్సాహపరిచి ప్రతిరోజూ పాఠశాలలో భోజనం చేయాలని, పోషకాహారంతో ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు. సమతుల ఆహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. గుడ్డు, పప్పుధాన్యాలు శక్తి, ఏకాగ్రత పెంచుతాయని కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. పోషక నిపుణుల సలహాలతో ప్రభుత్వం రూపొందించిన మెరుగైన మెనూను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల శారీరక, మానసిక అభివృద్ధికి పోషకాహారం కీలకమని నాగరాణి తెలిపారు.

### ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మెనూ

వెజిటబుల్ పులావ్, ఆలుగడ్డ కూర, ఉడికించిన గుడ్డు, రాగి మాల్ట్ వంటివి ఈ రోజు పాఠశాలల్లో వడ్డించారు. విద్యార్థులు భోజనం రుచిగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.



కలెక్టర్ ప్రతి విద్యార్థి పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేయాలని, తల్లిదండ్రులు ముఖ్యంగా బాలికలను ప్రోత్సహించాలని సూచించారు.

జిల్లా వ్యాప్తంగా సమన్వయ పర్యవేక్షణ

జిల్లాలోని అన్ని మండలాల్లో అధికారులు ఒకేసారి పాఠశాలలను సందర్శించటం ప్రత్యేకతను చాటుతోంది. ప్రతి మండల స్థాయి అధికారి విద్యార్థులతో మాట్లాడటం, యోగ క్షేమాలు తెలుసుకుంటూ అక్కడే భోజనం చెయ్యటంతో అందరిలోనూ ఒక్కసరిగా కదలిక వచ్చింది. ఎక్కువ శాతం పాఠశాలల్లో పరిశుభ్రత, ఆహార నాణ్యత సంతృప్తికరంగా ఉన్నట్లు నివేదికలు తెలియజేశాయి. కలెక్టర్ నాగరాణి నిరంతర పర్యవేక్షణతో కార్యక్రమం సమర్థవంతంగా కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. భీమవరం పర్యటనలో మున్సిపల్ కమిషనర్ కె. రామచంద్రరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అరవల్లి రాంబాబు, హెడ్‌మాస్టర్ బి.ఎస్.ఎస్. సాయిప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవంబర్ రెండో వారంలో.. ఖాతాల్లోకి పీఎం కిసాన్ నిధులు

ప్రజా భూమి ప్రతినిధి – పెదపాడు



నవంబర్ రెండో వారంలో.. ఖాతాల్లోకి పీఎం కిసాన్‌నిధులు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద రైతులకు కేంద్ర ప్రభు త్వం ఏడాదికి రూ.6000 ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ నిధులను మూడు విడతల్లో రూ.2 వేల చొప్పున రైతుల ఖాతాలో జమ చేస్తోంది. ఇప్పటికే 20వ వాయిదా డబ్బులు అకౌంట్లలో జమ కాగా.. ఇప్పుడు 21వ విడత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నివేదికల ప్రకారం.. నవంబర్ రెండో వారంలో, బిహార్‌లో పోలింగ్ తర్వాత కేంద్రం ఈ మొత్తాన్ని విడుదల చేయవచ్చని తెలుస్తోంది. ఈ నిధులు ఖాతాల్లో జమ కావాలంటే రైతులు ఈ- కేవైఈ చేయించుకోవడం తప్పనిసరి.

## స్వయం సమృద్ధి భారత్ సాధన ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి

ప్రజాభూమి ప్రతినిధి – బుట్టాయగూడెం



స్వయం సమృద్ధి భారత్ సాధన ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని పోలవరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ అన్నారు. బుట్టాయిగూడెం మండలం, మెట్టగూడెంలో బి జె పి మండల అధ్యక్షుడు కోసూరి నరేష్ అధ్యక్షతన ఆత్మ నిర్భర భారత్ ,స్వయం సమృద్ధి భారత్ ,ప్రతి ఇంటా స్వదేశీ ,ఇంటింటా స్వదేశీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆరేటి ఏసు బాబు శక్తి కేంద్రాల విభజన చేశారు. గ్రామంలో ఇంటింటి స్వదేశీ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వంకా కాంచనమాల, బుట్టాయిగూడెం భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దయ్యాల రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పులపర్తి స్వరాజ్య లక్ష్మి, బుట్టాయిగూడెం మండల భారతీయ జనతా పార్టీ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కేసులో కొండారెడ్డి అక్రమ అరెస్ట్

- ఫేక్ అరెస్టు చేసినట్టు స్పష్టం చేస్తున్న సీసీ టీవీ విజువల్స్
- వైయస్సార్సీపీ మీద బురదజల్లడమే లక్ష్యంగా కుట్ర
- విశాఖ జిల్లా విద్యార్థి విభాగం నాయకుడిమీద తప్పుడు కేసు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై గళమెత్తినందుకు కుట్ర
- కొండారెడ్డిని తీవ్రంగా కొట్టి సంతకం తీసుకున్న పోలీసులు
- తాను డ్రగ్స్ వాడలేదని, ఏ టెస్ట్ కైనా సిద్ధమని జడ్జి ముందు చెప్పిన కొండారెడ్డి
- ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసిన వివరాలు తప్పని స్పష్టం చేసిన సీసీటీవీ ఫుటేజ్
- సాయంత్రం 5.40 గంటలకి అరెస్టు చేసినట్టు ఎఫ్ఐఆర్ నమోదు
- ఉదయం 7.10కే అదుపులోకి తీసుకున్నట్టు ఆధారాలు సేకరించిన వైయస్సార్సీపీ
- కొండారెడ్డి కోసం న్యాయ పోరాటం చేస్తామని చెప్పిన పార్టీ నాయకులు
- సీఎం చంద్రబాబు, హోంమంత్రి అనిత క్షమాపణలు చెప్పాలని డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్నం

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుంటే ఓర్వలేకపోతున్న కూటమి ప్రభుత్వం చివరికి విద్యార్థుల జీవితాలను కూడా నాశనం చేయడానికి వెనుకాడటం లేదని, వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం విశాఖ జిల్లా అధ్యక్షుడు కొండారెడ్డి మీద అక్రమంగా డ్రగ్స్ కేసు పెట్టి వేధించడమే దానికి ఉదాహరణ అని విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల వైయస్సార్సీపీ అధ్యక్షులు కెకె రాజు, గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. విశాఖలోని పార్టీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాడన్న కోపంతోనే కుట్రపన్ని కొండారెడ్డి మీద అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారని వివరించారు. పోలీసులు ఎఫ్ఐఆర్‌లోనమోదు చేసిన వివరాలన్నీ తప్పని చెప్పడానికి తమ వద్ద ఆధారాలున్నాయని పేర్కొంటూ సీసీ టీవీ ఫుటేజీలను ప్రదర్శించారు. కొండారెడ్డికి డ్రగ్స్ అలవాటు లేకపోయినా అతడ్ని పోలీసులు తీవ్రంగా కొట్టి సంతకాలు తీసుకున్నారని చెప్పారు. ఇదే విషయాన్ని అతడు జడ్జి ముందు చెప్పి, తాను ఎలాంటి టెస్ట్‌కైనా సిద్ధమని ప్రకటించిన విషయాన్ని పార్టీ నాయకులు వెల్లడించారు. ఈ కేసులో కొండారెడ్డితోపాటు మరో ఇద్దర్నీ అరెస్టు చేశామని చెబుతున్న పోలీసులు, వారు ఏ కాలేజీలో చదువుతున్నదీ చెప్పలేదన్నారు. కానీ కొండారెడ్డి మాత్రం ఏయూలో చదువుతున్నాడంటూ మీడియాలో వార్తలు రాయించి యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చే కుట్ర చేస్తున్నారని కెకె రాజు, గుడివాడ్ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొండారెడ్డితోపాటు అరెస్ట్ అయిన విద్యార్థులు దాడి ఇంజినీరింగ్ కాలేజీ, గీతం యూనివర్సిటీల్లో చదువుతుంటే వాటి పేర్లు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. కొండారెడ్డి కుటుంబానికి వైయస్సార్సీపీ అండగా ఉండి న్యాయపోరాటం చేస్తుందని వారు స్పష్టం చేశారు. "కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినా, పాలనను ప్రశ్నిస్తున్నా ప్రజావ్యతిరేక నిర్ణయాలపై ఆందోళనలు చేసినా ప్రభుత్వ పెద్దలు ఓర్వలేకపోతున్నారు. ఇన్నాళ్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులనే టార్గెట్ చేసిన ప్రభుత్వం ఇప్పుడు విద్యార్థులపై అక్రమ కేసులు బనాయించి వారి జీవితాలను ఆగం చేయడానికి కూడా వెనుకాడటం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్రంలో అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యలు, లైంగిక వేధింపులు సహా ఎన్నో ఘోరాలు నిత్యకృత్యమైపోయాయి. దీనిపై హోంమంత్రిని ప్రశ్నిస్తుంటే నా చేతిలో లాఠీ లేదు,చేతిలో గన్ లేదు అని చేతులెత్తేయడం తప్ప బాధితులకు న్యాయం చేసే విషయం మీద ఫోకస్ పెట్టడం లేదు. చంద్రబాబు, లోకేష్ డైరెక్షన్‌లో హోం మంత్రి అనిత దిగజారిపోయి ఒక విద్యార్థి మీద నిందలు, ఆరోపణలు చేస్తూ వారి జీవితాన్ని నాశనం చేయడమే పనిగాపెట్టుకున్నారు. నకిలీ మద్యం వ్యవహారంలో నిందితులంతా టీడీపీ నాయకులేనని ఆధారాలు స్పష్టం చేస్తున్నా, వారిని వెనకేసుకొస్తూ ఈ కేసులో తన పాత్ర లేకపోయినా మాజీ మంత్రి జోగి రమేశ్‌ను అక్రమంగా అరెస్ట్ చేసి ఆయన కుటుంబాన్ని వేధిస్తున్నారు. మొంథా తుపాన్ సహాయ చర్యల్లో ప్రభుత్వ వైఫల్యం, కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు జోగి రమేశ్‌ని అక్రమంగా అరెస్ట్ చేసి వైయస్సార్సీపీ మీద బురదజల్లాలని క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారు.

**కొండారెడ్డి అక్రమ అరెస్ట్**

విశాఖపట్నం సిటీ వైయస్సార్సీపీ విద్యార్థి విభాగానికి చెందిన కొండారెడ్డితో పాటు మరో ఇద్దరు యువకులపై తప్పుడు కేసులు పెట్టి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన తీరును చూసి అదంతా నిజమేనేమో అని అనుకున్నాం. అయితే కొండారెడ్డి తండ్రి సూర్యనారాయణరెడ్డి సేకరించిన ఆధారాలతో ఇదంతా రాజకీయ కోణంలో తప్పుడు కేసు పెట్టి వేధిస్తున్నట్టుగా అర్థమైపోయింది. కొండారెడ్డి సైతం తాను ఏ తప్పూ చేయలేదని, తన నిజాయితీని నిరూపించుకోవడానికి ఏ టెస్ట్ కైనా సిద్ధమని చెబుతున్నాడు. ఈ కూటమి ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకుని వైయస్సార్సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఎలాంటి కక్షసాధింపు చర్యలకు దిగుతుందో చెప్పడానికి కొండారెడ్డి కేసు తాజా ఉదాహరణ. అందుకే ఈ కేసుకు సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్నాం. కొండారెడ్డితోపాటు మరో ఇద్దరు స్నేహితులు గీత్ చరణ్, హర్ష వర్దన్ నాయుడును నవంబర్ 2వ తేదీ సాయంత్రం 5.45కి విశాఖపట్నంలోని రైల్వే న్యూ కాలనీలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, నాలుగో టౌన్ పోలీసులు కలిసి పట్టుకున్నట్టుగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కానీ సీసీ టీవీ ఫుటేజీ చూస్తే ఉదయం 7.10 గంటలకు జయభేరి ఆటోమెటివ్ వద్ద కొండారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు కనిపిస్తుంది. (వీడియో ప్రదర్శించారు). ఇప్పుడు మేం చూపిస్తున్న ఈ వీడియో విశాఖపట్నంలోని మద్దిలపాలెం బస్‌స్టేషన్ సమీపంలోని కొండారెడ్డి ఇంటికి పావు కిలోమీటరు దూరంలో ఉన్న ప్రాంతం. తెలుపు రంగు ఓలా బైకు మీద ఉన్న కొండారెడ్డిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అడ్డుకుని, కొట్టి అదుపులోకి వీడియో సాక్షిగా కనిపిస్తోంది. మొత్తం 7 బైకులపై వచ్చి కొండారెడ్డిని చుట్టుముట్టి మరో బైకుపై మధ్యలో కూర్చోబెట్టుకుని తీసుకెళ్లిపోయారు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం ఈ అరెస్ట్ వ్యవహారం మొత్తం నవంబర్ 2 తేదీ సాయంత్రం 4.30 గంటల నుంచి 5.40 వరకు జరిగిందని తెలుస్తోంది. అలాంటప్పుడు అదే రోజు ఉదయం 11.45 గంటలకు కొండారెడ్డిని అరెస్ట్ చేసినట్టు తెలుగుదేశం పార్టీ అధికారికి ఎక్స్ ఖాతాలో ఎలా పోస్ట్ చేశారు? కొండారెడ్డిపైన ఆరోపణలు చేస్తూ, ఫొటోలన్నీ కూడా పోస్ట్ చేశారు. సాయంత్రం అరెస్ట్ చేయబోతున్నట్టు ముందే తెలుగుదేశం సోషల్ మీడియాకి ఎలా తెలుసు? చంద్రబాబు దగ్గర ఏమైనా టైమ్ మెషీన్ ఉందా? బ్రహ్మంగారిలాగా ఆయనకేమైనా భవిష్యత్తులో ఏం జరుగుతుందో కాలజ్ఞానం తెలుసా? దీనర్థం, ఇది ముందస్తుగా చేసిన కుట్ర. పోలీసులను వాడుకుని రాజకీయ కుట్ర పాల్పడ్డారు. వైయస్సార్‌సీపీ మీద బురద జల్లడానికి పథకం వేశారు. ఎఫ్ఐఆర్‌లో అంశాలు అబద్ధమని తేలిపోయాయి. దీనికి సీసీ ఫుటేజీ వీడియోనే ప్రత్యక్ష సాక్ష్యం. అంటే కొండారెడ్డి నవంబర్ 2న న్యూకోలనీ ప్రాంతానికి వెళ్లలేదన్నది నిజం?

## త్వరలో సిఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పరిశీలన

### ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల సమీక్షలో మంత్రి నిమ్మలరామానాయుడు.

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి



ఈనెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర జిల్లాల్లో పర్యటించి పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేసేలా అధికారులకు దిశా, నిర్దేశం చేయనున్నారని తెలిపారు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు. గురువారం అమరావతి సచివాలయంలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సంబందిత అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష, సమావేశం నిర్వహించారాయన. గత 5ఏళ్ళ వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఖర్చు చేయకుండా, నాడు 2014-19 టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను సైతం జగన్ నిలిపేశాడు అని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం చంద్రబాబు ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, రాబోయే రెండేళ్ళలో రూ.2వేల కోట్లు పైగా ఖర్చు చేసి, కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారని తెలిపారు మంత్రి నిమ్మల రామానాయుడు. బిఆర్ఆర్ వంశధార, తోటపల్లి, వంశధార-నాగావళి లింక్, జంఝావతి రిజర్వాయర్, హిరమండలం లిఫ్ట్, నాగావళి- చంపావతి, మహేంద్ర తనయ, తారకరామతీర్ధసాగర్, మడ్డువలస రిజర్వాయర్, వంటి కీలకమైన ప్రాజెక్టులను పూర్తి చేసేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం అని అన్నారు. ఈ 9 ప్రాజెక్టులను ప్రాధాన్యతా ప్రాజెక్టులుగా గుర్తించి, ఆయా ప్రాజెక్టుల పనులతో పాటు, ఆర్అండ్ఆర్ మరియు మిగిలిన పనులపై సైతం ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా ఉత్తరాంధ్రలో 1.24 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు సాగులోకి రావడంతో పాటు, మరో 2.48లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ సాధ్యమౌతుంది అని గుర్తించామన్నారు. ఇలా తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తీసుకురావడంతో పాటు, కరువుప్రాంతాలకు ప్రయోజనం కల్గించే ఈ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందిని, గత వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ రంగాన్ని విధ్వంసం చేస్తే, కూటమి ప్రభుత్వం చివరి ఎకరం వరకు సాగు నీరందించేలా ఇరిగేషన్ రంగాన్ని గాడిలో పెడుతోందని తెలిపారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు సిఈ, ఎస్ఈలు, ఈఈలు మరియు ఉన్నతాధికారులు, ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వన్ విజన్-వన్ డైరెక్షన్... ఇదే ప్రభుత్వ విధానం

- సమాచార క్రోడీకరణతో మెరుగైన పాలన
- ప్రభుత్వం అందించే పౌర సేవలకు రేటింగ్ లు ఇస్తాం
- ఆన్‌లైన్ సేవల ద్వారా కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలు తప్పిద్దాం
- కలిసి పని చేద్దాం... కలిసి విజయం సాధిద్దాం
- టెక్నాలజీ వినియోగంతో ఖర్చులూ తగ్గించొచ్చు
- ఫైళ్ల క్లియరెన్సులో జాప్యం చేయొద్దు
- డేటా ఆధారిత పాలనాపై సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



పారదర్శకత పాటించాలి... ప్రజలకు వాస్తవాలు చెప్పాలి

ప్రజాభూమి ప్రతినిధి-అమరావతి

వన్ విజన్-వన్ డైరెక్షన్... ఇదే ప్రభుత్వ విధానమని.. దీనికి అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ దిశగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాలు విజన్ యూనిట్లుగా పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. గురువారం రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో డేటా ఆధారిత పాలనపై ముఖ్యమంత్రి నేతృత్వంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఈ సదస్సుకు హాజరయ్యారు. డేటా ఆధారంగా పాలన ఏ విధంగా చేపట్టాలి..? సత్వర నిర్ణయాలు ఏ విధంగా తీసుకోవచ్చు...? డేటా ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు ఏ విధంగా అందించవచ్చనే అంశాలపై సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..."దీర్ఘ, మధ్య, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలి... అదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించాం. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కోరుతున్నాను. నెలవారీ, త్రైమాసికాల వారీగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలి. నిర్ధిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉంది. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తాం. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నాం. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే అధికారులు, ప్రజా ప్రతినిధులకు ప్రాధాన్యత కావాలి. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధవంతంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవాలి. ఇటీవల వచ్చిన తుఫాన్ సమయంలో టెక్నాలజీ వినియోగించుకుని అంతా కలిసి కట్టుగా పని చేశాం. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగాం. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారింది. గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**సమాచార సేకరణ-క్రోడీకరణతో మెరుగైన సేవలు**

"ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోంది. సిటిజెన్ డేటా అంతా క్రోడీకరించాం. అంగన్‌వాడీల స్థాయి నుంచే విద్యార్థుల డేటా అనుసంధానం కావాలి. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు డేటా లేక్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దీని ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే విశ్లేషించి... తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంది. ముందుగా అంచనాలు వేయడం...దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడం...తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించండం అనేది టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోంది. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీ స్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నాం. నిధుల వ్యయం సమర్ధంగా జరగాలి. ప్రస్తుతం ఇ-ఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయి. అయితే ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న ప్రశ్న. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేది. ఈ పరిస్థితి అంతా మారిపోవాలి. కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్ధంగా వినియోగించాలి. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలి. ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నప్పుడు మళ్లీ ప్రజల్ని కార్యాలయాలకు రప్పించటం ఎందుకన్నది ఆలోచించాలి. దేవాదాయశాఖ అందిస్తున్న సేవల విషయంలో భక్తులు అంతా క్షేత్రస్థాయికి వస్తారు. రెవెన్యూ సహా ఇతర శాఖల సేవలు వీలైనన్ని ఆన్ లైన్ లేదా, వాట్సప్ గవర్నెనెన్సు ద్వారానే అందాలి. ఆఫీసుల చుట్టూ ప్రజలు తిరిగే పరిస్థితి ఉండకూడదు. అన్ని జిల్లాల్లో ఆర్టీజీఎస్ కేంద్రాలు ఏర్పాటు అవుతాయి. ఏఐ సాయంతో పాత సమాచారాన్ని, ప్రస్తుతం ఉత్పన్నం అయ్యే సమాచారాన్ని ఇంటిగ్రేట్ చేసుకోవాలి. ప్రజలకు అందే ప్రతీ సేవలోనూ ప్రమాణాల్ని నెలకొల్పాల్సి ఉంది. అలాగే ప్రజల నుంచి అందే ఫిర్యాదుల విషయంలోనూ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని కోరుతున్నా. ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు సరిగ్గా వ్యవహరించాలి. ఆర్ధికేతర, చట్టపరమైన ఫిర్యాదుల విషయంలో ఆలస్యం జరగటం సరికాదు. ఈ పరిస్థితి మారాలి. అలాగే జరుగుతున్న పరిణామాలు ఆధారంగా ఎప్పటికప్పుడు అలెర్ట్ అవ్వాలి... జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రమాదాలు జరిగినప్పుడు... వాటికి గల కారణాలను విశ్లేషించి... భవిష్యత్తులో అలాంటివి జరగ్గకుండా చూసుకోవాలి. ఇటీవల జరిగిన బస్సు ప్రమాదాల వల్ల చాలా ప్రాణాలు పోయాయి. కాశీబుగ్గలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట చోటు చేసుకుంది. ఒక సంఘటన తర్వాత ఆయా తప్పులు దిద్దుకోవాల్సి ఉంది. ఆ మేరకు ప్రామాణికాలు రూపొందించుకుని అటువంటి తప్పిదాలు మళ్లీ జరగ్గకుండా చూసుకోవాలి. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా ఘటనలు జరక్కుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సి ఉంది."అని సీఎం అన్నారు.

**పారదర్శకత పాటించాలి... ప్రజలకు వాస్తవాలు చెప్పాలి**

"గత పాలకుల వల్ల 22ఏ లాంటి వివాదాలు పెద్ద ఎత్తున తలెత్తాయి. రికార్డులు కూడా తారుమారు చేశారు. వాటిని పరిష్కరించే విషయంలో యంత్రాంగం అత్యంత భాద్యతగా వ్యవహరించాలి. అలాగే ఎక్సైజ్ శాఖలోనూ గత ప్రభుత్వంలో తీవ్రమైన అవకతవకలు జరిగాయి. వాటన్నిటినీ సరిచేస్తుంటే మళ్లీ మనపై ఆరోపణలు గుప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఇలాంటి అపోహల నుంచి ప్రజలకు అవగాహన కల్పించి వాస్తవాలు వివరించాలి. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలి. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలి. టెక్నాలజీ వినియోగంతో వ్యవస్థలను స్ట్రీమ్ లైన్ చేసే ప్రయత్నం చేస్తున్నాం. గాడి తప్పిన వ్యవస్థలను దారిలో పెట్టేందుకు ఈ టెక్నాలజీని వినియోగించక తప్పదు. ప్రస్తుతం ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. గత పాలనలో వ్యవస్థలు డీఫంక్ట్ అయ్యాయి. రాష్ట్రాన్ని ఇలా వదిలేయలేం. దానిని పునరుద్ధరించి అగ్రస్థానానికి తీసుకెళ్తాం. ఏపీ ఉపయోగించుకున్నంతగా టెక్నాలజీని ఏ రాష్ట్రమూ వినియోగించుకోవటం లేదు. సింగిల్ టీమ్, సింగిల్ అప్రోచ్, సింగిల్ థీమ్‌తో అంతా పనిచేద్దాం. రాష్ట్ర అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ లేదు. అధికార యంత్రాంగం అంతా బాధ్యతతో పనిచేయాల్సిందే. ఎక్కడా నిర్లక్ష్యానికి, అలసత్వానికి అవకాశం లేదు. గత పాలకులు అన్ని శాఖల పనితీరునూ దెబ్బతీశారు. వాటిని పునరుద్ధరించే విషయంలో వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఈ సమయంలో అంతా టీమ్‌గా కలిసి పనిచేయాలి. అలాగే రాష్ట్రానికి పరిశ్రమలు రప్పించే చర్యలూ తీసుకుంటున్నాం. ప్రభుత్వ యంత్రాంగం అందించే నాణ్యమైన సేవలతోనే రాష్ట్రస్థూల ఉత్పత్తి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. 15 శాతం వృద్ధిరేటు దిశగా మనం అడుగులు వేస్తున్నాం. రాష్ట్రంలో బాధ్యతతో కూడిన ప్రభుత్వం ఉంది కాబట్టే గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ శాఖలు 100 శాతం ఆన్ లైన్ సర్వీసులను ప్రజలకు అందించాలి. పెన్షన్ పంపిణీ, ఆర్టీసీ, రేషన్ వంటి సేవల్లో మంచి పనితీరు కనపడుతోంది. కానీ పారిశుద్ధ్యం విషయంలో ఆర్టీసీ కొంత వెనకబాటులో ఉంది. కొన్ని శాఖలు తమ పనితీరును మార్చుకోవాల్సి ఉంది. మున్సిపల్, ఎలక్ట్రిసిటీ విభాగాల సేవలు మరితంగా మెరుగవ్వాలి. ఇసుక సరఫరా సేవలు మరింత మెరుగుపడాలి. రిజిస్ట్రేషన్ విభాగంలో సేవల సంతృప్తి స్థాయి 62-70 శాతానికి చేరింది. రెవెన్యూ లాంటి ప్రభుత్వ శాఖలు చేపట్టిన వివిధ కార్యక్రమాలు గడువు మేరకు పూర్తి కావాలి. ఆన్‌లైన్, వాట్సాప్ సేవలు, పీపుల్స్ టచ్ అనే అంశాలను దృష్టిలో పెట్టుకుని పని చేయాలి. ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే మన లక్ష్యం. ఫైళ్ల క్లియరెన్సు విషయంలో ఇంకా కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫైళ్ల క్లియరెన్సు కోసం రోజుల సమయాన్ని తీసుకోవటం సరి కాదు. కొందరు మంత్రుల పనితీరు బాగా మెరుగుపర్చుకోవాలి. ఫైళ్లు క్లియర్ చేయటంలో ఆలస్యం జరగకూడదు. ప్రభుత్వ శాఖలు అందించే సేవలకు రేటింగ్ ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నాం."అని చంద్రబాబు చెప్పారు.

**టెక్నాలజీ వినియోగంతో ఖర్చులూ తగ్గించవచ్చు**

"నీటి వనరుల విషయంలోనూ రియల్ టైమ్‌లోనే నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. రీఛార్జి చేయటంతో పాటు భూగర్భజలాలను పెంచుకుంటే కరవు అనే పరిస్థితే ఉండదు. ఉచిత విద్యుత్ నిమిత్తం రైతులకు రూ.9 వేల కోట్ల సబ్సిడీ ఇస్తున్నాం. భూగర్భజలాలు పెరిగితే విద్యుత్ వినియోగం తగ్గి రూ.4500 కోట్ల వ్యయం తగ్గించుకోవచ్చు. అలాగే వైద్యారోగ్య శాఖలోనూ వనరుల సమర్ధ నిర్వహణ ద్వారా ప్రిడిక్టివ్ అనాలసిస్ ద్వారా వ్యయాన్ని గణనీయంగా తగ్గించుకునే అవకాశం ఉంది. అప్పుడు డేటానే మనకు అద్భుతమైన సంపదగా మారుతుంది. భూ సంబంధిత వ్యవహారాల్లో లిటిగేషన్లు పెరుగుతున్నాయి. ఉన్నతాధికారులు సైతం కోర్టుకు వెళ్లే పరిస్థితులు వస్తున్నాయి. ఏఐ వాడితే జీవోల ద్వారా లిటిగేషన్లు రాకుండా నివారించవచ్చు. బాధ్యతగా పనిచేస్తూ ముందుకెళ్దాం. సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించండి. అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకోవాలి. మొంథా తుపానులో పని చేసిన విధంగానే పరిపాలనలోనూ పనిచేయాలి. మొంథా తుఫాన్ సందర్భంగా కన్పించిన టీం స్పిరిట్ అన్ని చోట్లా కన్పించాలి. ఇదో మోడల్ గా తీసుకుని కలసి పనిచేద్దాం. టెక్నాలజీ అందుబాటులోకి వచ్చాక కూడా పనితీరు మెరుగుపర్చుకోకపోతే అది నిర్లక్ష్యమే. రాష్ట్ర అభివృద్ధి, విజన్ లక్ష్యాల సాధనలో అన్ని శాఖలూ సమన్వయంగా పనిచేయాలి. రాష్ట్ర స్థూల ఉత్పత్తిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ముందుకు సాగాలి. సామాజిక, శాంతిభద్రతల ఇండికేటర్లు కూడా విశ్లేషించి తగిన నిర్ణయాలు తీసుకోవాలి. డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటే మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంది. ప్రజలకు అందే సేవల విషయంలో కాంట్రాక్టర్లకు సర్వీస్ స్టాండర్డ్స్ ఫిక్స్ చేయాల్సిందే. ప్రజలకు అవసరమైన నిర్ణయాలు తీసుకోకుండా మౌన ప్రేక్షకుడిలా మిగిలిపోతే సమాజానికి అన్యాయం చేస్తున్నట్టే"అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అధికారులు టెక్నాలజీని తమ తమ శాఖల్లో ఏ విధంగా ఉపయోగిస్తున్నామనే విషయాన్ని ఈ సమావేశంలో ప్రస్తావించారు. టెక్నాలజీని వినియోగించుకుని... విశ్లేషణలు చేసుకోవడం ద్వారా జీఎస్టీ వసూళ్లు గణనీయంగా పెరిగాయని అధికారులు వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఎగవేతలు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నమని వెల్లడించారు. ఇక ఈ-వేబిల్స్ ద్వారా ఎక్కడా ఎగవేతలు లేకుండా చూస్తున్నామని... రెవెన్యూ లాస్ లేకుండా సీసీ కెమెరాలు వినియోగిస్తున్నామని చెప్పారు. గడచిన 25 రోజులుగా సురక్షా యాప్ స్కాన్ చేస్తూ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఇప్పటి వరకూ ఒక్క నకిలీ బాటిల్ కూడా లభ్యం కాలేదని చెప్పారు. మద్యం కొనుగోళ్లు చేసే సమయంలో యాప్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసుకోవాలనే అంశాన్ని మరింతగా ప్రచారం చేస్తామని అధికారులు సీఎంకు వివరించారు. మైనింగ్ ఆదాయం మరింతగా వృద్ధి చేసుకునే విషయంలో టెక్నాలజీని అనుసంధానిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు.

# ఏలేరు జలాశయంలో 20 లక్షల చేప పిల్లలు విడుదల

## ఏలేరు జాలాశయం పై ఆధారపడ్డ 1500 మత్యాకారా కుటుంబాలు

## జిల్లా మత్యాశాఖధికారీ వి. కృష్ణ రావు....

## మత్స్యకారుల జీవనోపాధికి కృషి చేస్తున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

### కార్యక్రమం లో పాల్గొన్న కూటమి నేతలు..

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



రాష్ట్రము కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్యకారుల అన్నిరకాలుగా సహాయ సహకారం అందిస్తుందని కూటమి నాయకులు అన్నారు . ఏలేరు ప్రాజెక్ట్ పై అదారపడిన మత్యాకారుల అందరికి ఉపాధికి అనేక విధాలుగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కృషి చేస్తున్నారని ఏలేశ్వరం మండలం కూటమి నాయకులు తెలిపారు. ఏలేరు జలాశయంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వి. కృష్ణారావు ఏలేశ్వరం మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ బి. రాజేంద్రరావు ల ఆధ్వర్యంలో గురువారం ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి అధ్యక్షతన ఏలేశ్వరం మండల కూటమి శ్రేణులతో కలిసి 20 లక్షల మేలు జాతి చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా మత్స్యశాఖ అధికారి వి.కృష్ణారావు మాట్లాడుతూ మత్స్యశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లాలో డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మత్స్య విత్తన క్షేత్రంలో పెంచిన మేలు జాతి బుర్ర బొచ్చు ,రాగండి వంటి మేలు రకం చేప పిల్లలను ఏలేరు జలాశయంలో గురువారం సాయంత్రం విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ చేప పిల్లలు ద్వారా ఏలేరు జలాశయం పై ఆధారపడి 1500 కుటుంబాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి పొందుతాయన్నారు. ఏలేరు జలాశయం పరిధిలో ఉన్న 6 మండలాలకు చెందిన 21 గ్రామాలకు చెందిన మత్యాకార కుటుంబాలు ఉపాధి పొందుతాయి అన్నారు. ఏలేరు ప్రాజెక్ట్ పరిసర ప్రాంతంలో ప్రజలకు మంచి నాణ్యమైన ప్రోటీన్లు తో



పాటుగా ఒమెగా ఫాటియాసిడ్ అధికంగా కలిగిన సహజ సిద్దంగా పెరిగిన చేపలు ఆహారంగా లభిస్తాయని అయన అన్నారు. అలాగే ఏలేరు జలాశయంలో చేపల వేట చేయు మత్స్య కారులందరూ బాధ్యతాయుతంగా చేపల వేట చేయాలని,అర అంగుళం కన్నా తక్కువ మెష్ సైజు వలలను ఉపయోగించరాదని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బొదిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణస్వామి,బ్యాంకు రాజు, అలమండ చలమయ్య చిక్కాల రాజ్యలక్ష్మి చిక్కాల లక్ష్మణరావు,పెంటకోట మోహన్, కోనాల వెంకటరమణ,పెంద్ర శ్రీను,గంగిరెడ్ల మణికంఠ,వాగు రాజేష్,రుచి రమేష్,ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు బాలసాడి రంగారావు,ఎస్ఐఎఫ్టి ఆఫీసు నుండి మత్స్య సహాయ సంచాలకులు జాస్మిన్,లావణ్య,ప్రకాష్ రావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఆర్.నూకరాజు ,రామకృష్ణ భారీ సంఖ్యలో మత్యాకారులు పాల్గొన్నారు.

# జిల్లా లో నవంబర్ 7 వ తేదీ నుంచి వాట్సాప్ ఆధారిత సేవలపై మనా మిత్ర కాంపెయిన్ ప్రారంభం...

## ఇకపై ప్రతి శుక్రవారం ఇంటింటికీ అవగాహన కార్యక్రమం ప్రజలకు డిజిటల్ సేవలపై అవగాహన కల్పించాలన్న కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జిల్లా వ్యాప్తంగా మన మిత్ర వాట్సాప్ ఆధారిత సేవలపై డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమం నవంబర్ 7వ తేదీ (శుక్రవారం) నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. ఈ కార్యక్రమం కింద ప్రతి శుక్రవారం జిల్లా లోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. కలెక్టర్ కీర్తి చేకూరి వివరాలు తెలియ చేస్తూ ప్రతి కుటుంబం డిజిటల్ ప్రభుత్వ సేవలను సులభంగా వినియోగించుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రతి పౌరుడికి వాట్సాప్ ద్వారా సేవలందించే విధానం గురించి అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది శుక్రవారం రోజున ఇంటింటికీ వెళ్లి వాట్సాప్ సేవల ప్రదర్శన (డెమో), క్యూఆర్ కోడ్ పంపిణీ, పాంప్లెట్లు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని కవర్ చేసి, నమోదు అయిన కుటుంబాల వివరాలను రికార్డు చేయాలని సూచించారు పంచాయతీ వార్డు పరిపాలనా కార్యదర్శులు తగిన సమన్వయం చేసి, తమ పరిధిలోని అన్ని ఇళ్లను కవర్ అయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. మన మిత్ర వాట్సాప్



ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రజలు తమ అవసరమైన ప్రభుత్వ సేవలను వేగంగా పొందగలుగుతున్నారు. ప్రతి పౌరుడు ఈ సేవలతో అనుసంధానం కావాలి" అని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.

విభాగాల వారీగా సిబ్బంది ప్రజలకు అందించే సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ శాఖ సిబ్బంది భూ సంబంధిత సేవలు, పత్రాలు, ధృవపత్రాలపై వివరాలు ఇవ్వాలి. విద్యుత్ (ఎనర్జీ) సిబ్బంది విద్యుత్ బిల్లులు, కనెక్షన్లు, ఫిర్యాదులపై వాట్సాప్ సేవలను వివరించాలి వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య, ఆరోగ్య శాఖ సిబ్బంది తమ శాఖల సేవలపై ప్రజలకి అవగాహన కల్పించాలి.

క్యాంపెయిన్ రోజు ఎవరూ సెలవు తీసుకోకూడదని, అత్యవసర వైద్య కారణాలు మినహా సిబ్బంది అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా జి ఎస్ డబ్ల్యు ఎస్ అధికారులు, డిఎల్‌ఓ లు ఈ కార్యక్రమం పురోగతిని పర్యవేక్షించి ప్రతి వారం తదుపరి రోజు నివేదిక రూపంలో తెలియ చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు లాజిస్టిక్స్, ప్రచారం కోసం సహకారం అందించాలన్నారు

# ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 క్రింద కొత్త మార్గదర్శకాలు

## తూర్పుగోదావరి జిల్లాకు 757 గృహాలు మంజూరు ఒక్కింటికి రూ.2.50 లక్షలు యూనిట్ విలువ

## ఐదు దశల్లో సాంకేతిక తనిఖీ అనంతరమే చెల్లింపులు: పీడీ ఎన్. బుజ్జి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లాలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన %-% 2.0 (గ్రామీణ్, అర్బన్) పథకం క్రింద గృహాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసినట్లు జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. బుజ్జి తెలిపారు. గురువారం జిల్లాలోని రాజమండ్రి , నిడదవోలు, కొవ్వూరు వివిధ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన – 2.0 పనులను పరిశీలించినట్లు ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం గృహాలు నాణ్యతతో, సమయానికి పూర్తి కావడానికి తగిన పర్యవేక్షణ కొనసాగుతోందని చెప్పారు. జిల్లా పరిధిలోని రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, నిడదవోలు, కొవ్వూరు పురపాలక సంఘాలకు మొత్తం 757 గృహాలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఒక్కో ఇంటి యూనిట్ విలువను రూ.2.50 లక్షలుగా నిర్ణయించి, అందులో కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష చొప్పున వాటా సొమ్ములు చెల్లించనున్నట్లు బుజ్జి వివరించారు. పథకం క్రింద



గృహ నిర్మాణం నాణ్యత, సమర్థత, పారదర్శకతను నిర్ధారించేందుకు ఐదు దశల సాంకేతిక తనిఖీ విధానం అమలు చేస్తున్నట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. బుజ్జి తెలిపారు.

**ఐదు దశల్లో సాంకేతిక తనిఖీ ప్రక్రియ** :గ్రామీణ ప్రాంతాల్లో ఇంజినీరింగ్ అసిస్టెంట్, పట్టణ ప్రాంతాల్లో వార్డు అమెనిటీ సెక్రటరీ ప్రాథమిక తనిఖీ నిర్వహించి, తమ లాగిన్‌లో ఆమోదం తెలపాలి. ఆమోదిత జాబితా అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ ఈ ) లాగిన్‌కు పంపి, రెండవ స్థాయి పరిశీలన జరగాలి. తదుపరి డెప్యూటీ ఇంజనీర్ (డి ఈ ) లాగిన్‌లో 30 శాతం ఇళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి. ఆ తరువాత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈ ఈ ) లాగిన్‌లోకి పంపిన జాబితాలో 15 శాతం ఇళ్ల నిర్మాణం ప్రత్యక్షంగా తనిఖీ చేయాలి. చివరగా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (పీడీ ) లాగిన్‌లో ఉన్న జాబితాలో 5 శాతం ఇళ్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తుది ధృవీకరణ ఇవ్వాలి. ఈ ఐదు దశల్లో తనిఖీ పూర్తయిన తర్వాత మాత్రమే గృహాల బిల్లులు ఆమోదించి చెల్లింపులు జరుపుతారని పీడీ ఎన్. బుజ్జి తెలిపారు

## ఖాళీ స్థలాలకి పన్నులు చెల్లించకపోతే జప్తు చేస్తూ....

### కార్పొరేషన్ అధికారులు బోర్డులు ఏర్పాటు....



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ నగరంలో అనేక ఖాళీ స్థలాల యజమానులు పన్నులు చెల్లించకపోవడంతో నగరపాలక సంస్థ అధికారులు చర్యలకు గురువారం ఉపక్రమించారు. పన్నులు చెల్లించని స్థలాలను ప్రభుత్వం 22(ఎ) జాబితాలో చేర్చి స్వాధీనం చేసుకునే ప్రక్రియను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదేశాల మేరకు, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులు ఖాళీ స్థలాలలో పన్ను చెల్లించకపోవుట వలన ఈ ఖాళీ స్థలం జప్తు చేస్తున్నట్లు బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటి వరకు నగరంలోని దాదాపు 30 ఖాళీ స్థలాలలో జప్తు బోర్డులను అధికారులు ఏర్పాటు చేశారు. ఈ నెల 25వ తేదీలోపు ఖాళీ స్థలాల యజమానులు తమ పన్నులు చెల్లించాలని డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ సూచించారు. లేని పక్షంలో, ఆ తేదీ తర్వాత పన్నులు చెల్లించని స్థలాలను ప్రభుత్వం 22(ఎ) జాబితాలో చేర్చి స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## అవిడి గ్రామంలో కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం

### పాల్గొన్న జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి.



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట – డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం అవిడి గ్రామంలో గురువారం జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకం గా కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్, మాజీ అమూడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, జడ్పీటీసీ గూడపాటి రమాదేవి ప్రవీణ్ కుమార్, ఎంపీపీ మార్గాన గంగాధర్ రావు, మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, పల్లి దిలీప్ కుమార్, పార్టీ అధ్యక్షులు యడ్ల నరేష్ , ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం పాల్గొన్న ఎంపీ శ్రీనివాస్

పజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థలు ఎన్నికల్లో 100% రేట్ తో పిఠాపురం నియోజకవర్గంలో విజయం సాధించి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ కి బహుమతిగా అందజేద్దామని కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పిఠాపురంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో పిఠాపురం మండలం జనసేన పార్టీ కార్యకర్తల సమావేశానికి కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు ఎంపీ ఉదయ శ్రీనివాస్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి ఒకొక్క గ్రామానికి పీ.తిమ్మాపురం, జమ్ములపల్లి, గోకివాడ,లక్ష్మీ నరసాపురం, నర్సింగపురం,రాయవరం,రాపర్తి,భోగాపురం, బి.ప్రత్తిపాడు, మాధవపురం,నవఖండ్రవాడ,చిత్రాడ



ఈ సమావేశం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు,డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్టులో సత్తా చాటిన అఖిల్ స్కూల్ విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన అధినేత ఇనకోటి గంగాధర్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జన విజ్ఞాన వేదిక,మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చెకుముకి టాలెంట్ టెస్టులో సీనియర్స్ విభాగంలో అఖిల్ స్కూల్ విద్యార్థులు రెండో స్థానం దక్కించుకున్నారని కరస్పాండెంట్ ఇనకోటి గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత,స్కూల్ ఇంచార్జ్ రెడ్నం నాగశ్రీ,ఉపాధ్యాయులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి సీనియర్ సివిల్ జార్జ్ ఎన్ లక్ష్మి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

సీనియర్ సివిల్ జడ్జి ఎన్. శ్రీలక్ష్మిగురువారం కంటి పూడి రామరావు హైస్కూల్, రాజమహేంద్రవరంలో జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణ పోస్కో చట్టం%-%2012, ఎస్.సి మరియు ఎస్.టి అట్రాసిటీ చట్టం%-%1989, నల్సా మాదక ద్రవ్యాల నిషేధ పథకం%-%2025 పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్. శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ, బాల్యవివాహాలు సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారతాయని, అవి చేయటం వలన బాలికల విద్య, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు స్నేహాల వల్ల లేదా పరిస్థితుల కారణంగా వాటి బారిన పడకూడదని సూచించారు. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్1985 నిబంధనలను వివరించిన ఆమె, మాదక ద్రవ్యాలను కలిగి ఉండటం, సేవించడం, సరఫరా చేయడం, విక్రయించడం వంటి అన్ని చర్యలు క్రిమినల్ నేరాలు అని, వీటికి పాల్పడిన వారికి కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. వ్యసన బారిన పడిన వారు స్వయంగా సహాయం కోసం ముందుకు వస్తే, వారిపై ఎటువంటి నేర విచారణ ఉండదని, వారికి ఉచిత వైద్య సహాయం అందించబడుతుందని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా "నల్సా %-% మాదక ద్రవ్యాల బాధితులకు న్యాయ సేవలు మరియు మాదక ద్రవ్యాల నిషేధం, 2025" పథకం అమలు జరుగుతోందని తెలిపారు. ప్రజలు ఎలాంటి న్యాయ సమస్యలు ఎదురైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అసిస్టెంట్ ఎన్. విలియం కెరీ, బి. జగదీష్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## వందేమాతరం 150వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలి

### నేటి 7 ఉదయం 10 గంటలకు జిల్లా వ్యాప్తంగా సామూహిక గానం

### తూర్పుగోదావరి కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నవంబర్ 7వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా వ్యాప్తంగా సామూహిక వందేమాతరం గానం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఆర్.టి నం.2035 జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం, నవంబర్ 3 తేది ప్రకారం, ఈ కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ఒకే సమయానికి ఘనంగా నిర్వహించేందుకు అన్ని జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులకి సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా ప్రజా ప్రదేశాలలో జరిగే ఈ సామూహిక గానం కార్యక్రమంలో పౌరులు, విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొనాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, విద్యాసంస్థ, సంస్థల ప్రాంగణంలో ఉదయం 10 గంటలకు వందేమాతరం గేయం సామూహికంగా ఆలపించాలన్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని శాఖాధిపతులు, విభాగాధికారులు, డివిజన్ మండల గ్రామ స్థాయి లో కార్పొరేషన్లు, సంస్థల అధికారులు తమ పరిధిలో వందేమాతరం గానం కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఏలేశ్వరం జడ్పీ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు

### చెకుముకి టాలెంట్ టెస్ట్ లో విజేతలుగా నిలిచారు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

జన విజ్ఞాన వేదిక జిల్లా కన్వీనర్ కన్నబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల నుండి సుమారుగా 200 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. జడ్పీ గర్ల్స్ హై స్కూల్ ఏలేశ్వరం విద్యార్థులు విజేతలగా నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో రవివర్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు



ప్రజాభూమి

జనరల్ 17

శుక్రవారం, 7 నవంబర్, 2025

## ప్రముఖ పారిశ్రామికవేత్త చలమల శెట్టి సునీల్ ని పరామర్శించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రముఖ పారిశ్రామికవేత్త చలమల సునీల్ తండ్రి, ప్రసిద్ధ వైద్యులు డా. చలమలశెట్టి సురేంద్రనాథ్ ఇటీవల కన్నుమూశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ,వరుపుల సత్యప్రభ రాజా గురువారం మచిలీపట్నంలోని ఆయన కుటుంబ సభ్యులను కలిసితన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డా. సురేంద్రనాథ్ వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సమాజ సేవగా భావించి ఎన్నో సంవత్సరాలు ప్రజలకు అంకితభావంతో సేవలందించారు. ఆయన చూపిన మానవతా దృక్పథం, ప్రజల పట్ల చూపిన మమకారం ఎప్పటికీ మరువలేనివి. ఆయన సేవలు ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలుస్తాయి అని అన్నారు.వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం కోలింగాలపేట మత్స్యకారుల్లో ఆనంద ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం గోదావరి గట్టున కోటిలింగాల పేట ఆ సమీపంలో నివాసం ఉంటున్న మత్స్యకారులు ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న సమస్యకు తాము పరిష్కారం చూపించడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గోదావరి వరదలు, తుపాన్ నేపథ్యాల్లో గోదావరి లంకల్లో నివాసం ఉండే మత్స్యకారులను గోదావరి ఒడ్డుకు చేర్చి వారికి పునరావాసం కల్పించి వారికి భోజన సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ చర్యల్లో భాగమన్నారు. ఈ వరదల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లకూడదన్న నిషేధం ఉన్న నేపథ్యంలో వారిని ఆదుకునేందుకు గోదావరి నదిలో వరద ప్రవాహం తగ్గిన తరువాత సదరు మత్స్యకారులు మళ్లీ లంకల్లోని వారి నివాసాలకు వెళ్లే సమయంలో మత్స్యకారులందరికీ బియ్యం, పంచదార, కందిపప్పు తదితర నిత్యావసర వస్తువులతో పాటు నగదును ప్రభుత్వం తరపున ఇచ్చి పంపించడం జరుగుతోందని తెలిపారు. కాగా గోదావరి గట్టున నగరంలోని కోటిలింగాల పేటలో నివాసం ఉంటున్న మత్స్యకారులు మాత్రం వేటకు వెళ్లని సమయంలో ప్రభుత్వం తరపున తమకు ఎలాంటి సహకారం అందడం లేదని, ఏళ్ల తరబడి తాము ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్టు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. వారి సమస్యకు తాము సానుకూలంగా స్పందించి రెవెన్యూ, ఫిషరీస్ శాఖల అధికారులతో మాట్లాడి కోటిలింగాలపేట మత్స్యకారుల సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందని పేర్కొన్నారు. ఆయా శాఖలను సమన్వయం చేసి 216 మత్స్యకార కుటుంబాలకు వరద నష్టపరిహారం అందేలా చేయడంలో సఫలీకృతులమయ్యామని వివరించారు. ఇకపై ప్రకృతి విపత్త సమయాల్లో లంకల నుంచి వచ్చే మత్స్యకారులతో పాటు కోటిలింగాలపేటలో నివాసం ఉండే మత్స్యకారులకు కూడా వరద సహాయం అందుతుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఏళ్ల తరబడి ఉన్న సమస్యకు తాము పరిష్కారం చూపించడంతో మత్స్యకారులు చాలా ఆనందంగా ఉన్నారని పేర్కొన్నారు.

## రాయల చెరువు వరద బాధితులను ప్రభుత్వం ఆడుకుంటుంది

### తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:



రాయల చెరువు వరద బాధితులను ప్రభుత్వం ఆడుకుంటుంది ఎవరు దిగులు చెందాల్సిన పని లేదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని కె.వి.పురం మండలంలోని కొల్లూరు గ్రామ సమీపంలోని రాయల చెరువు తెగి సమీపంలోని మూడు గ్రామాలకు నీరు చేరిన సంఘటనకు సంబంధించి బాధ్యత కుటుంబాలకు, కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం, అలాగే నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుంది. నిత్యవసర సరుకులు 25 కిలోల బియ్యం, ఒక కిలో ఉల్లిపాయలు, ఒక కిలో బంగాళదుంపలు, ఒక కిలో కందిపప్పు, ఒక కిలో చక్కెర, ఒక లీటర్ పామ్ ఆయిల్ అదనంగా, ప్రభుత్వం పశు నష్ట పరిహారం కూడా అందజేస్తుంది. చనిపోయిన ఒక్క గేద, లేదా ఆవుకు, 50వేల రూపాయలు, ఒక్క మేకకు 7500 రూపాయలు అందజేస్తుంది అని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్ తెలిపారు.

## ఐ లవ్ యూ రావులపాలెం త్రీడీ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి పనులు ఒకవైపు కోనసీమ ముఖద్వారం - మరోవైపు వాడపల్లి ముఖద్వారం.**



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం కళా వెంకట్రావు సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐ లవ్ యూ రావులపాలెం త్రీడీ లైటింగ్ రావులపాలెంకు ప్రత్యేక శోభను తెచ్చిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ఈ త్రీడీ లైటింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చారిత్రాత్మకమైన కళా వెంకట్రావు సెంటర్‌లో ఆధునిక త్రీడీ లైటింగ్ ఏర్పాటు రావులపాలెం అభివృద్ధిలో కొత్త ఒరవడికి నాంది పలికిందన్నారు. దూర ప్రాంతాల నుంచి ఆర్థిక, వ్యాపార కార్యకలాపాల కోసం రావులపాలెంకు అనేక మంది వస్తూ ఉంటారని, ఈ ప్రాంతం ఆతిథ్యానికి ప్రసిద్ధి చెందిందని తెలిపారు. జాతీయ రహదారిపై వెళ్లే ప్రయాణీకుల దృష్టిని ఈ త్రీడీ లైటింగ్ ఆకర్షిస్తుందని పేర్కొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ఆరాధ్య దైవమైన కాటన్ మహాశయుడి విగ్రహంతో ఏర్పాటు చేసిన కోనసీమ ముఖద్వారం ఆధునీకరణతో నూతన రూపాన్ని సంతరించుకుందని చెప్పారు. అదే విధంగా కళా వెంకట్రావు విగ్రహాన్ని మరింత ఆధునీకరించే అవసరం ఉందని, త్వరలో అందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజమహేంద్రవరం వెళ్లే ప్రయాణీకుల సౌకర్యార్థం, పోలీస్ స్టేషన్ సమీపంలో టాయిలెట్లతో కూడిన విశ్రాంతి భవనం (బస్ స్టాప్) నిర్మిస్తామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రకటించారు. అలాగే వాడపల్లి వెంకటేశ్వర స్వామి ముఖద్వారం దాదాపు పూర్తి దశలో ఉందని, త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. దీని ద్వారా రావులపాలెం ప్రాధాన్యత మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. రహదారుల ఆధునీకరణలో భాగంగా డివైడర్ల మధ్యలో అలంకార మొక్కలను నాటడం, విద్యుత్ దీపాలతో ప్రకాశవంతమైన వాతావరణం సృష్టించడం జరుగుతోందన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజల సహకారంతో రావులపాలెంను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని, భవిష్యత్తులో కోనసీమ ప్రాంతానికి ఇది ప్రతీస్టాత్మక కేంద్రంగా మారుతుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.

## తుఫాన్ బాధితులకు చివరి రోజున పౌరసరఫరాల అధికారి ఉదయ భాస్కర్ విస్తృతంగా పర్యటించి నిత్యవసరాలు పంపిణీ చేశారు



ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

అంబేద్కర్ కోనసీమ జిల్లా గత నెల 27వ తేదీన సంభవించిన మొంథా తుఫాన్ నేపథ్యంలో ఉప్పల గుప్తం. అల్లవరం తాత్కాలిక పునరావాస ఉపశమన కార్యక్రమంలో భాగంగా బాధిత కుటుంబాలకు 25 కేజీలు,మత్స్యకార చేనేత రంగ కార్మిక కుటుంబా లకు 50 కేజీ బియ్యం పంపిణీ ఉచిత సరఫరా చివరి రోజు అయిన గురువారం రోజు తుఫాను ప్రభావిత మండలాల్లో విస్తృతంగా పర్యటించి పంపిణీని వేగవంతంగా జరిగేలాగా చర్య తీసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన పలు మండలాల్లో చౌక ధరల దుకాణాల ద్వారా తాత్కాలిక సహాయంగా పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా వ్యాప్తం గా తుఫాన్ బాధిత కుటుంబాలకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేసినట్లుతెలిపారు . పంపిణీ విధానంలో ఉన్న చిన్న లోపాలను సరిదిద్దీ వేగవంతమైన పంపిణీ జరగ డానికి అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.బాధితులకి సకాలంలో సరైన సహాయం అందించాలన్న లక్ష్యంతో పని చేసిన జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆదేశాలు పూర్తిగా నెరవేరే లాగా పౌరసరఫరాల శాఖ అధికారులు నెరవేర్చామ ని తెలిపారు ,



## విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలి

**జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు**



ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

రాష్ట్రంలో కూటమి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెట్టిన తర్వాత, ఆర్టీసీ బస్సుల్లో తీవ్ర రద్దీ నెలకొంది. దీనితో పాఠశాలలు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బస్సుల్లో సీట్లు దొరకక, ఫుట్‌బోర్డుల పై ప్రమాదకరంగా ప్రయాణం చేయడం విద్యార్థుల ప్రయాణం జీవన్మరణ సమస్యగా తయారైంది. ఈ రద్దీ కారణంగా చాలామంది విద్యార్థులు తరగతులకు హాజరు కాలేక, విద్యకు దూరమవుతున్నారు. పరీక్షల సమయంలో కూడా సమయానికి కళాశాలకు చేరుకోలేక, అనేకమంది విద్యార్థులు పరీక్షలకు దూరమవుతున్నారు.ఆర్టీసీ బస్టాండ్ లో గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు ఇప్పుడు బస్సుల్లో ప్రయాణం చేయడం కోసం నిజంగా ఒక యుద్ధం చేస్తున్నట్టుగా మారింది. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు మానసిక ఒత్తిడికి, శారీరక అలసటకు గురవుతున్నారు.చదువుల మీద దృష్టి కేంద్రీకరించాల్సిన విద్యార్థులు, ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, రాబోయే పరీక్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భరత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా దాడిశెట్టి వీరబాబు డిమాండ్ చేస్తున్నాను. ప్రభుత్వం ఈ సమస్యపై వెంటనే స్పందించకపోతే, విద్యార్థుల తరఫున ప్రతిపక్ష పార్టీలతో కలిసి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాను.అదేవిధంగా, విద్యార్థుల ప్రాణాలు, భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తే వెనుకాడమని ఆయన స్పష్టచేసారు .

## కళలకు ప్రతిరూపం కత్తిపోటు వేషాలు



యు కొత్తపల్లి ప్రజా భూమి

కలలకు సాంప్రదాయం కత్తిపోటు వేషాలు పురాతనుండి వస్తున్న ఆచారం కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం యు కొత్తపల్లి మండలం ఉన్న కొన్ని చేనేత గ్రామాల్లో ప్రతి సంవత్సరం ఇంటి ఇలవేల్పుగా భావించే గౌరీదేవిని అనగా వరి దుబ్బు తీసుకొని వచ్చి ఒక ఇంట్లో ప్రతిష్ట చేస్తారు. నెల రోజులు తర్వాత ధూప నైవేద్యాలు పసుపు కుంకుమ పెట్టి ఒక సరస్సులో నిమజ్జనం చేస్తారు. ఒక ఇంటి ఆడపడుచుకి ఏవైతే మనం చేసి అత్తవారింటికి పంపిస్తాము అదేవిధంగాచేసి సాగనంపుతారు మూలపేట పట్టు శాలి సంఘం చేనేత కార్మికులు తెలియజేశారు శుక్రవారం మధ్యాహ్నం ఈ వేషాలు వేస్తామని ఈ కార్యక్రమం సిద్ధి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కత్తిపోటు వేషాలు రాజ పంతులు గొల్లబ్బాయ్ .కొత్తల ప్రకాశరావు దగ్గర ఉండి ఈ వేషాలను తీర్చి దిద్దుతారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ వేషాలు వేస్తామని ఇవి చూడ్డానికి పిఠాపురం జరుగునుండి కొన్ని వేల మంది వచ్చి తిలకిస్తారని వారు తెలిపారు. ఎవరి ఇంట్లో గౌరీదేవిని ప్రతిష్ట చేస్తామో అదే విధంగా వరి దుబ్బు తీసిన వ్యవసాయం పంటవారికి సకల సౌభాగ్యాలు కలుగుతాయని ఇది పురాతన కాలం నుండి వస్తున్న ఆచారం మా పెద్దల ఆచరించారు ఇప్పుడు మేము అందరం ఆచరిస్తున్నామని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ వచ్చి ఈ అద్భుతమైన వ్యాసాలను చూసి ఆనందిస్తానని తెలుపుతున్నామని వారు తెలిపారు.

## సీఎం చంద్రబాబు, ఆయన కొడుకు లోకేష్ అతి పెద్ద ఈవెంట్ మేనేజర్లు

- తండ్రి విదేశాలకు, కొడుకు క్రికెట్ మ్యాచ్ లకు ప్రత్యేక విమానాలు
- పాలన గాలికొదిలి... ప్రజాధనంతో షికార్లు
- వైయస్.జగన్ హయాంలో గ్రామ సచివాలయంలో పరిష్కారం
- ప్రభుత్వ వైఫల్యానికి ఇంతకంటే నిదర్శనమేముంది ?కారుమూరి వెంకట రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

17 నెలల పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారాన్ని, ప్రజలను పూర్తిగా గాలికొదిలేసిందని వైయస్సార్సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ కారుమూరి వెంకటరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... తుపాన్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు, రైతులను ఆదుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం చేతులెత్తేసిందని తేల్చి చెప్పారు. చంద్రబాబు విదేశాలకు, ఆయన కొడుకు లోకేష్ క్రికెట్ మ్యాచ్ లకు ప్రత్యేక విమానాల్లో చేస్తున్న షికార్లపై విమర్శలు రావడంతో... దాన్నుంచి డైవర్ట్ చేయడానికి ఎల్లో మీడియా అబద్దపు కథనాలను వండివార్చుతుందని మండిపడ్డారు. మంత్రి లోకేష్ 4 గంటల్లో 4 వేల అర్జీల పరిశీలనంటూ జాకీలెత్తి ప్రచారం చేసుకోవడాన్ని ఆక్షేపించారు."వైయస్.జగన్ ప్రజాసంకల్ప పాదయాత్రకు శ్రీకారం చుట్టి నేటికి 8 ఏళ్లు పూర్తైంది. ప్రజాసంకల్పయాత్ర ద్వారా కోట్లాదిమంది ప్రజల సమస్యలను వింటూ... అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిన్నింటికీ పరిష్కారం చూపించారు. మహాత్మా గాంధీ కలలు గన్న... గ్రామ స్వరాజ్యాన్ని చేసి చూపించారు. ఆయన ఏర్పాటు చేసిన వ్యవస్థలన్నీ ఇవాళ ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో అందరికీ తెలుసు. ప్రజాసంకల్పయాత్ర ద్వారా వైయస్.జగన్ తీసుకొచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ, రైతుభరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్, నాడు-నేడు ద్వారా బాగు చేసిన స్కూళ్లన్నీ మన కళ్లముందు కనిపిస్తున్నాయి. వైయస్.జగన్ హయాంలో 543 సేవలు గ్రామ సచివాలయం ద్వారా అందుబాటులోకి ఉండేవి. ఎక్కడ ఏ సమస్య ఉన్నా ఇంటికే వాలంటీర్ వచ్చి.. దాన్ని గ్రామ, వార్డు సచివాలయం ద్వారా పరిష్కరించే పరిస్థితి ఉండేది.

ప్రజా సమస్యలను గాలికొదిలిన కూటమి ప్రభుత్వం..

ప్రస్తుత ప్రభుత్వంలోని పరిస్థితి చూస్తే... నిన్న అంటే నవంబరు 5 నాడు తెలుగుదేశం పార్టీ జాకీ పత్రిక ఆంధ్రజ్యోతిలో గ్రీవెన్స్ ను గాలికొదిలేశారు, మీకు సరిగ్గా నిర్వహిస్తే ఒక్క రోజులోనే 5 వేల మంది వస్తారా?, పార్టీ నేతలపై లోకేష్ ఆగ్రహం, నియోజకవర్గంలో వారంలో ఏదో రోజు ప్రజా దర్బార్ నిర్వహించాలని చెప్పాం, దాన్ని కూడా పాటించడం లేదంటూ వార్తలు వచ్చాయి. మరో జాకీ పత్రికలో4 గంటలు, 4 వేల సమస్యలు.. మంత్రి లోకేష్ ప్రజాదర్బార్ కి పోటెత్తిన బాధ్యతలు, అండగా ఉంటామన్న యువనేత అంటూ మనిషికి కూడా సాధ్యం కాని విధంగా రాశారు. అంటే గంటకి లోకేష్ 1000 అర్జీలు, 1 నిమిషానికి 16-17 అర్జీలు పరిశీలించడం సాధ్యమా? ఇదంతా ఎందుకు చేస్తున్నారంటే... ఇటీవల మొంథా తుపాన్ ప్రభావంతో 8 మంది చనిపోవడంతో పాటు 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ అధారిత రాష్ట్రం కావడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు.

**పాలనా వైఫల్యాను డైవర్ట్ చేస్తూ...** అలాంటి రైతుకి అండగా నిలబడాల్సిన ప్రభుత్వం ఆపని చేయకపోగా... ఒకరు ఫ్యామిలీతో లండన్ టూర్ లోనూ, మరొకరు క్రికెట్ చూడ్డానికి ఫ్యామిలీతో ముంబాయి టూర్ లలో.... సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు మంత్రి లోకేష్ లు బిజీగా ఉన్నారు. ప్రభుత్వ వైఫల్యం మీద పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో దాన్ని డైవర్ట్ చేయడానికి మహిళా క్రికెట్ మ్యాచ్ చూసి, వాళ్లందరినీ గెలిపించి వచ్చి మరీ తుపాన్ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తున్నాడని జాకీలెత్తి వార్తలు రాశారు. అసలు మీరు ప్రభుత్వం నడుపుతున్నామని భావిస్తున్నారా? ఎక్కడైనా సమస్య వస్తే స్థానికంగా ఉండే సచివాలయంలో పరిష్కారం కావాలి, అక్కడ సమస్య పరిష్కారం కాకపోతే... మండలస్థాయిలోనూ ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఆ సమస్య వెళ్తుంది. మన రాష్ట్రంలో 26 జిల్లాలు ఉన్నాయి. వైయస్.జగన్ ప్రభుత్వంలో స్పందన కార్యక్రమం నిర్వహించింది. ఆన్ లైన్ లో సమస్యలు పరిష్కరించారు. వాట్సప్ గవర్నెన్స్ వైయస్.జగన్ హయాంలో తీసుకొస్తే.. దానికి కూడా పేరు మార్చి వీళ్ల ఖాతాలో వేసుకున్నారు. మరి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా మీరు సమస్యలు పరిష్కారం అయితే... ఇన్ని వేల మంది మీ ఆఫీసుకు ఎలావచ్చారు? ఒక ప్రభుత్వంలో ఒక మంత్రి దగ్గరకు పార్టీ ఆఫీసుకి గంటకి వేయిమంది వస్తున్నారంటే...రాష్ట్రంలో మిగిలిన మంత్రులు దగ్గరకు ఎంతమంది వెళ్తున్నారు? అంటే ఈ ప్రభుత్వం ప్రజాసమస్యలను పూర్తగా గాలికొదిలేసింది. లక్షలాది సమస్యలను పెండింగ్ లో ఉన్నాయి. ప్రజల నుంచి అర్జీలను తీసుకోవాల్సింది ప్రభుత్వ కార్యాలయాల దగ్గరే తప్ప.. పార్టీ కార్యాలయాల దగ్గర కాదు. పరిష్కరించాల్సిందీ ప్రభుత్వమే. పార్టీ కార్యాలయాల దగ్గరకి ప్రజలందరినీ రప్పించి మీరు నడుపుతున్నది పొలిటికల్ గవర్నెన్సే తప్ప... రియల్ టైమ్ గవర్నెన్స్ కానే కాదు. ఇంతదానికి మిమ్మల్ని విజనరీ అని, మొంథా తుపాను మోచేత్తో పక్క రాష్ట్రాలకు తరిమేశాడని గొప్పలు చెప్పుకుంటున్నారు.

**పని తక్కువ ప్రచారం ఎక్కువ...**

వైయస్.జగన్ ప్రభుత్వ హయాంలో సచివాలయం లోనే పెన్షన్ శాంక్షన్ అయ్యేది. అలాంటిది మీ సమక్షంలో వికలాంగుల పెన్షన్ అందడం లేదని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయానికి వచ్చి వినతిపత్రం ఇస్తున్నారంటే.. ఇలాంటి సమస్యలు ఇంకెన్ని ఉన్నాయో. అంటే ఈ 17 నెలల్లో పాలనను గాలికొదిలేసి.. పబ్లిసిటీ స్టంట్స్ చేస్తున్నారని చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. తండ్రిని మించి కొడుకు గొప్పలు చెప్పుకుంటున్నాడు. మంత్రి నారా లోకేష్ క్రికెట్ చూడ్డానికి వెళ్లడంలో తప్పులేదు. కానీ ప్రభుత్వ ధనంతో ప్రత్యేక విమానాల్లో క్రికెట్ మ్యాచ్ చూడ్డానికి వెళ్లడం తప్పు అయితే... రెండోది నారా లోకేషే భారత మహిళలు ప్రపంచ కప్ గెలవడానికి స్ఫూర్తి అంటూ సిగ్గూ శరం లేకుండా సినిమాల్లో గచ్చిబౌలి దివాకర్ లాగా ఈ కరకట్ట దివాకర్ గొప్పలు చెప్పుకుంటున్నాడు. ఏం మాట్లాడుతున్నారో వీళ్లకి స్పృహ కూడా ఉండడం లేదు. లక్షలాది ప్రజా సమస్యలతో ప్రజలు వస్తుంటే... వాటిని పరిష్కరించకుండా తండ్రీ కొడుకులు విహారయాత్రలు చేస్తూ.. మరోవైపు తుపాన్ లు ఆపేశామని.. వరదలను కంట్రోల్ చేశామని ప్రచారం చేసుకుంటున్నారు. వైయస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్.జగన్ వారానికి నాలుగు రోజులు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉండడంతో పాటు ప్రతిరోజూ 300 మందిని కలుస్తారు. అలా అని ప్రచారం చేసుకుంటున్నామా? పనిచేసే వాళ్లు ప్రచారం చేసుకోరు. సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్ లకు పనిచేసే లక్షణం లేదు కానీ ప్రచారం మాత్రం గొప్పగా చేసుకోవడం అలవాటుగా మారింది.

## జోగి రమేష్ అరెస్ట్ అక్రమం

### వైసీపీ నాయకులపై కేసులు ఖండించిన సైదాబీ వలి



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ

ఈరోజు రాష్ట్ర ఫకీర్ ముస్లిం సంఘం తరఫున జోగి రమేష్ అరెస్టు కు నిరసనగా సంఘ అధ్యక్షులు షేక్ హిమావలి మరియు గొల్లపూడి 10 ఎంపీటీసీ షేక్ సైదాబీ వలి మరియు సంఘ నాయకులు దీన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు షేక్ హిమావలి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైఎస్ఆర్సిపి కార్యకర్తల మీద నాయకులు మీద చేయిస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు సుమారు 12 ఏళ్ల క్రితం ఆర్య వైశ్య సోదరుల ఒక శుభకార్యంలో అద్దేపల్లి జనార్దన్ రావు మరియు అద్దేపల్లి జగన్మోహన్ రావు జోగి రమేష్ ఫొటోలు దిగితేనే ..వ్యాపార సంబంధాలు ఉన్నాయి, స్నేహితులు అని మాట్లాడిన పచ్చ పార్టీతమ్ముళ్లుస్వయానా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర మాజీ రైతు ఉపాధ్యక్షులు జంపాల సీతారామయ్య నివాసంలో అద్దేపల్లి జగన్మోహన్ రావుతో(కేసులో ఏ 2) దిగిన ఫొటోఇబ్రహీం పట్నం పరిసర ప్రాంత స్థానిక ప్రజలను ఎవరిని అడిగిన చెబుతారు, అద్దేపల్లి కుటుంబం తెలుగుదేశం పార్టీ అనిఅలాగే జంపాల సీతారామయ్య ప్రియ శిష్యులు అని, ఆయన కూర్చోమంటే కూర్చుంటారని, నించోమంటే నుంచుటారాని స్థానిక ప్రజానీకం అందరకీ తెలిసిన విషయమేఅయ్యా సిట్ మరియు ఎక్సైజ్ అధికారులు అకారణంగా జోగి రమేష్ తప్పుడు కేసు పెట్టి జైలుకు పంపారుదీనికి ఏమి సమాధానం చెప్తారు..?అద్దేపల్లి జనార్దన్ రావుది మరియు అద్దేపల్లి జగన్మోహన్ రావుది బ్యాంక్ స్టేట్ మెంట్లు, కాల్ డేటా, డైరీలని ప్రజల ముందు బహిరంగంగా బయటపెట్టండి..నిజాలు తెలుస్తాయిఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఫకీర్ ముస్లిం సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్షా యాభై వేలు విలువచేసే కేబుల్ వైరు చోరీ

### వరుస కేబుల్ చోరీలతో బెంబేలెత్తిన రైతులు

ప్రజాభూమి,పులివెందుల

వరుస కేబుల్ చోరీలతో రైతులు బెంబేలెత్తుతున్నా రు.పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురం గ్రామ పొలాలలో గత రెండు రోజుల క్రితం ఒక రైతు తోటలోని బోరు వద్ద ఉన్న కేబుల్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. అలాగే వెలమవారిపల్లె పొలాలలో మధుసూదన్ రెడ్డి అనే రైతు పొలం గది తాళాలను పగలగొట్టి గదిలో ఉన్న దాదాపు 500 మీటర్ల కేబుల్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్టు రైతు మధుసూదన్ రెడ్డి స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేబుల్ వైరల్ వైర్లు చోరీలకు పాల్పడుతున్న దొంగలపై నిఘావుంచి చర్యలు తీసుకోవాలని పలువు రైతులు కోరుతు న్నారు. కేబుల్ వైర్ దొంగలపై నిఘా ఉంచి వారిని అదుపులోకి తీసుకుంటామని సీఐ సీతారామరెడ్డి తెలిపారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

### - ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె



మాదక ద్రవ్యాల నిర్మూలనపై విధ్యార్థు లకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నా రు. గురువారం ఆ కళా శాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మత్తు పదార్థాల బానిసల పునరావాస కేంద్రం కౌన్సిలర్ నాగరాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివ రించారు. అలాగే మత్తు పదార్థాలకు దూరంగా మెలగాలని, జీవితాన్ని ఆనందంగా గడపాలని పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ అధికారిణి డా.మల్లేశ్వరమ్మ మాట్లాడుతూ మత్తు పదార్థాల బారిన పడిన వారిని గుర్తించి పునరావాస కేంద్రం అందించే చికిత్సల గురించి అవగాహన కల్పించాలని విధ్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.మాధవరావు, డా.శ్రీకాంత్ రెడ్డి, అరవింద్, సుధాకర్, రాజారెడ్డి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ గౌరీదేవి మహోత్సవాలు

### - వేడుకగా గౌరీదేవి అమ్మవారు నిమజ్జనం



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక బలిజ సంఘం వీధిలో వెలిసిన శ్రీ గౌరీదేవి ఆలయంలో కార్తీక మహోత్సవాలు ఘనంగా ముగిసినట్లు ఆలయ ప్రెసిడెంట్లు నంబూరు కుళ్లాయప్ప, కటిక చంద్రశేఖర్ లు తెలిపారు. అందులో భాగంగా ఆలయ అర్చకులు శంకరమంచి ప్రసాద్ శర్మ, సత్యనారాయణ శర్మ నేతృత్వంలో ఐదు రోజులపాటు వివిధ రూపాలతో అమ్మవారిని అలంకరించి పూజలు చేశారు. గురువారం అమ్మవారిని పసుపు ప్రతిమను తయారుచేసి గ్రామ పురవీధుల గుండా తప్పెట్లు, మేళాలతో ఊరేగించి పాపాగ్ని నదిలో నిమజ్జనం చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. సింగంశెట్టి సిద్దయ్య అమ్మవారి పల్లకిని తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, డాక్టర్ రంగయ్య, ఉపాధ్యక్షులు యడాల.రామ, ఎద్దుల రామచంద్ర, ప్రధాన కార్యదర్శి నిత్యానంద, కోశాధికారి లక్ష్మీనరసయ్య, కార్యదర్శులు ఆరుషేర్ల సుబ్బరాయుడు, జయరాం, కృష్ణ తదితర పాలకమండ సభ్యులు పాల్గొన్నారు.

## పిహెచ్సిని సందర్శించిన జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

### - మౌలిక వసతులు, ఇతరత్రా వాటిపై ఆరా

ప్రజాభూమి, చక్రాయపేట



స్థానిక పిహెచ్సి కేంద్రాన్ని జనసేన పార్టీ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయ కర్త డా.దాసరి రవిశంకర్ గురువారం సందర్శిం చా రు. మౌలిక వసతులు, ఇతరత్రా వాటిపై పిహె చ్సి వైద్యురాలు డా.వాణి తో కలిసి ఆరాతీ సారు. పిహెచ్సిలో రెండు స్టాఫ్ నర్సుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఏఎన్ఎం, బిఎస్సీ నర్సింగ్ పూ ర్తైన వారు అర్హులని డా.వాణి, ఆయన దృష్టికి తెచ్చారు. గర్భిణీ స్త్రీలకు సాధారణ కాన్పులు చేస్తు న్నా మని, నాణ్యమైన మందులు, చిన్న పిల్లలకు కూడా ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపా రు. దీంతో పాటు టెక్నిషన్ ద్వారా ల్యాబ్, ఈసీజీ తదితర వాటిపై కూడా వైద్య సేవలు అందిస్తున్నట్లు వివ రించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు నాగ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ గౌరీదేవి నిమజ్జనం

ప్రజాభూమి, కడప



స్థానిక పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో కార్తీకమాసం పూజలు ఘనంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ లు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం శ్రీ గౌరిదేవి ని పాపాఘ్ని నదిలో నిమజ్జనం చేశామని తెలిపారు. పసుపుతో తయారు చేసి కోలువు తీర్చిన గౌరిదేవి ప్రతిమను తాలమేళాలలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా పాపాఘ్ని నదిలో పూజలు చేసి, గౌరిదేవి అమ్మవారి పాటలు పాడి నిమజ్జనం చేశారన్నారు. కార్తీకదీపాలు వెలిగించి నదిలో వదిలారు. పాపాఘ్ని నదిలో గంగమ్మ తల్లికి దీపాలతో హారతులు పట్టారు.



ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, మహిళా మండలి సభ్యులు, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కల్యాణ మండపం, అవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన గోవింద మాల ధారణ దీక్షలు..

దేవతా కృష్ణమూర్తి

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరంలో గోవింద మాల ధారణ సేవా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని పెద్ద బజారులో గల శ్రీరామ భజన మందిరం ఆధ్వర్యంలో గోవింద మాల ధారణ దీక్షలు ప్రారంభం కావడం జరిగిందని నిర్వాహ కులు దేవతా కృష్ణమూర్తి(గురుస్వామి) తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిసెంబర్ 30వ తేదీ వైకుంఠ ఏకాదశి శుభ సందర్భంగా ఈ దీక్షలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈనెల 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఏడు వారముల దీక్షలు, అదేవిధంగా ఈనెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు మండల దీక్షలు ఉంటాయని తెలిపారు. మాలా ధారణ వేయవలసిన వారు నేరుగా శ్రీరామ భజన మందిరంలో సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9885203830కు గాని, 9052815090కు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దెల వెంకటరమణ, రంగస్వామి, బీరే నాగేశ్వరరావు, లింగం నారాయణ స్వామి, జయంతి నాగానంద ప్రసాద్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో సీఎం చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారు

### ప్రజల కోరిక మేరకే గ్రామ, వార్డు సచివాలయాల పేరు మార్చుతున్నాం, ప్రజలందరికీ ఆమోద యోగ్యమైన పేరు పెట్టబోతున్నాం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, గ్రామ, వార్డు సచివాలయముల మరియు వాలంటీర్ల శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం నాడు విడుదల చేసిన ఓ పత్రిక ప్రకటనలో మంత్రి మాట్లాడుతూ...... ప్రజల వద్దకే పాలనను పరిచయం చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదే. గ్రామ,వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు లేకుండా, వ్యవస్థపై పర్యవేక్షణ లేకుండా సచివాలయ వ్యవస్థను గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారు చేసింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు కనీసం జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కూడా ఇవ్వకుండా గత ప్రభుత్వం వారి జీవితాలతో ఆడుకుంది. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారు. సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించాం. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో మూడు అంచల వ్యవస్థను తీసుకొస్తున్నాం. సచివాలయ ఉద్యోగుల అభ్యర్థన మేరకు యూనిఫామ్ నిబంధన తొలగించాం. ప్రజల కోరిక మేరకే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ పేరు మార్చుతున్నామని, ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన పేరు పెట్టబోతున్నామని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## "మెడికల్ కాలేజీలు అమ్మకానికి కాదు!"




### – విద్య, వైద్యం హక్కుల కోసం ప్రజల గొంతుక గర్జిస్తోంది

ప్రజా భూమి తొండూరు:

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల దుమారంపేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో, ప్రభుత్వ వైద్య వ్యవస్థ బలో పేతం కావాలనే డిమాండ్తో రాష్ట్రవ్యా ప్తంగా జరుగుతున్న సంతకాల సేకరణ కార్యక్రమం తొండూరు మండలంలో వేడెక్కింది.గ్రామాలు, పట్టణాలు – ఎక్క డ చూసినా ప్రజలు స్వచ్ఛందంగా ముం దుకు వచ్చి సంతకాలు చేస్తూ ప్రభుత్వ వైద్య విద్యకు అండగా నిలుస్తు న్నారు. పురోగమన వర్గాల నాయకులు ప్రజలకు అవగా హన కల్పిస్తూ స్పష్టం చేసిన మాటలు:"ఆరోగ్యం వ్యాపారం కాదు – హక్కు!" "ప్రైవేటీకరణ పెరిగితే సాధారణ విద్యార్థులకు వైద్యవిద్య దూరమవుతుంది!" "ప్రభుత్వ ఆసుప త్రులు బలహీనపడే ప్రమాదం ఉంది!"ఈ ఉద్యమాన్ని వైఎస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. శశికాంత్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజా సంస్థలు, మహిళా సంఘాలు కలిసి ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తూ సంతకాలు సేకరిస్తున్నారు. ముఖ్యంగా యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. "ప్రభుత్వ మే భరోసా" – ఉద్యమం విస్తరణకు సిద్ధం ఈ సంతకాల పత్రాలను త్వరలో ప్రభుత్వానికి సమర్పించి, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే యోచనలో నిర్వా హకులు ఉన్నారు. వైద్యం పేదలకు చేరేలా ... వైద్యవిద్య సామాన్య విద్యార్థికి సాధ్యమయ్యేలా... ఇదే ఈ ఉద్యమం సంకల్పం."విద్య-వైద్యం హక్కుల పరిరక్షణ కోసం ఈ పోరాటం ఇక్కడితో ఆగదు" అని శశికాంత్ రెడ్డి స్పష్టం చేశారు.




## రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

జాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ గురువారం విజయవాడ, రామవరప్పాడులో రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ దుకాణం ద్వారా కార్డుదారులకు అందుతున్న సేవ లు, సరుకులకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం రామవరప్పాడులో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రం ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందుతున్న పౌష్టిక ఆహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందిస్తున్న తీరును పరిశీలించారు. చిన్నారుల మేధో వికాసానికి నిర్దేశించిన పాఠ్య ప్రణాళికను కచ్చితంగా అమలు చేసేలా, ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా లబ్ధిదారులకు సకాలంలో నాణ్యమైన సరుకులు అందించడం జరుగుతుందన్నారు. ఎక్కడా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నట్లు వివరించారు.

## ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం.. యువకునికి తప్పిన ప్రమాదం

ప్రజాభూమి,పులివెందుల



కొందరు ఆర్టీసీ బస్ డ్రైవర్ లు నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నారు. బస్ స్టాప్ వద్ద ప్రయాణికులు బస్ ఎక్కడం, దిగడం చూసుకోకుండా బస్సును నడుపుతున్నారు దీంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అలాంటి సంఘ టన పులివెందులలో చోటు చేసు కుంది. పట్టణంలోని ముద్దనూరు రోడ్డులో ఏపీ 04 జెబి 1684 గల ఆర్టీసీ బస్సు డ్రైవర్ బస్సును స్టేజీ వద్ద నిలబెట్టాడు అయితే ఒక యువకుడు బస్సు దిగుతుండగా కదిలించడంతో ఆ యువకుడు క్రింద బస్సు నుంచి పడిపోయాడు. అదృష్టవశాత్తు బస్సు కింద పడకుండా పక్కన పడడంతో ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. ప్రయాణికుడు కింద పడిన విషయం తెలుసుకోకుండా బస్ డ్రైవర్ నడుపుతూ ముందుకుపోవడం కొసమెరుపు. గతంలో కూడా అదే బస్టాప్ వద్ద ఆర్టీసీ డ్రైవర్ల నిర్లక్ష్యంగా బస్సు నడవడం వలన ఎంతో మందికి గాయాలయ్యాయి.నిర్లక్ష్యంగా వ్యవహరించే డ్రైవర్లపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## టిడిపి సభ్యత్వంతో రూ.5 లక్షలు మంజూరు

### – బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాభూమి, వేంపల్లె

టిడిపి సభ్యత్వ నమోదు ద్వారా ఇటివల మృతి చెందిన ఆంజనేయులు కుటుంబానికి రూ. 5 లక్షలు మంజూరైనట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షబ్బీర్ లు పేర్కొన్నారు. గురువారం స్థానిక రాజీవ్ నగర్ ప్రాంతంలో నివాసముంటున్న ఆ బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం చెప్పినట్లుగా సభ్యత్వం తీసుకోవడం వల్ల రూ.5 లక్షల ప్రమాద బీమాతో కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు వివరించారు. టిడిపి సభ్యత్వం పొందిన ఆంజనేయులు ఆటో ప్రమాదంలో మృతి చెందారు. దీంతో ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ రూ. 5 లక్షలు మంజూరైందన్నారు. కార్యకర్తలకు ప్రమాద బీమా ద్వారా ఆర్థిక సాయం అందజేసినట్లు టిడిపి తరహా ఏ పార్టీ కూడా చేయలేదన్నారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు తమ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, ప్రధాన కార్యదర్శి మహమ్మద్, షరీఫ్, జబిబుల్లా, దక్కారమేష్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల పై అంత కక్ష ఏల?

### – మెడికల్ పరికరాల తరలింపుపై మండిపాటు

ప్రజాభూమి, వేముల



ముఖ్యమంత్రి చంద్రబాబుకు పులి వెందుల పై అంత కక్ష ఏలా ? అని ఏపి కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి డా. ఎన్.తులసిరెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాతీయ వైద్య కమిషన్, పులివెందుల మెడికల్ కాలేజీకి 50 ఎంబిబిఎస్ సీట్లు కేటాయిస్తే, వీటిని కూటమి ప్రభుత్వం రద్దు కోరుతూ లేఖ రాసిందన్నారు. ఇది అత్యంత దురదృష్టకరం అన్నారు. అలాగే పులివెందుల మెడికల్ కాలేజీకి రెండు అడిషనల్ డిఎంఇ, 12 ప్రొఫెసర్, 25 అసోసియేట్ ప్రొఫెసర్, 42 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను మంజూరు చేసి భర్తీ చేశారన్నారు. అయితే 2 డిఎంఇ, 12 ప్రొఫెసర్, 21 అసోసియేట్ ప్రొఫెసర్, 27 అసిస్టెంట్ ప్రొఫెసర్ లను కూటమి ప్రభుత్వం బదలీ చేసిందన్నారు. అక్టోబర్ 11న పులివెందుల బోధన ఆసుపత్రిలోని అధునాతన వైద్య పరికరాలు తరలించేందుకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ లేఖ రాసిందన్నారు. దీంతో ఈనెల 4న వీటిని గుంటూరు, కర్నూలు, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారన్నారు. ఈ చర్యలు ఏ మాత్రం సమంజసం కాదని, వీటిని ఉప సంహరించుకోవాలని తులసిరెడ్డి సూచించారు. లేదంటే కూటమి ప్రభుత్వానికి పోగాలము దాపురించినట్లేనని తులసిరెడ్డి హెచ్చరించారు.


మీ గమ్యం ఆనందం కావాలి... అంతం కారాదు
మీ కుటుంబానికి మీరెంతో అవసరం...
హెల్మెట్ ధరించండి
అతివేగం తగ్గించండి
నిర్లక్ష్యం చేస్తే ఆ తేడా చాలా పెద్దది. అదే జీవితానికి ముగింపు
సురక్షిత ప్రయాణానికి 8 సూత్రాలు
ట్రాఫిక్ రూల్స్‌ని పాటించండి
30 KM/H ZONE
మితిమీరిన వేగం ప్రాణాంతకం
హెల్మెట్ / సీట్ బెల్ట్ వంటి వాటిని నిర్లక్ష్యం చేయొద్దు. నిర్లక్ష్యం చేసిన వారిపై జరిమానా విధించబడును
ఎదురుగా వెళ్తున్న వాహనం నుండి దూరం పాటించండి
సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకండి, సీట్‌బెల్ట్ ధరించండి
రోడ్డు దాటే పాదచారుల పట్ల మానవతా దృక్పథంతో ఉండండి
మద్యం సేవించి వాహనం డ్రైవింగ్ చేయకండి
నిర్లక్ష్యపు డ్రైవింగ్ మీకే కాదు, ఎదుటి వారి ప్రాణానికి కూడా ప్రమాదం
జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ప్రతి ప్రయాణం సాఫీగా సాగాలి... ప్రతి గమ్యం ఆనందం కావాలి